ఆదివారం
గత కాలపు వార్తలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-10-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 245, పేజీలు : 10+4 వెల : 6.50

**14న అమెరికాలో భారీ అంబేద్కర్ విగ్రహావిష్కరణ** 5లో

**ఉత్తరాదిని వణికించిన భారీ భూకంపం**

## జగనన్న కాలనీల్లో సకల సౌకర్యాలు

ఇంటింటికి ఉచిత విద్యుత్తు

అందుబాటులో లైబ్రరీ,అంతర్జాలం

అన్ని ఇళ్లకు మంచినీటి కొళాయి

భూగర్భ మురుగు నీటి పారుదల: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయని ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు. కాలనీలన్నింటిలోను ఒక ఊర్లులో ఎటువంటి సదుపాయాలు ఉండాలనుకుంటామో అవన్నీ ఉంటాయన్నారు. విలేజ్‌క్లినిక్‌లు,డిజిటల్ లైబ్రరీలు,అంతర్జాల వ్యవస్థ ఉంటాయన్నారు. అయిదు లక్షలకుపైగా పేదలకు ఈ ఏడాది అంతంలోపు నిర్మించిన ఇళ్ళను అప్పగిస్తామన్నారు.జగనన్న కాలనీలో ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్తు అందిస్తున్నట్లు ఈ విషయంలో అధికారులు అత్యంత శ్రద్ద పెట్టాలన్నారు.ఇంటింటికి మంచి నీటి కుళాయిలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సమాచార.పౌరసంబంధాల శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి నిర్దేశిత వ్యవధిలోనే జగనన్న కాలనీల మొదటి విడుతలో 15లక్షలకుపైగా ఇళ్ళను లబ్ధిదారులకు అప్పగించాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు.కాలనీల్లో నివాశితులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటుగా రోడ్లు.డ్రైనేజీ వ్యవస్థ.వీధి లైట్ల వ్యవస్థ తక్షణ ప్రతిపాదికన అందుబాటులోకి రాఇవాలన్నారు. మనం అనుకున్నట్లుగానే ఇళ్ళను నిర్మిస్తున్న ఆవాశిత ప్రాంతాలైన జగనన్న కాలనీలను ఊళ్ళు మాదిరిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి తొలివిడతగా 8900 లేఅవుట్లుల్లో 11.26లక్షల ఇళ్ళ నిర్మాణాలకు మొత్తం 17,005 వైఎస్సార్ జగనన్న కాలనీల్లో రూ.4,128కోట్లు వ్యయంతో మంచినీరు,రూ.22,587కోట్ల వ్యయంతో సిమెం టు రోడ్లు, కాలనీ సైజును బట్టి భూగర్భ మురు గు నీటిసదుపాయం కల్పిస్తామన్నారు. రూ.4,986 కోట్లు వ్యయంతో అండర్ గ్రౌండ్ విద్యుత్తు సౌకర్యం కల్పిస్తామన్న మన కార్యచరణ ప్రణాళికకు అనుగుణంగా పనులు సత్వరం జరగాలన్నారు. రూ.627కోట్ల వ్యయంతో ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తామన్నారు.ఇతరసదుపాయాలకోసం రూ. 567కోట్లు వ్యయం చేస్తామన్నారు.ఇంటి స్థలం విలువ ప్రాంతాన్ని బట్టిసగటున కనీసం రూ.రెండు లక్షలనుండి రూ.7లక్షలు దాకా ఉం టుందన్నారు. ఇంటినిర్మాణం విలువరూ. 1,80,000,ఇంటి మౌలిక వసతులవిలువ రూ. 1,50,00 ప్రతి అక్క చెల్లెమ్మకు కనీస లబ్ది చేకూరుతుందన్నారు. జగనన్న కాలనీల్లో ప్రత్యే కవిద్యుత్ లైన్ల ఏర్పాటుకు రూ.6,475.41కోట్లు ఖర్చు >>2



## 'సుప్రీం'లో చంద్రబాబు 'క్వాష్'

### విచారణ 9కి వాయిదా

### ఇప్పటికే హైకోర్టు కొట్టివేసిన కేసు

**విజయవాడ, అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపక్షనేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రంకోర్టులో విచారణ వాయిదా పడింది.వచ్చే సోమవారం అంటే ఈ నెల 9వ తేదికి వాయిదా వేసింది.స్కిల్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న చంద్రబాబు ప్రస్తు తం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు.ఆయన తనపై సీఐడీ అభియోగించిన కేసులపై ఏపీ హైకోర్టును ఆశ్రయించగా ఆయన క్వాష్ పిటిషన్ న్యాయస్థానం కొట్టివేసింది. దాంతో ఆయన సుప్రీంకోర్టులో హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేసారు.ఈ కేసును సు ప్రీం కోర్టులో న్యాయమూర్తులు జస్టిస్ బోస్, జస్టిస్ బేలా,ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం విచారించింది.ఈ రోజు విచారణలో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు హరీశ్ సాల్వే. అభిషేక్ సింఘ్వి, సిద్దార్ద లూథ్రా వాదనలు వినిపించారు.సీఐడీ తరపున సుప్రీం సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదనలు విన్పించారు.చంద్రబాబుపై రాజకీయ ప్రతీకారం కోసమే సెక్షన్17ఏ తీసుకొచ్చారని.ఈ కేసులో ఆ సెక్షన్ వర్తిస్తుందా?అనే అంశాన్ని కీలకంగా తీసుకోవాలని బాబు తరపు న్యాయవాది హరీశ్ స్వాలే వాదనలు విన్పించారు.అవినీతి నిరోధక చట్ట సవరణలో ప్రతిపదం సునిశితంగా పరిశీలించి నిర్ధారించారని కోర్టు దృష్టిలో పెట్టారు. కేబినెట్ నిరణయాలకు సీఎం ఒక్కరే బాధ్యులు కాలేరన్నారు.ఆనిర్ణయాలుఅధికార నిర్వహణలో >>2

**చంద్రబాబు ముందస్తు బెయిలుపై హైకోర్టు తీర్పు రిజర్వు** 2లో

## రాష్ట్రంలో పులివెందుల తరహా రాజకీయం సహించం

### 'సంక్షేమం' పదాన్ని ప్రచారానికే పరిమితం చేసిన సిఎం జగన్

### బందరు 'జనవాణి'లో పవన్ నిశిత విమర్శ

### పలువురి నుంచి అర్జీలు స్వీకరించిన జనసేన అధినేత

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమం అన్న పదాన్ని సీఎం జగన్ ప్రచారానికే పరిమితం చేసారని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆరోపించారు.ఆయన మాటల్లో తప్ప ఎక్కడ ప్రజాభ్యుదయం లేదన్నారు. పేదల కడుపు కొడుతూ క్లాస్ వార్‌ను ఆయన చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పులివెందుల తరహా రౌడీ రాజకీయాన్ని సహించమన్నారు. ముఖ్యమంత్రి జగన్ క్రిమినల్ మైండ్‌తో వారాహియాత్రలో అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.పెడనలో బుధవారం జరిగే వారాహి విజయయాత్ర సందర్భంగా గొడవలు చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. వైకాంగ్రెస్ నాయకుల కవ్వింపు చర్యలకు జనసేన,టీడీపీ కార్యకర్తలు సహనంతో తట్టుకోవాలన్నారు.వారాహి విజయయాత్రలో ఏమీ జరిగినా అందుకు సీఎం జగన్ బాధ్యుడన్నారు. పవన్ కల్యాణ్ నాలుగవ విడుత వారాహి యాత్ర కొనసాగుతుంది.ఈ యాత్రలో భాగంగా ఆయన మంగళవారం మచిలీపట్టణం సువర్ణ కల్యాణ్ మండపంలో జనవాణి కార్యక్రమం పవన్ నిర్వహించారు.పెద్ద సంఖ్యలో ప్రజలు ఆయన పలుసమస్యలపై పవన్ అర్జీలను అందజేసారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ప్రజలనుంచి స్వీకరించిన ప్రతి అర్జీని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు.వాటి పరిష్కారానికి కృషిచేస్తామ న్నారు.ప్రజల సమస్యలపపై తాము ప్రభుత్వంతో పోరాడతామన్నారు.ఎంతో అభివృద్ధి జరిగిందని సీఎంజగన్ చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో నాలుగేళ్లలో ఎటువంటి అభి >>2



మంగళవారం మచిలీపట్టణంలో నిర్వహించిన జనవాణిలో అర్జీలను స్వీకరిస్తున్న పవన్



## భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

### అమెరికా, జర్మనీ, స్వీడన్ శాస్త్రవేత్తలకు అత్యున్నత పురస్కారం

**స్టాక్‌హోం, అక్టోబరు 3:** భౌతిక శాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాన్ని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. ఈ యేడా ముగ్గురిని ఈ అవార్డు వరించింది. అమెరికాకు చెందిన ఫెర్రీ అగోస్తిని, జర్మనీకి చెందిన ఫెరెన్స్ క్రౌజ్, స్వీడన్‌కు చెందిన అన్నె ఎల్ హ్యులియర్‌కు ఈ సంవత్సరం నోబెల్ పురస్కారాన్ని ప్రకటించారు. అణువుల్లో ఎలక్ట్రాన్ డైనమిక్స్‌ను అధ్యయనం చేయడం, కాంతి తరంగాల ఆటో సెకెండ్ పల్స్‌ను ఉత్పత్తి చేసే పరిశోధనలకు గాను ఈ ముగ్గురిని నోబెల్ బహుమతికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సెక్రటరీ జనరల్ హాన్స్ ఎలెగ్రెన్ తెలిపారు. ఈ అవార్డు కింద 11 మిలియన్ల స్వీడిష్ క్రోనార్లు అందజేయనున్నారు. వైద్య శాస్త్రంలో ఇద్దరికి సోమవారం నోబెల్ బహుమతి ప్రకటించగా, ఈ బుధవారం రసాయనశాస్త్రంలో, గురువారం సాహిత్య విభాగంలో, శుక్రవారంనాడు 2023నోబెల్ శాంతి పురస్కారం విజేతలను ప్రకటిస్తారు. డిసెంబర్ 10న విజేతలకు అవార్డులను ప్రదానం చేయనున్నారు.

## ఐఆర్ఆర్ కేసు: లోకేష్ సిఐడి విచారణ 10కి వాయిదా

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రింగ్‌రోడ్డు కేసులో బుధవారం జరగాల్సిన నారా లోకేష్ సీఐడీ విచారణ ఈ నెల10కి వాయిదా పడింది.అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో మాజీ మంత్రి నారా లోకేష్‌ను సీఐడీ నిందితునిగా అభియోగించింది.ఈ కేసులో ఆయన ఏ14గా నిందితునిగా ఉన్నారు.ఆయనకు ఆ మేరకు ఇటీవల ఢిల్లీ వెళ్ళి సీఐడీ అధికారులు వ్యక్తిగతంగా 41సీఆర్పీసీ నోటీసులు అందించారు,ఈ నోటీసులను అనుసరించి ఆయన ఈ నెల4న విచారణకు హాజరు కావాల్సి వుంది.అయితే ఈ విచారణపై లోకేష్



హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేసారు. హెరిటేజ్‌సంస్థలో తాను భాగస్వామి(షేర్ హోల్డరు)ను మాత్రమేనని,తనకు తీర్మానాలు >>2

## అంగళ్ల కేసు: బెయిల్ రద్దుకు 'సుప్రీం' నిరాకరణ

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగళ్ల కేసులో టీడీపీ నాయకులు, కార్యకర్తలకు హైకోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వుల విషయంలో జోక్యానికి భారత అత్యున్నత న్యాయస్థానం(సుప్రీంకోర్టు) నిరాకరించింది.సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరీ ఆందోళన పేరిట ఆగస్టు 4న అన్నమయ్య జిల్లాలో విపక్షనేత చంద్రబాబు పర్యటించారు. అంగళ్ళు మీదుగా ఆయన వెళ్తున్న సందర్భంలో టీడీపీ, వైకాంగ్రెస్ నేతల నడుమ పరస్పర వాగ్వాదం, ఘర్షణలు చోటు చేసుకున్నాయి.వీటిని నియంత్రించే దిశలో పోలీసులుపై దాడులు జరిగాయి.పలువురు కానిస్టేబుళ్ళు గాయపడ్డారు.ఒక కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డారు.ఈ ఘటనలో చంద్రబాబుతో సహా తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు 179మందిపై కేసులు నమోదయ్యాయి.పలువురు టీడీపీ నేతలను ఈ కేసుల్లో అరెస్ట్ చేసారు. దాంతో వారు హైకోర్టును ఆశ్రయించారు.వారిలో కొందరికి హైకోర్టు షరతులతో బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వులపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. టీడీపీ నేతలు దేవినేని ఉమామహేశ్వర రావు, చల్లా రామచంద్రరెడ్డి అలియాస్ >>2

## మాజీ మంత్రి నారాయణ పిటిషన్‌పై విచారణ 16కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో తనపై సీఐడీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలని, ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ మాజీ మంత్రి పి,నారాయణ ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది.మంగళవారం హైకోర్టు ఈ విచారణ సందర్భంలో ఈ కేసును ఈ నెల 16కు హైకోర్టు వాయిదా వేసింది.అంతేకాకుండా ఈ కేసులో ఆయనను అరెస్ట్ చేయవద్దన్న గత ఉత్తర్వులను హైకోర్టు మరో రెండు వారాలు పొడిగించింది.ఆ నాటికి ఈ కేసుకు సంబంధించిన పూర్వావరాలు విచారించి నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఈ నెల 4న లోకేష్‌తో పాటు మరో సారి విచారణకు హాజరు కావాలంటూ సీఐడీ సోమవారం నారాయణకు నోటీసులు ఇచ్చింది.దీనిపై ఆయన హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసారు.ఆరోగ్య కారణాల రీత్యా గుంటూరులో విచారణకకు హాజరుకాలేనని తెలిపారు.ఇంటి వద్దనే తన ను విచారించేలా సీఐడీని >>2

## 'బండారు'కు బెయిల్

### రూ.25వేల పూచీకత్తుపై మొబైల్ కోర్టు మంజూరు

### ధర్మం, న్యాయం గెలుస్తాయని 'బండారు' వ్యాఖ్య



**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణకు పూచీకత్తుపై బెయిల్ మంజూరైంది. రూ. 25వేల పూచీకత్తుతో మంగళవారం రాత్రి గుంటూరు మొబైల్‌కోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేసింది. సిఎం జగన్, మంత్రి రోజాపై బండారు అసభ్యకర వ్యాఖ్యలు చేశారంటూ వైకాపా నేతలు పోలీసులుకు ఫిర్యాదు చేశారు. వైకాపా నేతల ఫిర్యాదుతో ఇక్కడి నగరంపాలెం పోలీసులు ఆయనపై కేసు నమోదుచేశారు. ఈనెల 2వతేదీన ఆయన్ని అరెస్టు చేశారు. కాగా మంగళవారం ఉదయం బండారుకు మధ్యాహ్నం జిజిహెచ్‌లో వైద్యపరీక్షలు జరిపించి అనంతరం మొబైల్ కోర్టులో హాజరుపరిచారు. బండారుకు పూచీకత్తుతో మొబైల్ కోర్టు బెయిల్ మంజూరుచేసింది.

**రాజ్యాంగం ప్రకారం న్యాయస్థానంలో న్యాయం జరిగింది: బండారు:** ఈసందర్భంగా మీడియాతో బండారు మాట్లాడుతూ, అంబేద్కర్ రాజ్యాంగం పట్ల తనకు గౌరవం ఉందని అన్నారు. రాజ్యాంగం ప్రకారం న్యాయస్థానంలో న్యాయం జరిగిందని పేర్కొ న్నారు. ఎప్పటికైనా ధర్మం, న్యాయం గెలు స్తాయని వ్యాఖ్యానించారు. తమ పార్టీ అధి నేత చంద్రబాబుకు కూడా త్వరగా బెయిల్ రావాలని కోరుకుంటున్నానని చెప్పారు. తన అరెస్టు సమయం నుంచి తమ యువనేత లోకేష్ తనకు అండగా నిలిచారని పేర్కొన్నారు.

**నాటకీయ కోణంలో అరెస్టు: తండ్రిని చూడటానికి వచ్చిన అప్పలనాయుడును అనుమతించని ఖాకీలు పోలీసుస్టేషన్ పరిసరాల్లో పోలీసు ఆంక్షలు:** గాంధీ >>2

## రైతుల త్యాగాలు వృథా కావు..

### అమరావతి నిర్మాణం జరిగి తీరుతుంది, ప్రభుత్వం అడ్డదారిలో వస్తుంది..మనం ధైర్యంగా అన్నింటిని ఎదుర్కోవాలి

### క్లిష్ట సయయంలో ప్రజల మద్దతు మాకు కొండంత ధైర్యాన్ని ఇస్తోంది: అమరావతి నుంచి వచ్చి సంఘీభావం తెలిపిన రైతులతో నారా భువనేశ్వరి



మంగళవారం రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరిని కలిసిన అమరావతి ప్రాంత రైతులు

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రానికి రాజధాని ఏర్పాటు చేయడం కోసం అమరావతి రైతులు చేసిన త్యాగాలు వృథా కావని అమరావతి నిర్మాణం జరిగి తీరుతుందని నారా భువనేశ్వరి అన్నారు. రాజధాని కోసం రైతులు చేసిన త్యాగం గురించి చంద్రబాబు ఎప్పుడూ చెపుతుండేవారని ఎప్పటికైనా మీకు న్యాయం జరుగుతుందని భువనేశ్వరి రైతులకు భరోసా ఇచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాజధాని ప్రాంత మహిళలు, రైతులు పెద్దఎత్తున తరలివచ్చి భువనేశ్వరికి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం రాజకీయ కక్ష్యతోనే చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టిందని వారు అన్నారు. ధైర్యంగా ఉండాలని చంద్రబాబు త్వరలో బయటకు వస్తారని రైతులు భువనేశ్వరికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అమరావతి నిర్మాణం, భూములు ఇచ్చిన రైతుల నేటి పరిస్థితి, ప్రభుత్వ కుట్ర పూరిత చర్యలపై మాట్లాడారు. మూడు రాజధానులు అంటూ ప్రభుత్వం రాజధాని లేకుండా చేసిందన్నారు. రాజధాని కోసం తాము చేస్తున్న పోరాటంలో ప్రభుత్వం ఎన్ని కేసులు, ఇబ్బందులు పెట్టిందో వివరించారు. తనకు అన్నీ తెలుసునని, రైతులు ధైర్యంగా నిలబడాలని మళ్ళీ మంచి రోజులు వస్తాయని భువనేశ్వరి అన్నారు. రాజధాని విధ్వంసం కంటే చంద్రబాబును జైల్లో పెట్టిన ఘటనే తమకు ఎక్కువ బాధ కలిగించిందని రైతులు చెప్పారు. ఈ సందర్భంగా కొందరు ఉద్వేగానికిలోనై కంటతడి పెట్టగా భువనేశ్వరి వారిని ఓదార్చారు. అమరావతి నుంచి ఉదయం బయలుదేరి రాజమహేంద్రవరం వస్తున్న తమను పోలీసులు వీరవల్లి టోల్‌గేట్ వద్ద అడ్డుకుని ఇబ్బందులకు గురిచేశారని మహిళలు, రైతులు భువనేశ్వరికి తెలిపారు. సుమారు గంటసేపు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేసినా కనికరించలేదని మహిళలు అన్నారు. అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయానికి వెళ్తున్నామని చెప్పిన తర్వాతే తమను అనుమతించారని పేర్కొన్నారు. తాము ఎక్కడికి వెళ్తున్నామో తెలుసుకునేందుకు పోలీసులు తమను అనుసరించారన్నారు. అమరావతి ఉద్యమం నాటి నుంచి ప్రభుత్వం తమను వేధిస్తూనే ఉందన్నారు. చంద్రబాబుపై నమ్మకంతోనే తమ భూములు రాజధానికి ఇచ్చామని రైతులు గుర్తు చేశారు. 3 రాజధానుల నిర్ణయంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరమవ్వడంతోపాటు, రాష్ట్ర ప్రజలు కూడా రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. 3 రాజధానులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తమను ఈ ప్రభుత్వం పెట్టని ఇబ్బందులంటూ లేవని మహిళా రైతులు భువనేశ్వరి వద్ద వాపోయారు. రాజధాని ఉద్యమానికి సహకరించి, రెండు బంగారు గాజులు విరాళంగా ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా రైతులు భువనేశ్వరికి గుర్తు చేశారు. మందడంలో రామకోటి స్థూపాన్ని నిర్మిస్తున్నామన్న రైతులు రామకోటి రాసే పుస్తకాన్ని భువనేశ్వరికి అందించారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ రాజధాని రైతుల గొప్పతనం గురించి చంద్రబాబు నాతో ఎప్పుడూ అంటుండేవారని తనపై నమ్మకంతో రైతులు భూములిచ్చారని చంద్రబాబు గొప్పగా చెప్పుకునే వారని తెలిపారు. రాజమహేంద్రవరంకు వస్తుంటే మిమ్మల్ని పోలీసులు చాలా ఇబ్బందులు పెట్టారని తెలిసి బాధేసింది. ఎన్నికల్లో తెలివిగా వ్యవహరించి, ప్రతీ ఒక్కరితో ఓటు వేయిం చాలని కోరుతున్నా. మీరంతా అండగా ఉన్నందుకు సంతోషంగా ఉంది. ఈ ప్రభుత్వానికి మహిళల శక్తి తెలియడంలేదు. చంద్రబాబు జైల్లో ఉన్నా మానసికంగా ధృడంగా ఉన్నారు. మీరు కూడా ధైర్యంగా ఉండండి. చంద్రబాబు మచ్చ లేకుండా బయటకు వస్తారు. గెలిచేందుకు ప్రత్యర్థులు ఎన్నో ఎత్తులు వేస్తారు. వాటిని మనం ఎదుర్కోవాలి అని భువనేశ్వరి ధైర్యం చెప్పారు. రైతులతో కలిసి భువనేశ్వరి జై అమరావతి అంటూ నినాదాలు చేశారు.



డొమినికన్ రిపబ్లిక్ ఉపాధ్యక్షురాలు రాకెల్‌పేనా మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కలిసిన దృశ్యం

# రాష్ట్రంలో పులివెందుల తరహా రాజకీయం సహించం

>> వృద్ధి జరుగలేదన్నారు. ఏ ఒక్క వర్గానికి, వృత్తికార్మికులకు న్యాయం జరుగులేదన్నారు. జగన్ అధికారం కోసం పాదయాత్రలో ఇష్టం వచ్చినట్లు వాగ్దానాలు చేసారన్నారు. నోటికి ఏదొస్తే అది వాగ్దానం చేసారన్నారు. ఇప్పుడు వాటిని అమలు చేయకుండా అందరిని మోసం చేసారన్నారు. క్లాస్ వార్ అని మాట్లాడే జగన్ అసలు ఉద్దేశం ఏంటీ? నిజంగా క్లాస్ వార్ చేస్తుంది జగనే అన్నారు. పేదలకు అండగా ఉం డకుండా మాటలతో మోసం చేస్తున్నారన్నారు. స్మార్ట్‌మీటర్లు వల్ల ప్రజలకకు భారం తప్ప ప్రయోజనం లేదు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేసే బాధ్యత జనసేన తీసుకుంటుందన్నారు. వారికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానన్నారు. తాము పేదల పక్షాన నిలిచి వారి మంచి కోసం యుద్ధం చేస్తునన్నామని, జగన్ వారిని సంక్షేమం పేరిట మోసం చేస్తున్నారన్నారు. పేదలకు ఉన్నత విద్యను, నాణ్యమైన విద్యను అందిస్తానంటూ వారిని మోసం చేస్తున్నారనన్నారు. జగన్ ప్రభుత్వం వచా ్చకక ఎయిడెడ్ విద్యాసంస్థలు రద్దు చేసారన్నారు. అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వ కళాశాలల భూములను రియల్ ఎస్టేట్ కోణంలో చూస్తున్నారన్నారు. విద్యకు ప్రాధాన్యత అనేది జగన్ మాటలకే పరిమి తమైందన్నారు. విభిన్న ప్రతిభావంతుల కోసం రూ. కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా, వారికి మేలు చేయడంలో ప్రభు త్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇంట్లో ఇద్దరు, ముగ్గురుంటే ఒకరికే పెన్షన్ అంటే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి మాన సిక దృక్పథంలేదన్నారు. విభిన్న ప్రతిభావంతులకు జనసేన అండగా ఉంటుందన్నారు. సైన్ ల్యాంగేజ్ విధానాన్ని ప్రతి కార్యాలయంలో ఉండేలా చేస్తామన్నారు. బడ్జెట్‌లో కుడా అధిక నిధులు కేటాయించి అండగా ఉంటామన్నారు. తెలుగుదేశం –జనసేన సంకీర్ణ ప్రభుత్వం వచ్చాక చేనేతలకు మంచి రోజులు వస్తాయన్నారు. ప్రతి వృత్తి కార్మిక కుటుంబానికి అండగా ఉంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో మా పార్టీ టీడీపీ కలిసి పొత్తులో ఎన్నికల్లోకి వస్తుందన్నారు. సంకీర్ణంలోకి రావాలని అన్ని విపక్షాలకు విజ్ఞప్తి చేసామన్నారు. టీడీపీ – జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు. తనకు పదవులపై వ్యామోహం లేదని పునరుద్ఘాటించారు..సీఎం అవుతానా, కానా అనే అంశంతో తనకు పెద్ద వ్యామోహం లేదని స్పష్టం చేసారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకుండా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్నారు. పనికి మాలిన వాళ్ళు తన ఆలోచనా విధానంపై కువిమర్శలు చేస్తున్నారన్నారు. అవి పట్టించుకోనన్నారు. తాను పదేళ్ళకుపైగా రాజకీయాల్లో ఉన్నానన్నారు. తమ పార్టీ ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామన్నారు. అప్పటికి ఎప్పటికి తమ ప్రభుత్వం ప్రజల పక్షానే నిలిచి పోరాడుతుందన్నారు. రాష్ట్రంలో జగన్ పరిపాలన పోవాలన్నదే తమ లక్ష్యమన్నారు. కక్ష సాధింపుచర్యలతో జగన్ ప్రభుత్వం ఎవ్వరిని భయపెట్టలేదన్నారు. మేము ప్రజల మంచి కోరుతూనా పొత్తులు చేసున్నాం, ఆడబిడ్డలకు జగన్ పాలనలో తీరని అన్యాయం జరుగుతుందన్నారు. క్రైమ్ ఎగెనెస్ట్ విమెన్ అధికంగా ఉందన్నారు. ఇటువంటి దుర్మార్గపు పాలనను ఎంత కాలం భరించాలన్నారు. మరో ఆరునెల్లో ఇప్పటి ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమన్నారు. భూదందాలు, ఇసుక అక్రమ రవాణా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. జగన్ లాంటి దోపిడి దారుని మద్దతు ఇవ్వడం సరికాదని ప్రజలు గుర్తి ంచాలన్నారు. పోలీసులు ప్రజల కోసం పనిచేయాలి తప్ప అధికార పార్టీ అరాచకాలను ప్రోత్సహించే దిశలో వ్యవహరించకూడదన్నారు. ఎవ్వరెన్ని కవ్వింపు చర్యలకు పాల్పడినా భయపడేది లేదన్నారు. జగన్ అరాచకాలను ఎదుర్కొనే ఆత్మస్థయిర్యం తనకుందన్నారు. పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీ నాదెండ్ల మనోహర్, జెఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల్లో సకల సౌకర్యాలు

>> కానుందని అంచనా వేశారు. 500 ఇళ్ల కన్నా ఎక్కువ ప్లాట్లు ఉంటే లే అవుట్లలో మినమా పెద్దగా విద్యుత్ పోల్స్ అవసరం ఉండదు. భూగర్భ విద్యుత్ వ్యవస్థ వల్ల ప్రకృతి వైపరీత్యాల సమయాల్లోను అంతరాయాలు చోటు చేసుకునే అవకాశం ఉండదని ఉన్నతాధికారులు తెలిపారు. తక్కువ ఇళ్లు ఉండే లే అవుట్లలో మాత్రం విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోర్టు వివాదాల్లో ఉన్నవి, వ్యక్తిగతంగా ఇంటి స్థలం ఉన్నవారిని మినహాయిస్తే ఇప్పటివరకు 17,005 లే అవుట్లకు సంబంధించి 17,77,263 ఇళ్ల విద్యుదీకరణపై అధికారులు దృష్టి పెట్టారు. 17,92,225 ఇళ్లకు సంబంధించి 14,734 లే అవుట్ల పరిధిలో విద్యుదీకరణకు సమగ్ర నివేదికలు (డీపీఆర్) రూపొందించారు. ఇందులో భూగర్భ విద్యుత్ సరఫరా చేసే లేఅవుట్లు 432, ఇళ్లు 8,36,705 ఉన్నాయి. మరో 2,271 లే అవుట్లకు సంబంధించి 85,038 ఇళ్లకు విద్యుదీకరణ. జగనన్న కాలనీల్లో రూ.34వేల కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ వెల్లడించారు. ఇళ్ల స్థలాలు ఉచితంగా అందించడం, ఇళ్లు నిర్మించడం ఒక నిరంతర ప్రక్రియగా జరుగుతుందన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్ర సందర్భంలో ప్రజలకు అనేక వాగ్దానాలను చేసామన్నారు. అవన్నీ వారి కష్టనష్టాలను నేరుగా చూసి ఇచ్చిన హామీలన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత గృహ నిర్మాణం, జగనన్న కాలనీల్లో పటిష్టంగా విద్యుత్ పంపిణీకి అని చర్యలు చేపట్టారు. లే అవుట్లలో ఇళ్ల సంఖ్య, వినియోగించే విద్యుత్ ఆధారంగా ముందే లోడ్‌ను అంచనా వేశారు. భవిష్యత్‌లో లోడ్ పెరిగినా తట్టుకునేలా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నారు. పేదలకు నిర్మించి అందించే ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇందుకు సంబంధించి ఎప్పటి కప్పుడు జిల్లా కలెక్టర్లు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, గృహనిర్మాణశాఖల అధికారులతో తరచు అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు. జగనన్న కాలనీల్లో ఉచిత ఇళ్ల నిర్మాణాల కోసం గృహాలు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన మూడు పద్ధతుల్లో తమకిష్టమైన పద్ధతిని వారే ఎంచుకుని వెసులుబాటు కూడా కల్పిస్తున్నామన్నారు. ఇందులో మొదటి పద్ధతిలో ప్రభుత్వం ఇచ్చిన నమూనా ప్రకారం ఇళ్లు నిర్మించుకోవటానికి అవసరమైన నాణ్యమైన నిర్మాణ సామాగ్రిని ప్రభుత్వమే సరఫరా చేసి లేబర్ చార్జీలకు డబ్బు ఇస్తుందన్నారు. లబ్ధిదారులే ఇల్లు నిర్మించుకోవచ్చునన్నారు. రెండవ పద్ధతిలో ఇంటి నిర్మాణానికి అవసరమైన నిర్మాణ సామాగ్రిని లబ్దిదారులు తామే తెచ్చుకుంటామంటే, తమకు నచ్చిన చోటు నుండి కొనుక్కొని ఇళ్లు నిర్మించుకుంటే, దశలవారీగా పూర్తయిన బిల్లు ప్రభుత్వం అక్కచెల్లెమ్మలకు బ్యాంకు ఖాతాలకు చెల్లిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి నిర్మాణం చేసి అందించే దిశలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా పేదలకు ఇస్తున్న ఇళ్లను సామూహికంగా ఒకే నమూనాలో ప్రభుత్వం నిర్మిస్తోంది. జగనన్న కాలనీల పేరిట నిర్మించే ఆవాసిత ప్రాంతాల్లో ప్రతి ఇంటికి ప్రభుత్వ విద్యుత్తును ఉచితంగా అందుబాటులోకి తీసుకుని వస్తోంది. ఇందు కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణమయ్యే జగనన్న కాలనీల్లో ప్రత్యేక విద్యుత్ లైన్ల ఏర్పాటుకు రూ.6,475.41కోట్లను కేటాయించింది, గృహనిర్మాణంగా ముమ్మురంగా, వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశిస్తున్నారు. లబ్ధిదారులు తాము ఇళ్లు కట్టుకోలేమని చెబితే ఆ బాధ్యత అంతా ప్రభుత్వమే తీసుకుని కట్టించుంటమే, ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం ఇల్లు నిర్మించేందుకు అవసరమైన నిర్మాణ సామాగ్రిని సరఫరా చేస్తామన్నారు. దీంతో పాటుగా ఇల్లు నిర్మించేకునేందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు ప్రభుత్వమే దగ్గరుండి అందించి కట్టిస్తుందన్నారు.

# విచారణ 10కి వాయిదా

>> ఇవ్వాలన్నా, బ్యాంకు ఖాతా పుస్తకాలు ఇవ్వాలన్న కంపెనీ ప్రొసీజర్ ఉంటుందని లోకేష్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ అంశాలను ఆయన తరపు న్యాయవాది పోసాని వెంకటేశ్వరరావు కోర్టుకు వివరించారు. సీఐడీ లోకేష్‌ను డాక్యుమెంట్లు అడగటం సరికాదని పోసాని వాదించారు. ఆయనపై డాక్యుమెంట్లు కోసం వత్తిడి చేయమని సీఐడీ తరపు న్యాయవాదులు హైకోర్టుకు తెలి పారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు సీఐడీని విచారణను ఈ నెల 10కి వాయిదా వేయాలని ఆదేశించింది.



అమృత్‌సర్‌లోని స్వర్ణాలయంలో మంగళవారం సేవా కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్

# 'సుప్రీం'లో చంద్రబాబు 'క్వాష్'

>> భాగమన్నారు. అధికార నిర్వహణలో తీసుకున్న నిర్ణయాలపై ప్రతీకార చర్యల నుంచి 17ఏ రక్షణ కల్పిస్తుందన్నారు. సీఐడీ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. 2018 జులైలో చట్ట సవరణ వచ్చిందని, 2021లో ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు. 2017లోనే కేసు మూలాలు ఉన్నందున 17ఏ వర్తించదన్నారు. కేసు విచారణ ముందే జరిగిందనడానికి ఆధారాలు, పత్రాలు ఏమైనా ఉన్నాయా? అని జస్టిస్ అనిరుద్ధ బోస్ ప్రశ్నించారు. దీనిపై రోహత్గీ స్పందిస్తూ 10శాతం ప్రభుత్వ సంస్థ, 90శాతం ప్రైవేటు సంస్థ పేరుతో రూ.100ల కోట్లు దుర్వినియోగం జరిగిందన్నారు. పిటిషనర్ కౌంటర్ కుడా వేయలేదని రోహత్గీ కోర్టుకు తెలిపారు, బెయిల్ కోసం వెళ్ళకుండా చంద్రబాబు న్యాయవాదులు క్వాష్ పిటిషన్‌పైనే వాదిస్తున్నారని సీఐడీ న్యాయవాది ముకుల్ రోహిత్గీ, అఫిడవిట్ వేసేందుకు సమయం కావాలని కోరారు. వచ్చేసోమవారంలోపు కోర్టులోఅన్నిపత్రాలు సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది.

# చంద్రబాబు ముందస్తు బెయిలుపై హైకోర్టు తీర్పు రిజర్వు

**విజయవాడ, అక్టోబరు3, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. చంద్రబాబు తరపున ఈ కేసులో సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వర్చువల్‌గా వాదనలు విన్పించారు, కేవలం రాజకీయ దురుద్దేశంతో చంద్రబాబుపై సీఐడీ అధికారులు ఈ కేసు నమోదు చేసారని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. తరువాత సీఐడీ తరపున ఏజీ రామ్ వాదనలను కొనసాగించారు. చంద్రబాబు పాత్ర స్పష్టంగా ఉందని, సీఐడి పూర్తి ఆధారాలు న్నాయని ఏజీ కోర్టుకు వివరించారు. ఏజీ వాదనలకు తీవ్రస్థాయిలో ప్రతి వాదన చేసారు చంద్రబాబు న్యాయవాది లూథ్రా. ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వకపోతే అరెస్ట్ చేసి ఇబ్బందుల పాలు చేస్తారని తెలిపారు. చంద్రబాబు ఇన్నర్‌రింగ్ రోడ్డు వ్యవహారంలో పాల్పడిన అక్రమాల రీత్యానే సీఐడీ స్పష్టమైనన విచారణ జరిపిందన్నారు. ఆయనకు ముందస్తు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితులను చేసే అవకాశం ఉందన్నారు. రాజధాని నగరానికి సంబందించిన మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్ రింగ్ రోడ్డు ,దాన్ని అనుసంధానించే రహదారులఎలైన్‌మెంట్‌లో అక్రమాలు చోటు చేసుకున్నాయని వైకాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే ఆళ్ళ రామ కృష్ణారెడ్డి 2022 ఏప్రిల్ 27న ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అదే ఏడాది మే 9న సీఐడీ పలువురిపై కేసు నమోదు చేసింది. చంద్రబాబును మొదటి నిందితుడిగా అభియోగం చేస్తూ కేసును నమోదు చేసింది. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని చంద్రబాబు హైకోర్టులో పిటిషన్ వేసారు. చంద్రబాబు తరపున వర్చువల్‌గా సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు పూర్వాపరాలను హైకోర్టు దృష్టికి తెచా ్చరు. తమ క్లయింట్‌ను ఇతరులపైన ఉద్దేశం పూర్వకంగానే సీఐడీ కేసులు నమోదు చేస్తోందన్నారు. ఈ కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు. సీఐడీ తరుపున ఏజీ శ్రీరామ్ చంద్రబాబుకు బెయిల్ ఇవ్వొదని గట్టిగా వాదించారు. ఈ కేసులోవాద, ప్రతివాదనలు విన్నహైకోర్టు తీర్పును రిజర్వుచేసినట్లు వెల్లడించింది.

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:03/10/23

| DAY - SINGAM SERIES Dr No:207 | DAY - KUIL SERIES Dr No:207 |
|---|---|
| 1st Prize Rs.100000/- 427879 | 1st Prize Rs.100000/- 677375 |
| 2nd Prize Rs.7000/- 93196 | 2nd Prize Rs.7000/- 29990 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05866 12953 44747 53641 56346 | 06387 14450 15298 23267 49299 |
| 62107 64529 66762 79730 92802 | 69684 71430 72232 76531 88715 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0824 1058 1209 4050 5072 6308 6515 | 0577 0793 1034 1256 2500 7958 7994 |
| 7517 8286 8380 | 8019 8372 9003 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0058 0643 2245 3635 3778 5380 5398 | 0644 1280 1432 2357 4160 4891 5418 |
| 6206 6591 9529 | 5468 8407 9444 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 1740 3385 4692 6036 7995 9636 | 0122 1826 2968 4215 5850 7785 9230 |
| 0269 2000 3400 4873 6278 8003 9792 | 0219 1834 2978 4216 5979 8037 9261 |
| 0322 2031 3422 4912 6687 8015 9813 | 0406 1985 3086 4326 6115 8170 9331 |
| 0672 2193 3436 4973 6692 8021 9815 | 0409 2175 3165 4443 6175 8436 9344 |
| 0681 2267 3529 5048 6989 8353 9824 | 0477 2223 3181 4518 6186 8462 9370 |
| 0799 2533 3550 5092 7026 8371 9853 | 0555 2338 3202 4701 6216 8555 9411 |
| 0933 2562 3634 5139 7065 8436 9906 | 0669 2361 3261 4748 6231 8556 9442 |
| 0947 2799 3921 5250 7066 8579 9924 | 0800 2520 3330 4915 6509 8597 9518 |
| 0952 2866 3933 5485 7105 8580 9994 | 0917 2575 3416 5057 6550 8630 9527 |
| 1171 2872 3965 5645 7180 8997 9998 | 1202 2596 3427 5156 6571 8717 9585 |
| 1292 2936 3983 5737 7201 9104 | 1374 2677 3477 5157 6678 8782 |
| 1306 3105 4177 5768 7337 9342 | 1426 2701 3868 5190 6697 8911 |
| 1431 3111 4327 5914 7613 9429 | 1438 2772 3871 5254 7364 8920 |
| 1671 3131 4526 5983 7702 9438 | 1516 2842 4162 5511 7578 9017 |
| 1689 3177 4580 6033 7899 9504 | 1725 2897 4212 5512 7782 9049 |

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:03/10/23

| DAY - ROSA SERIES Dr No:207 | DAY - DEAR SERIES Dr No:207 |
|---|---|
| 1st Prize Rs.100000/- 194436 | 1st Prize Rs.100000/- 583182 |
| 2nd Prize Rs.7000/- 65453 | 2nd Prize Rs.7000/- 56477 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 36541 36898 41444 51155 67876 | 14992 15931 23220 24707 39815 |
| 72467 82738 94658 95584 95618 | 47771 65538 79417 89176 93904 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0127 0424 0684 0754 4011 4139 6317 | 0489 1488 1845 2271 2424 3466 3614 |
| 6687 8847 9804 | 5824 8720 8792 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0989 1125 1539 2499 4014 6105 6829 | 0371 0927 0967 2153 3287 3770 4969 |
| 6900 8123 9212 | 5631 9525 9657 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0019 1863 3382 4453 5793 7312 8880 | 0026 1742 3097 4983 6494 7503 9552 |
| 0041 1943 3488 4619 5829 7489 8923 | 0401 1928 3157 5123 6523 7709 9669 |
| 0608 2012 3515 4662 6127 7579 8985 | 0422 1980 3306 5157 6570 7747 9751 |
| 0611 2014 3565 4673 6329 7797 9249 | 0427 2025 3309 5208 6589 7756 9788 |
| 0671 2087 3569 4687 6458 7808 9398 | 0455 2090 3416 5403 6618 8147 9798 |
| 0868 2213 3612 4739 6619 8083 9441 | 0620 2126 3668 5411 6638 8220 9801 |
| 0876 2249 3616 4876 6621 8090 9544 | 0651 2139 3816 5521 6648 8394 9827 |
| 1095 2321 3794 4927 6655 8097 9729 | 0694 2423 3969 5691 6693 8721 9851 |
| 1112 2485 3803 4956 6693 8175 9746 | 0712 2425 4120 5768 6732 8760 9876 |
| 1161 2629 3897 5311 6729 8200 9815 | 0719 2508 4167 5789 6798 8817 9901 |
| 1192 2719 3990 5349 6968 8428 | 0804 2606 4180 5839 6862 8821 |
| 1301 2816 4030 5617 7047 8441 | 1007 2690 4372 5925 7200 8881 |
| 1413 2879 4101 5657 7152 8496 | 1044 2838 4466 5987 7212 9039 |
| 1517 3254 4242 5690 7196 8783 | 1210 2867 4814 6125 7346 9159 |
| 1663 3315 4433 5778 7219 8855 | 1307 3014 4911 6469 7502 9541 |

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:03/10/23

| DAY - THANGAM SERIES Dr No:207 | DAY - VAIRAM SERIES Dr No:66 |
|---|---|
| 1st Prize Rs.100000/- 939947 | 1st Prize Rs.50000/- 321694 |
| 2nd Prize Rs.7000/- 52379 | 2nd Prize Rs.7000/- 89707 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18935 25848 29370 39510 43261 | 05395 13574 19771 43475 43802 |
| 45398 58433 58469 66228 79951 | 49912 77221 78394 84919 95505 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0054 2188 2366 2728 5232 5421 5504 | 0743 1150 1760 5703 6183 8262 8319 |
| 6607 7239 8193 | 9005 9372 9491 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0116 1846 1856 2802 4558 4795 5015 | 0118 0449 0865 1246 1921 4466 5532 |
| 6267 6982 9624 | 6584 9014 9111 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0020 1865 3197 5032 6523 8366 9465 | 0001 1376 2880 4749 5639 7645 9109 |
| 0028 1872 3250 5114 6646 8388 9514 | 0020 1538 2925 4835 5753 7713 9406 |
| 0187 1940 3376 5166 6680 8500 9531 | 0214 1551 3044 4854 5931 7786 9412 |
| 0383 2160 3394 5268 6892 8503 9594 | 0376 1570 3253 4909 6019 7890 9657 |
| 0739 2221 3410 5287 6942 8750 9645 | 0470 1661 3254 4956 6155 8429 9688 |
| 0761 2397 3792 5303 7183 8759 9711 | 0696 1733 3383 4977 6365 8451 9739 |
| 0849 2583 3991 5518 7195 8781 9772 | 0767 1801 3655 5037 6682 8579 9747 |
| 0872 2787 4042 5606 7213 8816 9915 | 0781 1807 3787 5110 6801 8652 9856 |
| 1127 2839 4080 5662 7366 8830 9933 | 0856 1937 3870 5154 6875 8661 9860 |
| 1454 2860 4191 5707 7415 8878 9976 | 0879 1938 3903 5177 6936 8778 9898 |
| 1620 2908 4648 6084 7640 8941 | 0974 2150 3984 5258 7002 8825 |
| 1637 3047 4681 6175 8013 8996 | 1186 2432 4130 5259 7190 8829 |
| 1777 3082 4827 6226 8114 9325 | 1219 2439 4382 5330 7302 8904 |
| 1792 3083 5018 6320 8146 9383 | 1242 2595 4636 5350 7332 9026 |
| 1839 3094 5022 6445 8195 9393 | 1320 2722 4699 5391 7417 9031 |

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:03/10/23

| DAY - NALLANERAM SERIES Dr No:207 | DAY - MANI SERIES Dr No:66 |
|---|---|
| 1st Prize Rs.50000/- 947943 | 1st Prize Rs.50000/- 657120 |
| 2nd Prize Rs.7000/- 62062 | 2nd Prize Rs.7000/- 07588 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03711 07829 15402 27526 27790 | 03751 05136 12474 49962 61017 |
| 36037 39674 49593 82068 97008 | 61040 67432 68587 73090 80612 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1179 1297 2917 3453 5569 6104 6340 | 0484 0806 3634 3871 4635 6130 7429 |
| 6689 8333 8637 | 7880 7970 9367 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0131 1964 2051 3641 4614 5583 6021 | 0710 1042 2444 2463 3165 3400 4262 |
| 9049 9515 9888 | 5235 7320 8288 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1862 3214 4769 6437 7831 9189 | 0044 1991 3310 4708 6382 8341 9274 |
| 0210 1999 3281 4807 6542 8018 9258 | 0192 2314 3639 4944 6448 8358 9332 |
| 0262 2029 3380 4828 6584 8158 9270 | 0453 2349 3646 5344 6616 8441 9409 |
| 0296 2125 3482 4849 6964 8251 9358 | 0481 2364 3702 5382 6909 8606 9441 |
| 0366 2203 3591 4892 6986 8267 9468 | 0492 2431 3750 5389 7267 8664 9494 |
| 0531 2301 3607 5060 7089 8492 9563 | 0560 2516 3790 5419 7319 8797 9591 |
| 0674 2478 3642 5190 7174 8547 9568 | 0679 2585 3898 5433 7338 8830 9638 |
| 0802 2639 3655 5219 7251 8699 9929 | 0816 2599 4086 5490 7370 8865 9808 |
| 0832 2700 3715 5280 7284 8706 9947 | 0830 2671 4141 5564 7375 8957 9863 |
| 1361 2757 3732 5382 7291 8831 9949 | 0978 2899 4415 5651 7498 8991 9983 |
| 1471 2766 4053 5811 7304 8848 | 1354 2916 4426 5906 7860 9026 |
| 1585 2968 4196 5825 7338 8851 | 1376 2935 4640 5949 7965 9027 |
| 1746 3008 4208 5861 7341 9074 | 1383 3013 4651 6093 8076 9117 |
| 1782 3066 4764 5913 7485 9080 | 1466 3026 4667 6145 8251 9135 |
| 1820 3212 4766 6348 7504 9092 | 1695 3175 4674 6202 8303 9220 |

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:03/10/23

| DAY - KUMARAN SERIES Dr No:207 | DAY - VISHNU SERIES Dr No:207 |
|---|---|
| 1st Prize Rs.50000/- 739543 | 1st Prize Rs.50000/- 245211 |
| 2nd Prize Rs.7000/- 26901 | 2nd Prize Rs.7000/- 36713 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05894 07137 12424 45277 72876 | 02221 05622 08966 37299 37481 |
| 78951 83294 83437 86597 94646 | 43307 46772 47434 63192 66360 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2138 3286 3937 4623 4749 5029 6148 | 1411 1770 2151 3779 3968 6790 7402 |
| 7024 8193 8664 | 7705 8138 9991 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2564 4277 5183 5633 7286 7492 7615 | 0021 3417 3691 4793 5176 5178 6059 |
| 8483 8906 9195 | 6121 6565 6642 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0202 2239 4284 5049 6679 7444 9412 | 0062 1654 3024 4594 6204 7415 9136 |
| 0256 2544 4288 5162 6705 7485 9415 | 0118 1660 3043 4598 6272 7443 9265 |
| 0309 2746 4396 5232 6746 7490 9436 | 0188 1669 3431 4975 6451 7794 9275 |
| 0332 2755 4450 5287 6747 7675 9605 | 0286 1881 3450 5224 6544 7806 9372 |
| 0411 3200 4470 5333 6788 7956 9689 | 0332 2003 3485 5545 6555 7876 9506 |
| 0768 3214 4492 5544 6847 7999 9705 | 0347 2027 3487 5575 6563 7965 9581 |
| 0798 3230 4501 5552 6866 8003 9749 | 0414 2050 3496 5579 6746 8128 9785 |
| 0904 3237 4595 5591 6996 8130 9860 | 0457 2235 3592 5588 6825 8167 9868 |
| 0919 3255 4706 5780 7072 8211 9882 | 0542 2363 3743 5604 6827 8251 9902 |
| 0982 3531 4776 6111 7089 8250 9998 | 0686 2580 3833 5686 6848 8341 9936 |
| 1287 3576 4785 6390 7109 8439 | 0736 2608 3884 5851 6851 8405 |
| 1362 3732 4828 6551 7118 8654 | 0798 2625 3978 5866 7315 8495 |
| 1444 3745 4859 6600 7370 8809 | 0816 2732 4136 5873 7350 8590 |
| 1646 4108 4948 6617 7417 9108 | 1143 2738 4282 5897 7358 8817 |
| 1920 4267 5021 6651 7439 9217 | 1237 2881 4430 6067 7368 9005 |

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:03/10/23

| SWARNALAXMI SERIES Dr No:207 | DAY - LION SERIES Dr No:66 |
|---|---|
| 1st Prize Rs.50000/- 913830 | 1st Prize Rs.50000/- 967250 |
| 2nd Prize Rs.7000/- 24837 | 2nd Prize Rs.7000/- 91513 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 24292 35820 46422 57496 68549 | 12468 12913 23538 34897 45170 |
| 79289 81295 81485 92104 92601 | 45687 56801 67691 78891 89292 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1659 2630 2857 4975 5221 5345 6763 | 0908 2308 2365 2649 3125 5435 8208 |
| 6783 8064 9796 | 8410 9342 9590 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0646 2967 4424 4480 6211 6607 8289 | 2286 2299 3183 3411 4422 4752 5119 |
| 9493 9664 9809 | 6678 8897 9360 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0444 1661 3394 4899 5825 7842 9331 | 0208 1866 3344 5102 6408 7084 8731 |
| 0538 2019 3401 4976 5858 7879 9381 | 0218 1927 3541 5114 6428 7136 8796 |
| 0640 2061 3488 4980 6220 8059 9512 | 0725 1955 3846 5115 6441 7237 8890 |
| 0648 2149 3776 5064 6574 8076 9514 | 0741 2078 3970 5193 6511 7581 8958 |
| 0660 2226 3786 5066 6707 8116 9591 | 0771 2097 4119 5240 6621 7656 9041 |
| 0761 2246 3957 5111 6744 8173 9614 | 0830 2249 4190 5292 6666 7793 9202 |
| 0825 2370 4108 5122 7005 8178 9669 | 0982 2271 4191 5436 6731 8141 9224 |
| 0872 2747 4139 5205 7099 8313 9678 | 1035 2579 4352 5499 6733 8166 9405 |
| 0898 2769 4233 5298 7497 8571 9747 | 1081 2595 4369 5802 6736 8281 9718 |
| 1210 2880 4237 5313 7499 8631 9749 | 1129 2672 4413 5955 6774 8331 9722 |
| 1410 2906 4293 5394 7603 8767 | 1384 2910 4461 6057 6779 8430 |
| 1490 3012 4303 5524 7637 8944 | 1399 3146 4574 6111 6792 8457 |
| 1507 3104 4402 5570 7758 9095 | 1529 3154 4611 6132 6858 8684 |
| 1607 3248 4799 5685 7807 9153 | 1640 3198 4860 6208 6863 8692 |
| 1660 3366 4818 5703 7817 9239 | 1847 3220 4868 6400 6938 8710 |

# 'బండారు'కు బెయిల్

>> జయంతి రోజున రాష్ట్రవ్యాప్తంగా ఒకింత సంచలనం రేపిన తెదేపా నాయ కుడు, మాజీ మంత్రి బండారు సత్యనారాణ అరెస్టు నాటకీయం కోణంలో జరిగింది. సిఎం జగన్, మంత్రి రోజాపై అభ్యంతరకర వ్యా ఖ్యలు చేశారని పోలీసులు ఆయనపైకేసు నమోదుచేసిన సంగతి తెలిసిందే. మంగళవారం తెల్లవారుజామున అనకాపల్లి జిల్లా వెన్నెలపాలెం నుంచి బండారును గుంటూరుకు తీసుకొచ్చారు. అప్పటి నుంచి సిటీలోని నగరంపాలెం పోలీసుస్టేషన్‌లోవిచారణ జరిపారు. వైద్యపరీక్షల నిమిత్తం ఆయన్ని గుంటరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి తరలించటంతో అక్కడకు వచ్చిన లాయర్లను పోలీసులు అడ్డుకోవటంతో వాగ్వాదం జరిగింది. అంతేకాదు ఒకదశలో తోపులాట చోటుచేసుకుంది. కాగా బండారుకు పరీక్షలు జరిపిన వైద్యులు ఆయనకు బిపి ఎక్కువగా ఉండటంతో బండారును ఆసుపత్రిలో అడ్మిట్ చేయాలని సూచించారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ కుమారుడు అప్పలనాయుడు తన తండ్రిని చూడటానికి పోలీసుస్టేషన్ రాగా, అందుకు పోలీసులు అనుమతివ్వలేదు. తన తండ్రికి హైబిపి, షుగరు ఉన్నాయని మందులు ఇవ్వటానికి అనుమతించాలని కోరినా పోలీసులు ససేమిరా అన్నారు. గుంటూరు సిటీలోని నగరంపాలెం పోలీసు స్టేషన్ వద్ద పోలీసులు ఆంక్షలు విధించారు.

## మాజీ మంత్రి నారాయణ పిటిషన్‌పై విచారణ16కు వాయిదా

>> ఆదేశించాలని నారాయణ తన పిటిషన్‌లో హైకోర్టును అభ్యర్థించారు. నారాయణ మంత్రిగా చేస్తున్న సమయంలో తనకు, తన బంధువులకు ప్రయోజనం కలిగే రీతిలో అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో అవినీతికి పాల్పడ్డారని సీఐడీ అభియోగిస్తుంది. ఈ కేసులో ఆయన హైకోర్టును ఆశ్రయించారు.

## అంగళ్ల కేసు: బెయిల్ రద్దుకు 'సుప్రీం' నిరాకరణ

>> బాబు, నల్లా కిశోర్‌కుమార్ రెడ్డిలకు మంజూరు చేసిన బెయిల్ రద్దు చేయాలని కోరింది. ఈ అంశంపై విచారించిన సుప్రీం కోర్టు ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సమర్ధించింది. ఈ విషయంలో జోక్యం చేసుకునేది లేదని స్పష్టం చేసింది.

# ఎన్డీయేలో చేరుతానన్న కెసిఆర్

### బహిరంగసభలో ఓ 'రహస్యం' బట్టబయలు చేసిన ప్రధాని మోడీ

### మున్సిపల్ ఎన్నికల్లో మద్దతు అడిగారు.. ఇవ్వనని తెగేసి చెప్పాను..

### తర్వాత మళ్లీ ఢిల్లీ వచ్చి కలిశారు..కెటిఆర్‌ను సిఎం చేస్తానంటే వద్దన్నా..

### నిజామాబాద్‌లో మోడీ సంచలన ప్రసంగం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్3:** తెలంగాణలో రాజకీయ వేడి పెరిగింది. మూడు రోజుల వ్యవధిలో ప్రధాని నరేంద్రమోడీ రెండోసారి తెలంగాణలో పర్యటించారు. మంగళవారంనాడు నిజామాబాద్ ఇందూరు వేదికగా జరిగిన బిజెపి జనగర్జన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ అధికార బిఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఇంతకు ముందు ఎప్పుడూ చెప్పని ఓ రహస్యం ఇవాళ మీకు చెబుతున్నానని, ఎన్డీఏలో చేరతానని సిఎం కెసిఆర్ వెంటపడ్డారని, కానీ ఆ ప్రతిపాదనను తాను ఒప్పుకోలేదని ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు మీకు వంద శాతం వాస్తవాన్ని చెప్పడానికే వచ్చానని ఓ సీక్రెట్‌ను బయట పెట్టారు. జిహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత కెసిఆర్ ఢిల్లీ వచ్చి కలిసిన విషయం తెలిపారు. కెసిఆర్ గతంలో నా దగ్గరకొచ్చి తాను చాలా చేశానని, అలిసిపోయానని, తన బాధ్యతలన్నీ మంత్రి కెటిఆర్‌కు ఇస్తానని, ఈమేరకు కెటిఆర్‌ను ఆశీర్వదించాలని కెసిఆర్ కోరిన విషయాన్ని వెల్లడించారు. దీనికి తాను స్పందిస్తూ ఇది రాజరికం కాదు. ప్రజాస్వామ్యమని కెసిఆర్‌తో చెప్పా, మీరేమైనా రాజులా, యువరాజుని సిఎం చేయడానికి అని ప్రశ్నించాని మోదీ తెలిపారు. ఇది ప్రజాస్వామ్యంలో సరైంది కాదని చెప్పానని, ప్రజలు ఆశీర్వదిస్తేనే పాలకులు అవుతారని, ఎవరు అధికారంలో ఉండాలో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పానని మోదీ పేర్కొన్నారు. కెసిఆర్ అవినీతి భాగోతాన్ని నేను చెప్పానని, అదే ఆఖరు రోజు అని, నాటి నుంచి మళ్లీ నా కళ్లలోకి కళ్లు పెట్టి చూడ్డానికి సిఎం కెసిఆర్‌కు ధైర్యం చేయలేదని పేర్కొన్నారు. కెసిఆర్ గతంలో జిహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత నాతో అప్యాయంగా ఉన్నాడని, ఢిల్లీకి వచ్చి నాపై ప్రేమ కురిపించారని ప్రధాని మోడీ తెలిపారు. నా కోసం పెద్ద పెద్ద పూలమాలు తీసుకొచ్చేవారని, కెసిఆర్ గతంలో ఎన్నడూ అంత ప్రేమ చూపలేదని, అది ఆయన వ్యక్తిత్వంలోనే లేదని పేర్కొన్నారు. నా నేతృత్వంలోనే దేశం దూసుకుపోతోందని కెసిఆర్ భజన చేశారని పేర్కొన్నారు. జిహెచ్ఎంసీ మేయర్ ఎన్నికల్లో మద్దత్వివాలని కోరారని, కానీ నేను మద్దతు ఇవ్వనని గట్టిగా చెప్పానని, ఆ రోజు బిబిజెపి 48 సీట్లు గెలిచిందని, అయినా విపక్షంలో కూర్చున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ద్రోహం చెయ్యమని కెసిఆర్‌కు స్పష్టం చేశానని, మా కార్యకర్తలను ఎన్ని రకాలుగా వేధించినా భయపడేది లేదని తేల్చి చెప్పామని పేర్కొన్నారు. జిహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత సీన్ మొత్తం మారిపోయిందని, జిహెచ్ఎంసీ తర్వాత తెలంగాణ తరఫున గట్టిగా పోరాడాలని బిజెపి నిర్ణయించిందన్నారు. తెలంగాణను కెసిఆర్ కుటుంబం దోచుకుంటోంది. ఎంతో మంది బలిదానాలతోనే తెలంగాణ సాకారమైంది. తెలంగాణ వచ్చాక ఒక కుటుంబం బాగుపడింది. కెసిఆర్ పాలనలో అవినీతి పెరిగింది. కెసిఆర్, ఆయన కుమారుడు... ఆయన కుమార్తె, అల్లుడు మాత్రమే ధనికులయ్యారు. వీరలంతా కలిసి ప్రజాస్వామ్యాన్ని లూటీ స్వామ్యంగా మార్చేశారని, భారత్ లాంటి దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రాముఖ్యత ఉండాలి కానీ కుటుంబ పాలనకు ప్రాముఖ్యత ఉండకూదని అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-10-2023, బుధవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
పంచమి ఉ.10.45, రోహిణి సా.6.29,
వ.ఉ.10.20–11.58,
2) రా.12.21–2.02,
దు.ఉ.11.32–12.20,
శుభసమయం – లేదు, హస్త కార్తె
రాహుకాలం–మ.12.00–1.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ధనమును బాగా ఖర్చు చేస్తారు. ఉమ్మడిగా ఏ కార్యకలాపాలను చేపట్టకండి.

**వృషభం:** సంతానం మీ ప్రతిష్టను మరింత పెంపొందింప చేస్తారు. బంధువులతో స్నేహం చేస్తారు.

**మిథునం:** మీ నేర్పుతో ప్రతిభాపాటవాలతో అందరినీ ఆకట్టుకుంటారు.

**కర్కాటకం:** వృత్తి యందు మీకు అవసరమైన వసతులను ఏర్పరచుకుంటారు.

**సింహం:** కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. పనులు నిదానంగా సాగుతాయి.

**కన్య:** ముఖ్యమైన కార్య క్రమాలలో ఆటంకాలు తొలగిపోతాయి. మీకు తగిన గుర్తింపు లభిస్తుంది.

**తుల:** పనులు నిదానంగా సాగినప్పటికీ చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఏర్పడవు.

**వృశ్చికం:** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో మార్పులు గోచరిస్తున్నాయి. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**ధనుస్సు:** ఆరోగ్య విషయమై శ్రద్ధను కనబరుస్తారు. దైనందిన కార్యక్రమాలలో మార్పులను చేస్తారు.

**మకరం:** రాజకీయ నాయుకులతో సంబంధాలు బలపడతాయి. కీలకమైన పత్రాలు చేతికందుతాయి.

**కుంభం:** రవాణా సమాచార సంబంధిత ఆధునిక సామాగ్రిని ఏర్పరచుకుంటారు.

**మీనం:** మీరు ఆశించిన విధంగా పనులను చక్కబరచుకో గలుగుతారు. బిల్స్ అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జనం సొమ్ముతో 'ఐప్యాక్' సోకులు


## సర్కారు ఖజానా నుంచి నిధులు చెల్లింపుపై సిఎం నోరువిప్పాలి

### నిబంధనల ప్రకారమే టెండర్లు జరిగాయా?

### రూ.274 కోట్ల చెల్లింపులకు అసెంబ్లీ, కేబినెట్ అనుమతి ఉందా?

### రామ్‌ఇన్‌ఫో సిబ్బంది, ఐప్యాక్ సిబ్బంది ఒకటేనని ప్రభుత్వానికి తెలియదా?

### విడియో ప్రదర్శన ద్వారా టిడిపి అధికార ప్రతినిధి విజయ్‌కుమార్ విమర్శనాస్త్రాలు




మంగళవారం టిడిపి కార్యాలయంలో వీడియో ప్రదర్శన నిర్వహించిన విజయ్‌కుమార్

**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎవరికీ తెలియకుండా, ఎంతో తెలివిగా యేడాదికి రూ.68 కోట్లచొప్పున నాలుగేళ్లలో వలంటీర్ల పేరుతో జగన్‌రెడ్డి రూ.274 కోట్ల ప్రజలసొమ్మును దారిమళ్లించారని టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ ఆరో పించారు. సొంతపార్టీ ప్రచారం కోసం పనిచేస్తున్న ఐప్యాక్ సంస్థకు ఆ మొత్తం నిధులను సిఎం అప్పనంగా దోచిపె ట్టారని పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఇక్కడి పార్టీ జాతీయకార్యాలయంలో వీడియో ప్రదర్శన నిర్వహిం చారు. వలంటీర్లపై పర్యవేక్షణ పేరుతో పొలిటికల్ కన్స ల్టెన్సీ అయిన ఐప్యాక్ సంస్థ సిబ్బందిని రాష్ట్రవ్యాప్తంగా జగన్‌రెడ్డి సర్కార్ నియమించిందని, ఇందుకోసం మూడు షెల్ కంపెనీల్లో ప్రధానంగా వ్యవహరించిన కంపెనీకి ప్రభుత్వం నుంచి నేరుగా నిధులు అందించారని అన్నారు. మరలా అవే నిధులను ఐప్యాక్ సిబ్బందికి జీతాల రూపం లో చెల్లించారని అన్నారు. మూడు షెల్ కంపెనీల్లో ముం దుండి ఈ వ్యవహారం నడిపిన సంస్థ పేరు రామ్ ఇన్‌ఫో అన్నారు. ఆ సంస్థకు జీవో ఇచ్చి మరీ ప్రభుత్వ ఖజానా నుంచి జగన్ సర్కార్ నిధులు చెల్లించిందన్నారు. ఇలా నాలుగేళ్లలో రూ.274కోట్లు, అంటే ఏటా రూ.68 కోట్లచొప్పున చెల్లించిందన్నారు.

**ప్రభుత్వ డబ్బుతో ఐప్యాక్ సోకులు:** తెరచాటున జరిగిన ఈ వ్యవహారం మొత్తం గమనిస్తే, ప్రభుత్వ సొమ్ముతో ఐప్యాక్ సోకులు అని చెప్పొచ్చన్నారు. ఐప్యాక్ సంస్థ అనేక రాష్ట్రా ల్లో రాజకీయపార్టీల కోసం డబ్బులు తీసుకుని పనిచే స్తోం దన్నారు. అలాగే ఏపీలో జగన్‌రెడ్డి సొంత పార్టీ వైకాపా కోసం క్షేత్రస్థాయి నుంచే పనిచేస్తోందని పేర్కొన్నారు. అలాంటి సంస్థకు ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో జగన్‌రెడ్డి అండ్ కో అప్పనంగా ప్రజల సొమ్ముని దోచిపెట్టా రని దుయ్యబట్టారు. వలంటీర్లపై పర్యవేక్షణ పేరుతో జిల్లాలవారీగా నియమించిన ఐప్యాక్ సిబ్బందికి ఈ విధంగా చెల్లింపులు చేశారన్నారు. ఈ నిదులుచెల్లించటం కోసం ప్రభుత్వం చెప్పిన మూడు షెల్ కంపెనీల్లో ఒక్కటే ప్రధానమైందని, రామ్ ఇన్‌ఫో అనే సంస్థ మొత్తం వ్యవహారాలు చక్కబెడుతుంటే,, ఉపాధి ఇన్‌ఫో టెక్, మాక్స్ డిటెక్టివ్ సర్వీసెస్ అనే రెండూ సంస్థలు డొల్ల కంపెనీలే అనానరు. ఐప్యాక్ సిబ్బందికి డిటెక్టివ్ సర్వీసెస్ సంస్థ అయిన మాక్స్ సంస్థకు సంబంధమేంటని ప్రశ్నించారు.. ఐప్యాక్ సిబ్బందిని వలంటీర్లపై పర్యవేక్షణ నిమిత్తం ప్రభుత్వం విడుదల చేసిన జీవోల్లో చాలా స్పష్టంగా ప్రభుత్వ వలంటీర్లపై పెత్తనాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పగిస్తున్నట్టు చెప్పారన్నారు. 2020 జూనర్ నుంచి ఇప్పటి వరకు మొత్తం ఆసంస్థ ఉద్యోగులని చెప్పబడుతున్న ఐప్యాక్ విభాగం ఉద్యోగులకు రూ.200 కోట్ల వరకు ప్రభుత్వమేచెల్లించిందన్నారు. ఈఏడాది చెల్లించాల్సింది కూడ కలిపితే మొత్తం రూ.274 కోట్లు అవు తుందన్నారు. ప్రభుత్వ వ్యవస్థ అయిన వలంటీర్ల పర్యవేక్షణ బాధ్యతను ప్రైవేటు సంస్థకు అప్పగించటం ముమ్మాటికీ చట్టవిరుద్ధమే అన్నారు. వాలంటీర్లపై పర్య వేక్షణకు , వారికి శిక్షణ ఇచ్చేందుకు , ప్రత్యేకంగా ఒక సం స్థను నియమిస్తున్నట్టు ఆ సంస్థ ఉద్యోగులు ఇకపై వలంటీర్లపై నిఘా ఉంచుతారని తెలియజేస్తూ 2021 జూలై 29న అజయ్‌జైన్ ఒక జీఓ ఇచ్చారన్నారు.ఆ జీవో ఇవ్వకముందే ప్రభుత్వం నోటిమాటగా రామ్‌ఇన్‌ఫో సంస్థ సేవలను వలంటీర్ల కోసం వినియోగించనున్నట్టు చెప్పిం దన్నారు. తాము ఆధారాలతో సహా ప్రజల ముందు ఉం చామన్నారు. రామ్ ఇన్‌ఫో సంస్థ సిబ్బందిగా చెప్పబ డుతున్న ఐప్యాక్ సిబ్బంది సేవలను వలంటీర్లపై పర్య వేక్షణ నిమిత్తం నియమిస్తూ జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికా రికంగా ఇచ్చిన జీవోలకు ముందే కొన్ని జిల్లాల్లో కలెక్టర్ల కొన్ని ఉత్తర్వులు ఇవ్వడం ఏంటన్నారు.

**రామ్‌ఇన్‌ఫో సిబ్బంది.. ఐప్యాక్ సిబ్బంది ఒక్కరే:** రామ్‌ఇన్‌ఫో సంస్థ సిబ్బందిగా చెప్పబడుతున్న సిబ్బందిలో ఎక్కువ మంది ఐప్యాక్ సంస్థలో పనిచేస్తున్నట్టు విజయ్‌కుమార్ తెలిపారు. వారిలోతూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ చెప్పిన దినేశ్ మోరే ఒకరని అన్నారు. వీళ్లంతా చాలా ఒక సంస్థలోఉంటూ మరోసంస్థలో పనిచేస్తున్నట్టు లింక్డ్ ఇన్ వెబ్‌సైట్ సమాచారం ద్వారా తెలిసిందన్నారు. దినేశ్ మోరే మాదిరే చైతన్య, ప్రవీణ్ లాంటి వారుకూడా ఉన్నార న్నారు. ప్రజల సొమ్ముని ఐప్యాక్ సంస్థకు దోచిపెట్టి, సదరు సంస్థ ద్వారా ఆయన,తనపార్టీ తన ప్రభుత్వం పొందిన లబ్ది ఏంటోజగన్‌రెడ్డి ప్రజలకు చెప్పాలనానరు. మూడు సంస్థలను ఎఫ్ఓఏగా చెప్పిన జగన్‌సర్కార్ వాటి సేవల వినియోగం కోసం నిబంధనల ప్రకారం టెండర్లు పిలిచిందా? అని ప్రశ్నించారు. టెండర్లు పిలిస్తే ఎల్1, ఎల్2,ఎల్3 ఎవరు అని నిలదీశారు. రూ.274 కోట్లచెల్లిం పులకు అసెంబ్లీ, కేబినెట్ అనుమతి ఉందా? అని ప్రశ్నిం చారు.రామ్‌ఇన్‌ఫో సిబ్బంది, ఐప్యాక్ సిబ్బంది ఒక్కటేనని ప్రభుత్వానికి తెలియదా?అని అన్నారు. ప్రభుత్వం జీఓ ఇవ్వకుండానే జిల్లా యంత్రాంగం రామ్‌ఇన్‌ఫో సిబ్బందికి ప్రభుత్వాధికారులు సహకరించాలని ఎలా ఆదేశాలిచ్చిందని నిలదీశారు. ప్రభుత్వ ఉద్యోగులు రామ్‌ఇన్‌ఫో సంస్థ సిబ్బందికి ఎలాంటి సమాచారం అందించారు? ఆ సమాచారం ఎటుపోతుంది? ఎవరి చేతుల్లోకి వెళ్లింది? ఆ సమాచారం మొత్తం ప్రైవేటుసర్వర్లలో ఉందా? లేక ప్రభు త్వ సర్వర్లలో ఉందా? ఈ ప్రశ్నలన్నింటిపై సిఎం తక్షణమే నోరువిప్పాలని టిడిపి డిమాండ్ చేస్తోందని అన్నారు. ఇపుడు ప్రజలకు చెప్పింది ప్రజల సొమ్ముతో ఐప్యాక్ సంస్థ చేసిన షోకుల గురించేనని,త్వరలో చెప్పబోయేది డిజిటల్ కార్పొరేషన్ సొమ్ములు,.వైకాపా సోషల్ మీడియా షోకుల వ్యవహారం ఉంటుందని విజయ్‌కుమార్ తెలిపారు.

# మాచర్ల టిడిపి నేత బ్రహ్మారెడ్డిపై హత్యాయత్నం కేసు దుర్మార్గం

### గొట్టిపాళ్ల ఘటన తరుణంలో తిరుపతిలో ఉంటే కేసు ఎలా పెడతారు

### టిడిపి నేతలపై కక్షసాధింపులే లక్ష్యంగా పాలన

### ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నిలదీత

**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం గొట్టిపాళ్లలో టిడిపి కార్యకర్తలపై వైకాపా కార్యకర్తలు దాడి ఘటనకు సంబంధించి టిడిపి ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిపై హత్యాయత్నం కింద అక్రమ కేసు నమోదు చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. గొట్టిపాళ్ల సంఘటన సమయంలో జూలకంటి బ్రహ్మారెడ్డి తిరుపతిలో ఉంటే ఆయనపై కేసు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో విధ్వంస, అరాచక పాలనకు అక్రమ కేసు నమోదే నిదర్శనమన్నారు. స్థానిక వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్బలంతోనే పోలీసులు ఈ అక్రమ కేసు నమోదుచేశారన్నారు. సెక్షన్ 307 కింద నమోదు చేసిన ఈ కేసులో బ్రహ్మారెడ్డి పేరు చేర్చటం ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపులో భాగమే అన్నారు. వైకాపా నాయకులపై నామమాత్రపు కేసులు పెట్టి బాధితులైన టిడిపి నేతలు,కార్యకర్తలపై హత్యాయత్నం కిందకేసు నమోదు చేయటం దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలో టిడిపినేతల పట్ల కక్షసాధింపులే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. పోలీసులు చట్ట ప్రకారం నడుచుకోవాలని, బ్రహ్మారెడ్డి, ఇతర టిడిపి కార్యకర్తలపై అక్రమంగా నమోదు చేసిన హత్యాయత్నం కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని,లేనిపక్షంలో ప్రజాపోరాటంతప్పదని ఆయన పేర్కొన్నారు.

## మాజీ మంత్రి ఆనంద్‌బాబు హౌస్ అరెస్టు

**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబును మంగళవారం గుంటూరులో హౌస్ అరెస్టు చేశారు. మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి అరెస్టు నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా ఆనంద్‌బాబు ఇంటి వద్ద పోలీసులు పహారా కాచారు. టిడిపి నేతలుఎవ్వరూ గుంటూరు సిటీలోని నగరంపాలెం పోలీసుస్టేషన్ వద్దకురాకుండా ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేశారు. నగరంపాలెం పోలీసుస్టేషన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు టిడిపి నేతలు కనపర్తి శ్రీనివాసరావు, వేమలపల్లి బుజ్జిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాజీ మంత్రి బండారును కలవటానికి వీరు స్టేషన్‌కు రాగానే పోలీసులు అడ్డుకున్నారు. స్టేషన్ పరిసర ప్రాంతాల్లోకి ఎవ్వరినీ రాకుండా పోలీసులు ఆంక్షలు విధించారు.

## వ్యవస్థలను మేనేజ్ చేస్తే చంద్రబాబు జైల్లో ఎందుకు?

### రాష్ట్ర టిడిపి ఎస్టీసెల్ అధ్యక్షుడు ధారునాయక్



ఎం. ధారునాయక్

**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీపై జగన్‌రెడ్డి, ఆయన పేటిఎం బ్యాచ్ విషంకక్కుతూ పచ్చిఅబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, నిన్న మొన్నటి వరకు చంద్రబాబునాయుడు వ్యవస్థలను మేనేజ్‌చేశారని దుష్ప్రచారం చేశారని ఎపి టిడిపి ఎస్టీవిభాగం అధ్యక్షుడు ఎం.ధారునాయక్ విమర్శించారు. పాలన చేతగాక జగన్‌రెడ్డి తీసుకున్న తప్పుడు నిర్ణయాలపై కోర్టులో ఎదురుదెబ్బ తగిలితే చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేశార న్నారు. మా నేత వ్యవస్థలను మేనేజ్ చేస్తే స్కిల్ కేసులో నేటికీ రిమాండ్ విధించి 25 రోజులైనా ఎందుకు జైల్లోనే ఉన్నారని అన్నారు. వైకాపా ప్రభుత్వం, సిఐడి స్కిల్‌కేసు క్వాష్ కాకూడదనే దురుద్ధేశ్యయంతో అబద్ధాలతో కోర్టులను అయోమయానికి గురిచేస్తున్నారని విమర్శించారు. మా అధినేతను 25 రోజులుగా అన్యాయంగా,అక్రమంగా జైలులో పెట్టటాన్ని సైతం జగన్‌రెడ్డి కోర్టును, న్యాయ వ్యవస్థను మేనేజ్ చేస్తున్నారని అనుకోవాలా?అనిఅన్నారు. స్కిల్ డెవల ప్మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకపోయినా,సిఐడి అధికారులు ఈ కేసును ఏదో ఒకరకంగా లాగి చంద్రబాబును ఎక్కువరోజులు జైల్లోనే ఉంచాలని దుర్మారపు ఆలోచన చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై అపారమైన నమ్మకం ఉన్న పార్టీ టిడిపి అనిఅన్నారు. జగన్‌రెడ్డి ఆడమన్నట్టు ఆడుతున్న అధికారులు రేపు చట్టంముందు దోషులుగానిలబడతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.



## బాబుతో మేము...తిరుపతిలో న్యాయవాదుల రిలేదీక్షలు

**తిరుపతి, అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందని, వైసిపి కుట్ర,కక్షతో టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపడం దారుణమని నిరసిస్తూ తిరుపతిలో న్యాయవాదులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. టిడిపికి చెందిన న్యాయవాదులు చేపట్టిన రిలేనిరాహారదీక్షకు టిడిపి నేతలు సంఘీభావం తెలిపారు. ఈ దీక్ష చంద్రబాబుకు న్యాయం జరిగే వరకు కొనసాగుతుందని న్యాయావాదులు తెలిపారు. జగన్ సర్కారు తీరు మార్చుకోవాలని, తప్పుడు కేసులతో ప్రతిపక్షాలను అణగదొక్కాలని చూడటం మంచిదికాదన్నారు.



## నరసాపురంలో దున్నపోతును ఊరేగించి నిరసన

**నరసాపురం అక్టోబర్ 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వాన్ని దున్నపోతుతో పోలుస్తూ ఈ ప్రభుత్వం దున్నపోతు మాదిరిగా పాలనవున్నదని ప్లకార్డులు తగిలించి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహనరావునాయుడు, వాతాడి ఉమామహేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ,కొల్లు పెద్దిరాజు, రేవు ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు. 23వ రోజు నిరవధిక రిలే నిరాహారదీక్ష సందర్భంగా పాల్గొన్నవారికి నిమ్మ రసం ఇచ్చి విరమింప చేసారు.

## పేదలకు మెరుగైన వైద్యమే ప్రభుత్వధ్యేయం

**నరసాపురం రూరల్ అక్టోబర్ 3 ప్రభాతవార్త :** నరసాపురం రూరల్ మండలం, నవరసపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు సరైన వైద్యం అందించేందుకు మరిన్ని సదుపాయాలతో ఆరోగ్య పథకాన్ని విస్తృత పరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటిసి బొక్కా రాధాకృష్ణ, దొంగ మురళి, తిరుమాని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు



## రైతునేస్తం పురస్కారానికి బంగారు ఝాన్సీ ఎంపిక

### విజయవాడలో ప్రదానం చేయనున్న పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**విశాఖపట్నం- ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ డాక్టర్ ఐ.వి.సుబ్బారావు రైతునేస్తం పురస్కారానికి యువకర్షక నేస్తం ఝాన్సీ బంగారు ఎంపికయ్యారు. రైతునేస్తం ఎడిటర్ యడ్లపల్లి వెంకటేశ్వరావు ఈ విషయాన్ని ప్రకటించారు. అక్టోబర్ 14వ తేదీన స్వర్ణభారత్ ట్రస్ట్, ఆత్కూరు, గన్నవరం, కృష్ణాజిల్లాలో ఈ పురస్కారాన్ని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చేతుల మీదుగా బంగారు ఝాన్సీ రాణి అందుకోనున్నారు. రైతు విభాగంలో 15మంది, శాస్త్రవేత్తల విభాగంలో 14 మంది విస్తరణ విభాగంలో 15 మందిని పురస్కార గ్రహీతలుగా రైతునేస్తం వారు ప్రకటించారు. గత ఎనిమిదేళ్లుగా నగరానికి చెందిన పలువురు ప్రముఖులందరూ మిద్దె తోటను సందర్శించి ప్రశంసించారు. అలాగే పలు పత్రికలు, జాతీయ, అంతర్జాతీయ న్యూస్ ఛానెల్స్‌లో కథనాలు కూడా వచ్చాయి. దీంతో అనేక మంది అమె నిర్వహిస్తున్న మిద్దె తోటను సందర్శించి ప్రోత్సహిస్తున్నారు. సేంద్రియ విధానంలో పండించే కూరగాయలు, పండ్లు ఆకుకూరలు, పువ్వులను చుట్టపక్కల వారికి అందరికీ అందించడంతో పాటు మిద్దె తోట పెంపకంపై శిక్షణ ఇస్తూ మరోవైపు పర్యావరణానికి అవసరమైన పచ్చని చెట్లు పెంచుతూ వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని అందరికి తెలియజేస్తున్నారామె. ఈ తరుణంలో బంగారు ఝాన్సీకి రైతునేస్తం పురస్కారం ప్రకటించడం పట్ల పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.

# చంద్రబాబు ఉదయించే సూర్యుడిలా తిరిగి వస్తారు


## మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడి



మంగళవారం విశాఖలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్ష చేస్తున్న గంటా శ్రీనివాసరావు తదితరులు

**విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసనగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 42వ వార్డులో రైల్వే న్యూకాలనీ వినాయకుని గుడి వద్ద ఆ వార్డుసీనియర్ నాయకులు, కార్పొరేటర్ అభ్యర్థి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కిరెడ్డి జగదీష్ వార్డు ప్రెసిడెంట్ కన్నం వెంకటరమణరావు సెక్రటరీ ముక్కి రామకృష్ణల అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గత కొద్దిరోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. దీనిలో భాగంగా మంగళవారం 42వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అక్రమంగా పెట్టిన కేసులు చేస్తున్న అరెస్టులు పెడుతున్న ఇబ్బందులు ప్రజలందరికీ తెలిసినవేనని ఎక్కడా అవినీతి అక్రమాలు చేయని చంద్రబాబునాయుడు పై జగన్ తాను అవినీతికి పాల్పడి 16నెలలు జైలు శిక్షఅనుభవించి బయటకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి అయ్యి కేవలం రాజకీయ కక్షతో దురద్ధేశంతో చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా జైలు పాలు చేశారని తప్ప ఇందులో ఎటువంటి ఈ కేసులో స్కిల్ డెవలప్మెంట్ కేసులు ఎటువంటి విషయం లేదు అన్నారు. సూర్యుడికి అప్పుడప్పుడు మేఘాలు కప్పి కనుమరుగైనట్లు చంద్రబాబు నాయుడుకి కూడా ఈ అక్రమ కేసుల వలన ఇప్పుడు తాత్కాలికంగా ఇబ్బంది పడొచ్చు గానీ మళ్లీ ఉదయించే సూర్యుడిలా చంద్రబాబునాయుడు తిరిగి వస్తారని మళ్లీ ముఖ్యమంత్రి అయి తీరుతారని అన్నారు. అనంతరం చంద్రబాబునాయుడు కి మద్దతుగా సంతకాలు చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు రాజా రమేష్, నియోజకవర్గం ఇన్చార్జ్ బాబు జనసేన నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మహిళా ప్రెసిడెంట్ తోట శ్రీదేవి పార్లమెంటరీ పార్టీ వాణిజ్య విభాగం కార్యదర్శి దువ్వి కాళీప్రసాద్ ఎన్టీఆర్ సేవా సంఘం సభ్యులు శ్రీకృష్ణ ఎమ్ ఎల్ ఎన్ రావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కుట్టా కార్తీక్, జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్టీ అదికార ప్రతినిధి సనపల వరప్రసాద్, జిల్లా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శులు బొడ్డేపల్లి లలిత, జాన్, మాజీ కార్పొరేటర్ పొలిమరశెట్టి శ్రీనివాసరవు నియోజకవర్గం బీసీ సెల్ ప్రెసిడెంట్ కోలా రామారావు, 14వ వార్డు ప్రసిడెంట్ గొంప ధర్మారావు, 24వ వార్డు ఐటీడీపీ గంటా శ్రీను, 26వ వార్డు ప్రెసిడెంట్ ముక్కా కిషోర్, 43వ వార్డు కాళ్ళ శ్రీనివాస్, 44వ వార్డు ప్రెసిడెంట్ కాళ్ళ గౌరీ శంకర్‌నాయుడు, మహిళా అధ్యక్షురాలు మల్ల లక్ష్మీ, సతీష్, 45వ వార్డు ప్రెసిడెంట్ భరణికాన రాజు, 46వ వార్డు ప్రెసిడెంట్ పుక్కల్ల పైడికొండ జోష్ యాదవ్, 47వ వార్డు ప్రెసిడెంట్ చెంగల శ్రీనను, సెక్రటరీ సత్యనారాయణరాజు, ఏడుకొండలు, నూకరాజు, 48వ వార్డు ప్రెసిడెంట్ గొర్లెఅప్పారావు, 42వ వార్డు కార్యకర్తలు, మహిళలు నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రమణ్యం స్వామికి విశేషాభిషేకాలు:చెంగల్వరాయునికి సేవలు



తిరుగుడుమల్లాం సుబ్రమణ్యం స్వామి ఆలయానికి సారె అందిస్తున్న ఎఇఓ ధనపాల్

**ఆధ్యాత్మిక చింతన వెల్లి విరిసిన వేళ :** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మ యత్వం పొందుతున్నారు.మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలం లో వెలసిన చెంగల్వారాయస్వామి,తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది,స్వామి వారికి షోడశాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసినో షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహిం చారు.వందలాది లీటర్లపాలు, పెరుగు,తేనే,విభూది, గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**కుమారస్వామి ఆలయాలకు పొటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వసున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టు కుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది

## తిరుగుడుమల్లం స్వామికి పట్టు వస్త్రాలు


**శ్రీకాళహస్తి,అక్టోబర్ 3 ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక నిలయంగా ప్రసిద్ది చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి చుట్టూపక్కల ఉన్న ఆలయాల్లో జరిగే ఉత్సవాలకు దేవస్థానం నుంచి సారె అందించే సత్ సంప్రదాయాన్ని ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రవేశ పెట్టారు.ఈ నేపథ్యంలో మంగళవారం తిరుపతి జిల్లా తిరుగుడుమల్లాంలో సుబ్రమణ్యం స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం కళ్యాణోత్సవం' సందర్భంగా పట్టు వస్త్రాలను అలయం నుంచి బహూకరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఎఇఓ ఏ.కే ధనపాల్,ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్,టెంపుల్ సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్,మునిరెడ్డి,హరిలు సారెను ఆలయం తరపున తీసుకెళ్ళి సుబ్రమణ్యం స్వామి ఆలయ చైర్మెన్‌కు అందించారు.

## కొనసాగుతున్న భక్తుల రద్దీ

### ఆరురోజులు ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు

**తిరుమల, అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసి మాసం...వరుసగా రానున్న శనివారం(పెరటాసి మూడవవారం),ఆదివారం తో భక్తుల రద్దీ తిరుమలకు పోటెత్తే అవకాశం ఉంది. ఈ కారణంగా తిరుమలకు వచ్చే సామాన్యభక్తులను దృష్టిలో ఉంచుకుని ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో జారీచేసే ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లను టిటిడి రద్దుచేసింది. ఈనెల 6,7,8,13,14,15 తేదీలలో ఈ టోకెన్లు జారీని నిలుపుదలచేస్తున్నట్లు టిటిడి తెలిపింది. ఇదిలా ఉండగా ఇప్పటికే తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా ఉంది. సామాన్యభక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి.

# టిటిడి విద్యుత్‌బస్సు చోరీ కేసులో నిందితుడు అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న అదనపు ఎస్‌పి విమలకుమారి

**తిరుమల, అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులను ఉచితంగా రవాణాచేసేందుకు టిటిడి విద్యుత్ ధర్మరథాలు(ఉచితబస్సు)లో పనిచేసే సిబ్బందితో నమ్మకంగా వ్యవహరిస్తూ ఉచిత బస్సులో తిరుగుతూ చివరకు ఆ విద్యుత్ ఉచిత బస్సునే నడుపుకెళ్ళిన నిందితుడిని తిరుమల పోలీసులు అరెస్టు చేశారు. దాదాపు వారం రోజుల వరకు మిస్టరీగా ఉన్న ఈ కేసులో నిందితుడు మహారాష్ట్ర నాందేడ్‌కు చెందినప్రస్తుతం హైద రాబాద్‌లో ఉంటున్న నిలావర్ విష్ణు(20)ను పట్టుకు న్నారు. విద్యుత్‌బస్సును తిరుమల నుండి గతనెల 24వతేదీ వేకువజామున తిరుమల టిటిడి గ్యారేజీ వద్ద నుండి చోరీ చేసుకెళ్ళాడు. విద్యుత్ ధర్మరథం బస్సుకు జిపిఎస్ విధానం ఉండటంతోబాటు విద్యుత్ లేకపోవడంతో తిరుపతి జిల్లా నాయుడుపేట సమీపంలో ఆగిపోయింది. ఈ బస్సును వదలిపెట్టి నిందితుడు పరారయ్యాడు. అప్పటికే టిటిడి అప్రమత్తమై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నాయుడుపేట వద్ద పోలీసులు బస్సును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడు నిలావర్ విష్ణును మంగళవారం అరెస్టుచేసినట్లు తిరుమల క్రైమ్ అదనపు ఎస్‌పి విమలకుమారి తెలిపారు. నిందితుడు చిన్న వయస్సు నుండే చిన్నచిన్న దొంగతనాలకు అలవాటు పడ్డాడని, 2015లో తల్లిని హత్యచేసి బెయిల్‌పై బయట తిరుగుతూ నేరాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. ఈ నేపథ్యంలో తిరుమలకు వచ్చి ఉచిత బస్సులో తిరుగు తూ చివరకు విద్యుత్ ధర్మరథాన్ని చోరీచేసుకెళ్ళడంతో తిరుమల క్రైమ్ పోలీసులు, 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి, క్రైమ్ సిఐ అమరనాథరెడ్డి చాకచక్యంగా నింది తుడుని పట్టు కోగలిగారని అదనపు ఎస్‌పి విమలకుమారి తెలిపారు.


వార్త

విశ్వగమనాన్ని ఎదిరించగల శక్తి ఒక్క ప్రేమకు మాత్రమే ఉంది

-అరవింద

# వైద్యానికే దక్కని చికిత్స

జనారోగ్యమే జాతి మహాభాగ్యం. ఆ ఆశయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని దేశ ప్రజలందరికి వైద్య సేవలు అందుబాట్లోకి తెస్తామని పాలకులు గత ఏడున్నర దశాబ్దాలకు పైగా చెబుతున్నా, లక్షలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్య వ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పవచ్చు. ఇన్నేళ్ల తరువాత కూడా భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి పైగా అత్యవసర మందులు అందుబాట్లో లేవని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చులు దాదాపు డెబ్భై శాతానికి పైగా మందుల కొనుగోళ్లకే ఖర్చవుతున్నాయి. మందుల్లో నాసికరం, నకిలీవి కూడా జనారోగ్యాన్ని పతనపు అంచుకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేలకు పైగా మందులు నమోదై వుంటే అంతకు రెట్టింపుస్థాయిలో మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. భారత్‌లో నకిలీ, నాసికరంమందుల వ్యాపారం యేటా పదిహేను వేల కోట్ల రూపాయలకు పైగా ఉండొచ్చని అంచనా. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులు మార్కెట్‌లోకి ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. పాలకులు తీసుకుంటున్న చర్యలేవీ వీటిని నిరోధించలేకపోతున్నాయి. ఈ నకిలీ వ్యాపారం ఇప్పటికిప్పుడు మొదలుకాకపోయినా ఏనాటినుంచో వున్నా రాను రాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల జరుగుతున్న అనర్థాలు అన్నీ ఇన్నీ కావు. గతంలో ఒకసారి ముంబైలోని ఒక హాస్పిటల్‌లో 'మానిటాల్' అనే మెదడు వ్యాపుకు వాడే మందులో కల్తీజరగడంతో ఏకంగా పధ్నాలుగు మంది మరణించారు. అప్పుడు పెద్దఎత్తున నిరసనలు,ఆందోళనలు పెల్లుబికాయి. ఆనాటి పాలకులు జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వ స్థాయి నుండి మొదలు దిగువస్థాయివరకు ఆరోగ్యఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను, అవినీతిని ఎత్తి చూపుతూ లెంటిన్ తననివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలోని ప్రతిపాదనలను, సిఫారసులను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పవచ్చు. ఈ నకిలీ మందుల వల్ల కలిగేదుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక మళ్లీమళ్లీ పరీక్షలమీద పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దీంతో రోగిఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా తీవ్ర భారం పడుతున్నది. అసలు వైద్య ఆరోగ్య విషయంలో ఒక నిర్దిష్టమైన విధానం, ప్రణాళిక లేకపోవడం వల్లనే ఈపరిస్థితులు దాపురిస్తున్నాయి. పాలకపెద్దలకు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్య విషయంలో సవతితల్లి ప్రేమ చూపెడుతున్నదనే విమర్శలు ఏనాటి నుంచో వున్నాయి. మాటలు ఎంత గొప్పగా చెబుతున్నా నిధులు కేటాయింపుల విషయంలో మాత్రం న్యాయం చేయలేకపోతున్నది. భారత్‌లో ఆరోగ్యసంరక్షణపై ప్రభుత్వవ్యయం స్థూల దేశీయోత్పత్తిలో(జిడిపి)కేవలం 1.3శాతమే. గ్రామాల్లో 14.1శాతం, పట్టణాల్లో 19.1శాతం ప్రజలకు మాత్రమే ఏదో ఒక ఆరోగ్య బీమా సదుపాయం వుందని జాతీయ సర్వే కార్యాలయం ఇటీవల ప్రకటించింది. ఇప్పటికీ ఆ సర్వే చెప్పిన లెక్కల ప్రకారం ప్రజలు తమ వైద్య ఖర్చులను దాదాపు అరవై మూడు శాతాన్ని సొంతంగానే భరిస్తున్నారు. అదే జపాన్‌లో 12.75 శాతం, న్యూజిలాండ్‌లో 12.91 శాతం, ఆస్ట్రేలియాలో 17.72 శాతం, అమెరికాలో అయితే కేవలం 10.1 శాతమేనని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. లండన్‌కు చెందిన బ్లూమ్‌బర్గ్ రూపొందించిన ప్రపంచ ఆరోగ్య సూచి 2019 ప్రకారం కొన్ని ఆగ్నేయాసియా దేశాలు భారత్ కంటే ఎంతో మెరుగ్గా ఉన్నాయి. 169 దేశాలలో భారత్ 120వ స్థానంలో ఉండగా శ్రీలంక66, బంగ్లాదేశ్91, నేపాల్ 110స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచ వ్యాధుల భారం (గ్లోబల్ డిసీజ్ బర్డన్) అధ్యయన నివేదికలో వెల్లడించిన విషయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అంతెందుకు, మొన్న కరోనా రక్కసి విజృంభణతరుణంలో భారత్ ఆరోగ్యవ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా లోపభూయిష్టంగా బలహీనంగా ఉందో బయటపడింది. అవసరం మేరకు మందులు, డాక్టర్ల సంగతి అటుంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేదనే విషయం కూడా వెలుగుచూసింది.. కనీసం రోగులకు వెంటిలేటర్లు, మాస్కులు లాంటి అత్యవసరాలు కూడా తీర్చలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. చివరకు సకాలంలో వెంటిలేటర్ల సౌకర్యం లేక ప్రాణవాయువు అందకప్రాణాలు కోల్పోయిన వారెందరో ఉన్నారు. అప్పుడే కాదు నేటికి కూడా దారిద్ర్యదిగువన వున్న కోట్లాది మంది బడుగువర్గాలు కుటుంబాలకు సరైన వైద్యం అందుబాట్లో లేదనే చెప్పవచ్చు. ముఖ్యంగా గ్రామాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. వచ్చీ రాని వైద్యంతో డాక్టర్లుగా చలామణి అవుతున్న కొందరు తోచిన మందులు ఇచ్చి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నారు. అర్హతలేని ఇలాంటి వైద్యులు చేసే చికిత్స ల్లో కొందరి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. మరొక పక్క ఊహించనివిధంగా రకరకాల వ్యాధులు విజృంభిస్తు న్నాయి. ప్రస్తుత సీజన్ డెంగ్యూ, చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలు ప్రజారోగ్యంపై దాడిచేస్తూనే ఉన్నాయి. ఇంకొకపక్క కేన్సర్, గుండె జబ్బులు, ఉదరకోశవ్యాధు ల్లాంటివి విజృంభణ కొనసాగుతూనే ఉంది. భవిష్యత్‌లో ప్రజారోగ్యంలో అత్యంత క్లిష్ట పరిస్థితులు ఏర్పడబోతు న్నట్లు వైద్యరంగ నిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గతానుభవాలతోనైనా పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాల్సిన తరుణమిది.



ఆత్మీయులకు దూరంగా ఉండటం మరణంకన్నా బాధాకరం.

విలియం కూపర్



బంగారం వల్లనే సోదరుల మధ్య అసహనం, కుటుంబాలలో వివాదాలు, స్నేహితుల మధ్య వేర్పాట్లు, దేశాల మధ్య యుద్ధాలు కలుగుతాయి.

అబ్రహాం లింకన్

## ప్రజావాక్కు



### వికలాంగుల విన్నపం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో రాష్ట్రంలోని 119 నియోజక వర్గాలలో ప్రతి నియోజకవర్గానికి 3వేల ఇండ్లను మంజూరు చేస్తుంది. అందులో 5 శాతం వికలాంగులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతి నియోజకవర్గంలో 150గృహలక్ష్మి వికలాంగుల దరఖాస్తు దారులు తప్పకుండా ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వికలాంగుల కుటుంబాలకు సదరం సర్టిఫికెట్ కలిగిన ప్రతి వికలాంగుల కుటుంబాలకు గృహలక్ష్మి దరఖాస్తులు పరిశీలించాలి. నిబంధనలు సవరించి వికలాంగులైన మహిళలతో పాటు పురుషులకు కూడా వికలాంగులకు న్యాయం చేయాలి. వికలాంగులకు సొంత ఇంటి కల నెలవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి మనవి.

- డాక్టర్. ఈదునూరి వెంకటేశ్వర్లు

### మార్కెట్ కమిటీలు

తెలంగాణ రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గం ఎన్నికల్లో కొన్ని సంవత్సరాలుగా జాప్యం జరుగుతుంది. దీనివల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. నిర్వహణ కష్టమవుతుంది. కావున వ్యవసాయ శాఖ ఖాళీగా ఉన్న మార్కెట్ కమిటీలను నియమించాలి. విద్యావంతులకు అవకాశం ఇవ్వాలి.

- రాపాక రవీందర్ జనగాం

### చిత్రపటాలు అందచేయాలి

స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలు, దేశ నాయకులు, గొప్ప కవులు, శాస్త్రవేత్తల చిత్రపటాలను రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సమగ్ర శిక్ష ద్వారా సరఫరా చేయాలి. పాఠశాలల్లో వివిధ కార్యక్రమాల నిర్వహణకు చిత్రపటాలు ఎంతగానో ఉపయోగపడతాయి. కొన్ని ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ సందర్భంలో చిత్రపటాలు పాఠశాలల్లో అందుబాటులో లేక ప్రధానోపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. గాంధీజీ, అంబేద్కర్, సర్వేపల్లిరాధాకృష్ణన్, శ్రీనివాస రామానుజన్ మొదలైన వారి చిత్రపటాలను ప్రతి తరగతి గదిలో వేలాడదీయాలి. వారి ఫోటోలను విద్యార్థులు ప్రతి రోజు చూస్తూ ఉండడం ద్వారా ఎంతో స్ఫూర్తి పొందు తారు. నేడు పాఠశాలలను అన్ని సౌకర్యాలతో ఎంతో అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం దేశ నాయకుల చిత్రపటాలు కూడా అందచేస్తే బాగుంటుంది.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు జిల్లా

### గణేష మండపాలు తొలగించాలి

రాష్ట్రంలో, గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనం గురువారం పూర్తయింది. నవరాత్రులు పూజలు చేసి నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయితే గణనాధుల కోసం వివిధ ఆకృతుల్లో మండపాలను రాష్ట్రంలో, జిహెచ్ఎంసిలో ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో వీధి వీధికి, గల్లిగల్లికి పెట్టిన మండపాల తొలగింపు ఇంకా మొదలుపెట్టలేదు. దాంతో ఆయా వీధుల్లో స్థానిక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వీధుల్లో తిరిగేకార్లు, ద్విచక్ర వాహనదారులు చుట్టూర తిరగాల్సి వస్తోంది. దాంతో దూరభారం పెరుగుతోంది. ఇలాంటివి దృష్టిలో పెట్టుకొని వాటిని వీలైనంత త్వరలో తొలగిస్తే బాగుంటుంది. అదేవిధంగా విద్యుత్ సరఫరా తీగల తొలిగింపును చేపట్టాలి. ఈ విషయంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల సాయం తీసుకుని డిస్ కనెక్షన్ చర్యలు చేపట్టాలి.

-తలారి గణేష్ యాదాద్రి జిల్లా

### ప్రకృతిని కాపాడుకుందాం

ఇటీవల లిబియాలో వరదల కారణంగా రెండు డ్యాములు ధ్వంసం కావడంతో వేలాది మంది వరదలో కొట్టుకునిపోయారు. ఇప్పటికీ 20వేల మంది ప్రజల జాడ తెలియడం లేదు. వేకువ జామున 3గంటల సమయంలో ఇండ్లలోకి ఒక్కసారిగా వరద నీరు రావడంతో నిద్రలోనే అనేకులు కొట్టుకునిపోయారు. ఇండ్లలో వరదవల్ల బురదలు వచ్చి చేరుకుంది. దీంతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం.మొరాకో దేశంలో భూకంపం వల్ల అనేకులు మరణించారు. వేలాదిమంది నిరాశ్రయులైయ్యారు. ఇదంతా ప్రకృతిమనపై చూపిస్తున్న వికృతంగా చెప్పవచ్చు. మనం ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుంది. అయితే స్వార్థ పరులుచెట్లను నరకడం, పరిశ్రమలుపెరగడం, ప్లాస్టిక్ వినియోగం పెరగడంవల్ల వాతావరణకాలుష్యం పెరుగుతున్నది. దీంతో పంచభూతాలు తమఅదుపుతప్పి, ప్రళయాన్ని సృష్టిస్తున్నాయి.

- ఎ.శోభారాణి, ఉప్పల్

### ప్రజాసమస్యల్ని పట్టించుకోండి..

తెలుగురాష్ట్రాల్లో రాజకీయాలు రోజుకో కొత్తమలుపులు తిరుగుతున్నాయి. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌లో మాజీముఖ్యమంత్రి అరెస్టుతో అక్కడి రాజకీయాలు మరింతగా వేడెక్కాయి. నిత్యం అధికారపార్టీలు, ప్రతిపక్షాలు విమర్శలు, ప్రతివిమర్శలతోనే అమూల్యమైన సమయాన్ని వృధా చేస్తున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు జరిగాయి. ఇందులో ప్రజల సమస్యలకు గురించి కాకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతోనే ఉన్న సమయాన్ని వృధా చేశారు.

- పప్పి, నంద్యాల

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కలవరపెడుతోన్న విద్యార్థుల ఆత్మహత్యలు!

విద్యార్థులు ఎదుర్కొనే వివిధసమస్యలకు వారు చేస్తోన్న చెడు స్నేహాలు కారణంకావచ్చు. అలానే కొంత మంది మంచి స్నేహితుల వలన ఆందోళన, ఒత్తిడి, నిస్పృహల నుండి ఉపశమనం లభించినా, స్నేహితుల విషయంలో జాగ్రత్త అవసరం. కుటుంబపరంగా, వారు చదువుకునే సంస్థలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై శిక్షణా కార్యక్రమాలు ఉండాలి. వారు వారి ప్రయోజనాలతో పాటు వారి స్నేహితుల ప్రయోజనాల కోసం పాటుపడేలా చెప్పాలి. ఆధ్యాత్మిక భావాలు, యోగా, మెడిటేషన్ లాంటి వాటిపై అవగాహన కల్పించాలి. వ్యక్తిత్వ వికాసానికి సమగ్ర విధానాన్ని ప్రతిబింబించాలి. క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. సామాజిక, ఆర్థిక సమస్యలపై అవగాహన కల్పించాలి. సైబర్ సెక్యూరిటీపై కచ్చితంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలి. సోషల్ మీడియా అవసరం మేరకు మాత్రమే ఉపయోగించాలి. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు, ఆల్కహాల్‌పై అవగాహన కల్పించాలి. సమాజంలో సాటివారిపై ప్రేమ, దయ లాంటి సంబంధాలను పెంపొందించేలా చెప్పాలి.

**నూతలపాటి రవికాంత్**

విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలను ఎదుర్కోవడానికి వారికి సరైన మార్గదర్శకత్వం, సలహాలు కచ్చితంగా అవసరం. భారతదేశంలో 25 సంవత్సరాలకంటే తక్కువ వయస్సు ఉన్నవారు మొత్తం జనాభాలో 53.7 శాతం ఉన్నారు. అయితే ఇటీవల చాలా ఆందోళన కలిగించే విషయం దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆత్మహత్యలు. ఈ ఏడాది 2023లో గడిచిన ఏడు నెలల్లో కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు 20 మంది ఆత్మహత్య చేసుకుని మరణించారని ప్రభుత్వం పేర్కొన్నది. ప్రభుత్వం దృష్టిలో ఇంకా నమోదు కాని మరణాలు ఎన్ని ఉన్నాయో ఆందోళన కలిగిస్తోన్న విషయం. ఎన్.సి.ఆర్.బి., ఎ.డి.ఎస్.ఐ. నివేదిక ప్రకారం భారతదేశంలో 1997 నుండి 2021 వరకు సుమారు 64,114 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వీళ్లం దరూ 30 సంవత్సరాలలోపు వాళ్లేనని తెలియజేస్తోంది. కేవలం 2021 సంవత్సరంలోనే దేశంలో 13,089 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవటం బాధాకరం. అంటే ప్రతిరోజూ 35 మందికి పైగా మరణించారని అర్థం. ఇందులో ప్రాథమిక స్థాయి 15.8శాతం, మధ్య స్థాయి 19.1శాతం, సెకండరీ స్థాయి 24.0శాతం, హయ్యర్ సెకండరీ స్థాయి 16.2శాతం, డిప్లొమా 1.2శాతం, గ్రాడ్యుయేట్ 4.6శాతం, ప్రొఫెషనల్ 0.3శాతం, నిరక్షరాస్యులు 11.0శాతం, అక్షరాస్యత/నిరక్షరాస్యత ధృవీకరించని వాళ్లు 7.8శాతంగా వున్నారు. ఎక్కువగా మహారాష్ట్రలో(1834), మధ్యప్రదేశ్‌లో(1308), తమిళనాడులో(1246), కర్ణాటకలో(855), ఒడిశా(834) రాష్ట్రాల్లో ప్రాణ నష్టం అధికంగా వున్నది. ఈ ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు శృంగార సంబంధాలు, ప్రేమ వైఫల్యాలు, చదువుకు మధ్యలో అంతరాయం, పరీక్షల్లో ఫెయిల్ కావడం. కార్పొరేట్ చదువుఒత్తిడి, ఒంటరితనం, మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, ప్రాణ స్నేహితుల మరణం, సైబర్ బెదిరింపులు, నేరాలు, కుటుంబ సభ్యుల సరైన మద్దతు లేకపోవడం, చెడు స్నేహాలు, డ్రగ్స్, ఆల్కహాల్, ఆర్థిక సమస్యలు వంటివి అనేక కారణాలు వున్నాయి. ఈ విచారకరమైన పరిస్థితులకు దారితీసిన ముఖ్య కారణం వీరికి సరైన సమయంలో 'కౌన్సెలింగ్', 'మార్గదర్శకత్వం' లేకపోవడమే.విద్యార్థులకు వారి దైనందిన జీవితంలో చాలా సమస్యలు ఎదురవుతుంటాయి. ఆ సమస్యలను ఎదుర్కోవటానికి వారికి మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్ చాలా అవసరం. ఎందుకంటే ఆ సమస్యలని వాళ్లు ఒంటరిగా ఎదుర్కోవడం కొన్ని సార్లు కష్టం. అందుకే సరైన మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్ తప్పనిసరిగా మొదట వారి కుటుంబాల నుండి ప్రారంభమవ్వాలి. అంతేకాకుండా కుటుంబ(పిల్లల) ఆ విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో ప్రముఖ పాత్ర పోషించాలి. వారిని ఇబ్బంది పెడుతున్న సమస్యలను పరిష్కరించడానికి వారికి ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని ఆ కుటుంబం విద్యార్థులకు అందించాలి. కానీ ఈ ఆధునిక జీవితం(హైటెక్ టెక్నాలజీ) సృష్టించిన ఒత్తిడి కారణంగా విద్యార్థులకు వారి కుటుంబాల నుండి కౌన్సెలింగ్ పొందడం చాలా కష్టంగా ఉన్నది. అంతేకాకుండా వారి తల్లిదండ్రులు కూడా వారి సామాజిక, కుటుంబ బంధంపై ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నారు. అసలు ఒక విధంగా చూస్తే విద్యార్థుల ఆత్మహత్యలకు వాళ్ల కుటుంబమే ప్రధాన కారణమని తెలుస్తుంది. అటువంటి సందర్భాలలో మంచి స్నేహితులు, విద్యా సంస్థలు తప్పనిసరిగా ఆ ఖాళీని పూరించాలి. విద్యార్థులకు అవసరమైన మానసిక సహాయం అందించాలి. విద్యార్థులు ఎదుర్కొనే వివిధసమస్యలకు వారు చేస్తోన్న చెడు స్నేహాలు కారణంకావచ్చు. అలానే కొంత మంది మంచి స్నేహితుల వలన ఆందోళన, ఒత్తిడి, నిస్పృహల నుండి ఉపశమనం లభించినా, స్నేహితుల విషయంలో జాగ్రత్త అవసరం. కుటుంబపరంగా, వారు చదువుకునే సంస్థలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై శిక్షణా కార్యక్రమాలు ఉండాలి. వారు వారి ప్రయోజనాలతో పాటు వారి స్నేహితుల ప్రయోజనాల కోసం పాటుపడేలా చెప్పాలి. ఆధ్యాత్మిక భావాలు, యోగా, మెడిటేషన్ లాంటి వాటిపై అవగాహన కల్పించాలి. వ్యక్తిత్వ వికాసానికి సమగ్ర విధానాన్ని ప్రతిబింబించాలి. క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. సామాజిక, ఆర్థిక సమస్యలపై అవగాహన కల్పించాలి. సైబర్ సెక్యూరిటీపై కచ్చితంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలి. సోషల్ మీడియా అవసరం మేరకు మాత్రమే ఉపయోగించాలి. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు, ఆల్కహాల్‌పై అవగాహన కల్పించాలి. సమాజంలో సాటివారిపై ప్రేమ, దయ లాంటి సంబంధాలను పెంపొందించేలా చెప్పాలి. అన్నిటికన్నా కుటుంబసభ్యుల పర్యవేక్షణ అన్ని విషయాలలో శ్రద్ధ వహించాలి. తద్వారా విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టవచ్చు. ఈ ఆత్మహత్యల నివారణకు అన్ని పాఠశాలలు/సంస్థలు వారి విద్యార్థుల మానసిక ఆరోగ్య సవాళ్ల గురించి ప్రతిరోజు వాళ్లకి ఒక పీరియడ్ 30 నిమిషాలు మానసిక ఆరోగ్య సలహాదారునితో విద్యార్థుల మానసిక క్షేమాన్ని బలపరచటానికి కౌన్సెలింగ్ ఇవ్వాలి. 45 నిమిషాలు క్రీడలకు ప్రోత్సహించాలి. కానీ చాలా పాఠశాలల్లో/సంస్థలలో ఎలాంటి కౌన్సెలింగ్ సర్వీస్, క్రీడలకు అవకాశం లేదు. కనీసం మానసిక ఆరోగ్య నిపుణులు పని చేసే సంస్థలతోనైనా దేశంలోని ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించి, తద్వారా వారు తమ విద్యార్థులకు సలహాదారులుగా పని చేసేలా అయినా చేయాలి. ఈ విధానం ప్రభుత్వ ఉపాధ్యాయులతో చేయించవచ్చు. కానీ ప్రైవేట్ సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు తక్కువ వేతనంతో ఉన్నారు. మరలా మానసిక ఆరోగ్య సలహాదారులుగా వ్యవహరించడం వల్ల వారికి అదనపు ఒత్తిడి చాలా ఎక్కువ కావచ్చు. కానీ ఇలాంటి ఆచరణల వలన విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని నింపవచ్చు. ఈ విచారకరమైన పరిస్థితి మారాలని, ఈ ఆత్మహత్యలను నిరోధించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ 2003వ సంవత్సరంలో ఐ.ఎ.ఎస్.పి.(ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్) ఏర్పాటు చేసి ప్రపంచ ఆత్మహత్యల నిరోధక దినోత్సవంగా ప్రతి సంవత్సరం సెప్టెంబరు 10న, అక్టోబరు 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఆయా ప్రభుత్వాలతో, ప్రజలతో కలిసి ఆత్మహత్యల నివారణకు అవగాహన కల్పిస్తూ ఆత్మహత్యకు ప్రత్యామ్నాయం వున్నదని ఆత్మవిశ్వాసం అనే వెలుగును నింపడమే లక్ష్యంగా ఈ సంస్థ పని చేస్తుంది. అంతేకాకుండా భారతప్రభుత్వం కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా మునుపెన్నడూ లేని విధంగా మెంటల్ హెల్త్ చట్టాన్ని 2017న పొందుపరిచి తద్వారా మానసికంగా బాధపడుతున్న వారికి మానసిక ఆరోగ్య సంరక్షణ సేవలను అందించేందుకు దోహదపడుతున్నారు. అంతేకాకుండా కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ ద్వారా ఆందోళన,ఒత్తిడి, నిరాశ,ఆత్మహత్య ఆలోచనలు తదితర మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న వ్యక్తులకు అండగా 'కిరణ్' అనే 24/7 పని చేసే హెల్ప్ లైన్ నంబర్ 1800-599-0019ను పొందుపరిచి అనేక సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ చొరవతో ఆత్మనిర్భర్ అభియాన్‌కింద 'మనోదర్పణ్' ప్రారంభించారు. దీని లక్ష్యం కోవిడ్ పరిణామాల తరువాత విద్యార్థులలో, కుటుంబసభ్యులలో, ఉపాధ్యాయులలో వారి మానసిక ఆరోగ్యం, శ్రేయస్సు కోసం మానసిక, సామాజిక సహాయాన్ని అందిస్తున్నారు. ఇంతేకాకుండా నవంబరు 21, 2022న జాతీయ ఆత్మహత్య నివారణ వ్యూహం (ఎస్.ఎస్.పి.ఎస్) ప్రకటించింది. ఈ పాలసీ దేశంలోనే మొట్టమొదటిసారిగా భారత ప్రజలు ఆత్మహత్య చేసుకోకుండా నిరోధించేందుకు దోహదపడుతుంది. దీనిలక్ష్యం 2020తో పోలిస్తే 2030 నాటికి ఆత్మహత్యల మరణాలను 10 శాతం తగ్గించడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తోంది. విద్యార్థుల, యువత భారాన్ని తగ్గించడానికి వారి సమస్యలను వారి కుటుంబ సభ్యులు శ్రద్ధగా విని సమిష్టిగా ఆలోచించడం ద్వారా వారి ఆందోళనలను, సమస్యలను పరిష్కరించవచ్చు. ఇకపై ఆత్మహత్యలు జరగకుండా నిరోధించడానికి వారికి సరైన కౌన్సెలింగ్ ఇవ్వవచ్చు. విద్యార్థులకి, ఉపాధ్యాయులు మానసిక శిక్షణ ఇవ్వడం, విద్యాసంస్థలకు కౌన్సెలర్లు లేదా సామాజిక కార్యకర్తలను నియమించడం, ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వ జాతీయ పాలసీలు ఉపయోగించుకోవడం, ఆత్మహత్యలను పరిష్కరించే విస్తృత కార్యక్రమాలను రూపొందించడం వలన ఆత్మహత్యల రేటును తగ్గించవచ్చు.

# ప్రమాదంలో పడుతున్న 'జంతుహక్కులు'

**రామ కిష్టయ్య సంగన భట్ల**

వాస్తవానికి మనిషికంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. అయితే భూమి ఆవిర్భవించిన తరువాతపుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగై పోతున్నాయి. ఇలా జంతువుల జాతులు అంతరించి పోకుండా, వాటిని పరిరక్షించడమే 'ప్రపంచ జంతు దినోత్సవం' ముఖ్యోద్దేశం. యేటా అక్టోబర్ 4న ఈ జంతు దినోత్సవాన్ని అంతర్జాతీయంగా నిర్వహిస్తున్నారు. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్స ప్రధాన లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకమవుతున్న నేపథ్యంలో వాటి సంరక్షణ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ప్రతీ యేటా అన్ని దేశాలు దీన్ని ప్రపంచ జంతు దినోత్సవంగా జరుపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వన్యప్రాణుల జిమ్మెర్మాన్ ప్రారంభించాడు. ఆయన మొదటి ప్రపంచ జంతు దినోత్సవాన్ని 24మార్చి 1925న జర్మనీలోని బెర్లిన్‌లోని స్పోర్ట్ ప్యాలెస్‌లో నిర్వహించాడు. దీనికి 5,000మందికిపైగా ప్రజలు హాజరయ్యారు. అనంతరం ఇది 1929లో అక్టోబరు4కు మార్చబడింది. ప్రారంభంలో అతను జర్మనీ, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ మరియు చెకోస్లోవేకియాలో మాత్రమే పాటించారు. చివరగా, మే 1931లో ఫ్లోరెన్స్ ఇటలీలో జరిగిన ఇంటర్నేషనల్ యానిమల్ ప్రొటెక్షన్ కాంగ్రెస్ సమావేశంలో, అక్టోబర్4 ప్రపంచ జంతు దినోత్సవాన్ని సార్వత్రికం చేయాలన్న ఆయన ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించి తీర్మానంగా ఆమోదించారు. హీనిచ్ జిమ్మెర్మాన్ చేసిన కార్యక్రమాల, ప్రచారం కారణంగా 1931, మే నెలలో ఇటలీలోని ఫ్లోరెన్స్ జరిగిన అంతర్జాతీయ జంతు రక్షణ సదస్సులో అక్టోబరు 4ను అంతర్జాతీయ జంతు దినోత్సవంగా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ప్రపంచ జంతు దినోత్సవం 2003 నుండి యునైటెడ్ కింగ్డమ్ ఆధారిత జంతు సంక్షేమ స్వచ్ఛంద సంస్థ నేచర్ వాచ్ ఫౌండేషన్ నేతృత్వంలోని మరియు స్పాన్సర్ చేసిన జంతు సంరక్షణ ఉద్యమాన్ని ఏకం చేసి ప్రపంచ కార్యక్రమంగా పెరుగుతోంది. జాతీయత, మతం, విశ్వాసం లేదా రాజకీయ భావజాలంతో సంబంధం లేకుండా అనేక దేశాలలో విస్తృతంగా అంగీకరించబడింది మరియు వివిధ రకాలుగా జరుపుకుంటారు. దినోత్సవం రోజున జంతు సంక్షేమ ప్రచా



నేడు ప్రపంచ జంతు దినోత్సవం

రంతో పాటుగా జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు యేటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్ల వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్ద ఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యంలోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటి సారిగా 1898లో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడులోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్యప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కుల సంఖ్య 102. ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈచట్టం ప్రకారం వన్యప్రాణుల వేట నిషేధం. ఈ చట్టం అమలులోకి వచ్చాక దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలో 441 వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు ఉండగా వీటిల్లో 28 టైగర్ జోన్స్ ఉన్నాయి. హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎంబి) పులుల మలం ద్వారా వాటిని లెక్కించే పద్ధతిని ఆవిష్కరించింది. 20వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు లక్ష పైచిలుకు పులులు ఉండేవి అని అంచనా. 2014 లెక్కల ప్రకారం ప్రపంచంలో 3891పులులుండగా, వాటిలో 2226 మనదేశంలోనే ఉన్నాయి. భారత్‌లో 2011 లెక్కల ప్రకారం 1706, 2014 ప్రకారం 2226 ఉండగా 2018 పులుల గణన ప్రకారం మన దేశంలో 2967 పులులున్నాయి. ప్రపంచంలో ఉన్న మొత్తం పులుల్లో 70శాతానికిపైగా మనదేశంలోనే ఉన్నాయి. గడిచిన కొన్నేళ్లలో ఒక్క మధ్యప్రదేశ్‌లోనే 19 పులులు మృత్యువాతపడ్డాయి. మహారాష్ట్రలో 9, ఉత్తరాఖండ్‌లో 9 మృత్యువాత పడ్డాయి. 2016లో దేశవ్యాప్తంగా 74పులులు మరణించినట్టులెక్కలు చెబుతున్నాయి. 2006పులులను స్మగ్లర్ల బారి నుండి కాపాడటానికి టైగర్ టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటుచేశారు. మనదేశంలో పశ్చిమకనుమలు, నల్లమలకొండలు, శేషాచలంకొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్య ప్రాంతం విభిన్న జంతు జీవజాలానికి నిలయంగా ఉన్నాయి.

# వసుదైక కుటుంబం అంటే గ్లోబలైజేషనా?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రపంచీకరణ అనగా ఒకే భూమి ఒకే కుటుంబము ఒకే భవిష్యత్తు విజన్ తో జి20 వేదికగా ఉండడాన్ని మన ప్రధాని మోడీ సగర్వంగా సంతోష పడ్డారన్నారు. అతిథులకు బంగారు పళ్లెంలో వడ్డించారు. సదస్సు నిర్వహణ కోసం బడ్జెట్ కేటాయింపు 900కోట్లు కాగా చేసిన ఖర్చు మాత్రం నాలుగు వేల కోట్లకుపైగా ఉంది. జి20 దేశాలలో మన దేశం విద్య వైద్య ఆరోగ్యం ఉపాధి రీత్యా 18వది. వాక్ ఫ్రీ ఫౌండేషన్ ప్రకారం జి20 దేశాలలో 27 మిలియన్ల ఆధునిక పేదరికాన్ని అనుభవిం చుచుండగా, అందులో భారతీయులు 11 మిలియన్ల మంది. మన దేశంలో 530 మిలియన్ కార్మికులు ఉండగా అందులో 430 మిలియన్‌ల మంది అసంఘటిత రంగంలో వివిధ రకాల దోపిడీకి గురవుతున్నారు. విదేశాలలో వలస కార్మికులుగా మన వారు 18 మిలియన్‌ల మంది ఉన్నారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం, ధరలు పెరుగుదల పొదుపు సగానికి పడిపోయి కొనుగోలు శక్తి తగ్గి అశేష ప్రజానీకం పేదరికంతో అల్లాడుతుంటే, పాలకులు మాత్రం బ్రిటన్‌ను మించి 5వ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతున్నామని సంతోషపడిపోతున్నారు. బ్రిటన్ తలసరి ఆదాయం 49,400 డాలర్లు కాగా, మన దేశం తలసరి ఆదాయం కేవలం 2500 డాలర్లు మాత్రమే. ఈ నేపథ్యాన్ని మరచి వసుధైన కుటుంబమని ప్రపంచమంతా ఒకటేనని పాలకులు ప్రపంచీకరణ వైపు పరుగులెత్తడం చూస్తుంటే ఆనాడు కాంగ్రెస్ వాళ్లు కూడా ఇదే విధంగా ఎల్‌పిజి విధానాన్ని ఇదే విధంగా 1991లో ప్రవేశపెట్టినారు. ఎల్‌పిజి అనగా లిబరలైజేషన్ ప్రైవేటైజేషన్ గ్లోబలైజేషన్. 1991లో భారత్ ప్రణాళికబద్ధమైన పారిశ్రామిక విధానాన్ని వదిలిపెట్టి ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థలన్నీ ఒకటేనని ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఒకటే కావున మన దేశానికంటూ ఒక రకమైన పారిశ్రామిక విధానం ఏంటి అని ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేశారు. అదే సమయంలో అటు అమెరికాలోగానీ, ఇటు చైనాలో గానీ ప్రభుత్వాలు ప్రభుత్వ రంగాన్ని విలాసవంతమైన రాయితీలు సౌకర్యాలతో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తుండడం మన పాలకులు ఆనాడు గమనించలేకపోయారు. 1980లో ఆర్థికవ్యవస్థల రీత్యా చైనా,ఇండియా ఒకేస్థాయిలో ఉండేవి. నేడు మన దేశ ఆర్థికవ్యవస్థ కన్నా చైనా ఆర్థికవ్యవస్థ 5 రెట్లు ఎక్కువగా ఉన్నది. దీనికి కారణం వారు పారిశ్రామికీకరణను ప్రభుత్వ రంగం ద్వారా ప్రోత్సహించడం. అందుకే నేడు చైనా పపంచ ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్‌గా ఉన్నది. స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటిసారిగా 1948లో పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వ పారిశ్రామికవేత్తగా, అధికారిగా నిరంతరం పారిశ్రామికవృద్ధి సాధించేందుకు ఉద్యోగ కల్పన చేసేందుకు మానవవనరులను సక్రమంగా వినియోగించుకొనుటకు మన దేశం ప్రపంచ మార్కెట్లో పెద్ద భాగస్వామిగా ఉండేందుకు పారిశ్రామికీకరణ జరగాలని 1948లో తీర్మానం ఉద్దేశం. 1951-61 మధ్యకాలంలో ఐదు ఐఐటిలను స్థాపించగా అవి వెనువెంటనే ప్రపంచస్థాయిలో ఉన్నతవిద్య ప్రమాణాలతో మేటిగా నిలిచాయి. 1961లో రెండు ఐఐఎం స్థాపించారు. 1951-61 మధ్యకాలంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి వాటి ద్వారా స్టీల్ ఫెర్టిలైజర్స్ మిషన్ టూల్స్, ఎలక్ట్రిక్ టూల్స్, డ్రగ్స్, పెట్రో కెమికల్స్ మొదలగు ఉత్పత్తులను గణనీయంగా పెంచుకోగలిగాము. ఫలితంగా ప్రైవేట్ రంగం కూడా ఫార్మా క్రిటికల్స్ ఐటి రంగాన్ని అభివృద్ధిపరిచాయి. అలా అలా ఎదిగిన భారత్ వ్యవ సాయ రంగంలో గానీ, పారిశ్రామిక రంగంలో గానీ ఐటి రంగంలో గానీ ప్రపంచ ఆర్థికవ్యవస్థలో తన స్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. 2014లో కేంద్ర ప్రభుత్వం స్వదేశీ పారిశ్రామికీకరణ జరగాలని, మాస్ ఉత్పత్తులు జరగాలని, ఉద్యోగకల్పన జరగాలని, నెలకు ఒక మిలియన్ యువతకు ఉద్యోగాలు కల్పించాలని స్వదేశంలోనే వస్తు ఉత్పత్తి జరగాలని పిలుపునివ్వడం జరిగింది. దేశం స్వయం సమృద్ధి సాధించాలన్న ఉద్యోగాలు కల్పించాలన్న జాతీయ ఆదాయాన్ని పెంచాలని దేశం పారిశ్రామికీకరణ త్వరితగతిగా జరగాలి. యువత ఎక్కువగా పారిశ్రామిక రంగంలో గానీ, సేవల రంగంలో గానీ పని చేయాలని కోరుకుంటున్నారు. అయితే మన యువతకు పరిశ్రమల సేవారంగాలతో జీవనోపాధి దొరక్క వ్యవసాయరంగంలోనే బతకవలసి వస్తున్నది దీనికి ప్రధాన కారణం. పారిశ్రామికీకరణ లేక ఉన్న పరిశ్రమలు కూడా ప్రైవేటుపరం చేయడం దేశంలో పెట్టుబడులు పెంచేందుకు ప్రభుత్వ మౌలికపరమైన రోడ్లు, రైల్వేలు, ఆయిల్ అండ్ గ్యాస్ శక్తి, టెలికం స్టేడియంలో తదితర వాటిని బాడుగకు విచ్చేయాలని ప్రభుత్వ పెద్దలు 1991 నుంచి ఆలోచిస్తున్నారు. వీటిని నిరర్థక ఆస్తులనే ముద్రవేసి ఈ ప్రభుత్వ ఆస్తులను అమ్మేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దేశాభివృద్ధికి తోడ్పడే అవస్థాపక సౌకర్యాలు అమ్మేయడం, లీజుకి ఇవ్వడం ప్రైవేట్ పరం చేయడం నేరం కాదా? ఇలాచేస్తే వచ్చే ఆదాయంతో ఆర్థిక వ్యవస్థను పునర్జీవనం చేయించడం అవుతుంది. అలాకాకుండాప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో 39వ అధికరణలో స్పష్టంగా పొందుపరిచారు. నేడు మరల ప్రపంచ సంపద కేంద్రీకృతం అయ్యేవిధంగా వరుదైవ కుటుంబమని ప్రపంచీకరణని ప్రపంచ నాయకులు జి20 సదస్సులో తీర్మానాలు చేస్తున్నారు.

# ఢిల్లీలోని 'న్యూస్‌క్లిక్' జర్నలిస్టుల ఇళ్లలో తనిఖీలు



## చైనా నుంచి అక్రమంగా నిధులు అందాయని ఆరోపణలు

## సీతారాం ఏచూరి నివాసంలోనూ సోదాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశ రాజధాని ఢిల్లీలో పలువురు జర్నలిస్టుల ఇళ్లల్లో ఢిల్లీ పోలీసులు తనిఖీలు నిర్వహించడం కలకలం రేపుతోంది. ప్రముఖ మీడియా పోర్టల్ 'న్యూస్ క్లిక్'కు సంబంధించిన జర్నలిస్టులు, ఉద్యోగుల నివాసాల్లో మంగళవారం ఉదయం నుంచి ఢిల్లీ పోలీసు ప్రత్యేక విభాగం సోదాలు చేపట్టింది. ఏకకాలంలో ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్‌లోని 100 చోట్ల ఆకస్మిక దాడులు నిర్వహిస్తోంది. న్యూస్‌క్లిక్ సంస్థకు చైనా నుంచి అక్రమంగా నిధులు అందాయన్న ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు జరుపుతోంది.
ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు జప్తు కాగా, ఈ తనిఖీల్లో జర్నలిస్టులు, ఉద్యోగులకు సంబంధించిన ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లుసహా ఎలక్ట్రానిక్స్ సాక్ష్యాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ అయిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అందించిన సమాచారం ఆధారంగా ఢిల్లీ పోలీసులు ఈ సోదాలు నిర్వహిస్తున్నారు. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థసహా కొంతమంది జర్నలిస్టులను లోధీ రోడ్‌లోని స్పెషల్ సెల్ కార్యాలయానికి తీసుకవచ్చి విచారిస్తున్నారు. అయితే ఇప్పటి వరకూ దీనికి సంబంధించి ఎవరినీ అరెస్టు చేయలేదని అధికారులు తెలిపారు.
**భారీగా విదేశీ నిధులు:** ఇక న్యూస్‌క్లిక్ సంస్థ మూడేళ్ల స్వల్ప వ్యవధిలోనే రూ. 38.05 కోట్ల విదేశీ నిధులను మోసగించినట్లు ఇడి దర్యాప్తులో వెల్లడించింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డిఐ) ద్వారా రూ. 9.59 కోట్లు, సేవల ఎగుమతి ద్వారా రూ. 28.46 కోట్లు విదేశీ రెమిటెన్స్ వచ్చినట్లు గుర్తించినట్లు తేటతెల్లమైంది. అలా వచ్చిన నిధులను గౌతమ్ నవ్లాఖా, హక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్ సహా పలువురు వివాదాస్పద జర్నలిస్టులకు పంపిణీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సొమ్మును దేశ వ్యతిరేక కార్యకలాపాలకు వినియోగిస్తున్నట్లు ఇడి ఆరోపించింది.
**సీతారాం ఏచూరి నివాసంలోనూ సోదాలు:** న్యూస్‌క్లిక్‌కు సంబంధించి సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అధికారిక నివాసంలోనూ ఢిల్లీ పోలీసులు సోదాలు నిర్వహించారు. సిపిఎం ఉద్యోగి శ్రీనారాయణ్ ఇంటిపై కూడా తనిఖీలు చేపట్టింది. కాగా, నారాయణ్ కొడుకు న్యూస్‌క్లిక్‌లో పనిచేస్తున్నాడు. అయితే సిపిఎం అధికార నివాసాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పేరిట కేటాయించారు. తన నివాసంలో జరిగిన దాడులపై ఏచూరి స్పందించారు.
**మీడియా నోరు నొక్కేందుకే:** పోలీసులు తన నివాసానికి వచ్చారని, అక్కడ తనతోపాటు నివసిస్తున్న సహచరుడి కుమారుడు న్యూస్‌క్లిక్‌లో పనిచేస్తున్నాడని తెలిపారు. అతడిని విచారించేందుకు పోలీసులు వచ్చినట్లు చెప్పారు. అతని ల్యాప్‌టాప్, ఫోన్‌ను తీసుకున్నారని అయితే పోలీసులు ఏ కేసులో ఈ దర్యాప్తు చేస్తున్నారో తకు తెలియదని ఏచూరి పేర్కొన్నారు. ఒకవేళ ఇది మీడియా నోరు నొక్కేందుకు జరుగుతున్న ప్రయత్నమైతే..దీని వెనకున్న కారణాన్ని దేశమంతా తెలుసుకోవాలని ఆయన అన్నారు.
**తప్పు చేస్తే దర్యాప్తు చేస్తారు : కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్:** ఢిల్లీ పోలీసుల సోదాలపైన కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ స్పందిస్తూ.. దీనిని సమర్థించాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైనా ఏదైనా తప్పు చేస్తే దర్యాప్తు సంస్థలు నిర్ణీత మార్గదర్శకాల ప్రకారం విచారించే స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. మరోవైపు న్యూస్‌క్లిక్‌తో సంబంధం ఉన్న జర్నలిస్టులు, ఉద్యోగల నివాసాలపై దాడులు చేపట్టడంపై ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.
**చైనా నుంచి నిధులు:** న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందుతున్నట్లుగా ఇటీవల ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. గతంలోనూ ఈ మీడియా సంస్థకు చెందిన కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు జరిపింది. ఈ క్రమంలో న్యూస్‌క్లిక్ సంస్థకు చెందిన కొంతమంది ఉద్యోగులు చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు అనుమానిస్తూ.. చట్టవ్యతిరేక కార్యకలాపాల విచారణ చట్టం (ఉపా) కింద సదరు సంస్థపై ఆగస్టు 17న కేసు నమోదైంది. దీని ఆధారంగానే పోలీసులు తనిఖీలు చేస్తున్నారు.
కాగా, చైనా అనుకూల ప్రచారాన్ని వ్యాప్తి చేయడానికి అమెరికన్ బిలియనీర్ నెవిల్లే రాయ్ సింఘమ్ నుంచి నిధులను పొందిన గ్లోబల్ నెట్‌వర్క్‌లో ఈ సంస్థ కూడా భాగమని న్యూయార్క్ టైమ్స్ గతంలో పేర్కొంది. ఈ ఆరోపణలు న్యూస్‌క్లిక్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న పరిశోధనలు, చర్యలకు మరింత ఊతమిచ్చాయి.


# హిందువులను విభజించేందుకే కాంగ్రెస్ కులగణన జపం

## ప్రధాని నరేంద్ర మోడీ విమర్శలు



**చత్తీస్‌గఢ్, అక్టోబరు 3:** ఎక్కువ మంది జనాభా ఉన్న వారికి ఎక్కువ హక్కులుండాలని, దేశవ్యాప్తంగా కులగణన జరపాలని కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ చేస్తున్న డిమాండ్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విరుచుకుపడ్డారు. హిందువులను విభజించడం ద్వారా దేశాన్ని ధ్వంసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని తప్పుపట్టారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా జగదల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కొత్త పలవి అందుకుందన్నారు. జనాభాల్లో ఎక్కువ శాతం ఉన్న వారికి ఎక్కువ హక్కులుండాలంటూ కాంగ్రెస్ నేతలు కొత్త ట్యూన్ అందుకున్నారు. దేశంలో పేదల జనాభానే ఎక్కువని నేను చెప్పదలచుకున్నాను. దేశంలో ఎక్కువ జనాభా ఎవరైనా ఉన్నారంటే వాళ్లు పేదలే. వాళ్ల సంక్షేమమే నా లక్ష్యం అని మోడీ అన్నారు. దేశ వనరుల్లో తొలి హక్కు మైనారిటీలకేనని, అందులో ముస్లింలకే తొలి రైట్ అని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనేవారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రాతిపదికగానే హక్కులు, వాటాలు అంటోందని ఆయన తెలిపారు. ఆ ప్రకారం మైనారిటీల హక్కులను ఊడలాక్కోవాలని కాంగ్రెస్ కోరుకుంటోందా? జనాభా ఆధారంగానే హక్కులు నిర్ణయించాల్సి వస్తే అన్ని హక్కుల కోసం అత్యధిక జనాభా కలిగిన హిందువులు ముందుకొస్తారా? అని మోడీ ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీని కాంగ్రెస్ వ్యక్తులు నడపడంలేదని, సీనియర్ నేతలు మిన్నకుంటున్నారని, ఇదేమిటలని ప్రశ్నించడంలేదని, కనీసం మాట్లాడే ధైర్యం కూడా చేయడం లేదని అన్నారు. కాంగ్రెస్ ఇప్పుడు ఔట్‌సోర్సింగ్ బాట పట్టిందని విమర్శించారు.

# రామసేతు వద్ద గోడ నిర్మించాలని పిల్



**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** రామసేతును జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించడంతోపాటు ఆ ప్రాంతంలో గోడ నిర్మించాలని కోరుతూ సుప్రీం కోర్టులో సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలయింది. తాజాగా దీనిని పరిశీలించిన సుప్రీం ధర్మాసనం విచారించేందుకు నిరాకరించింది. ఇవి కేవలం పాలనాపరమైన అంశాలని పేర్కొన్న సుప్రీం ధర్మాసనం పిటిషన్‌ను తోసిపుచ్చింది. రామసేతు ప్రాంతంలో గోడ నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరుతూ హిందూ పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు అశోక్ పాండే సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఇప్పటికే బిజెపి నేత సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన పిల్ పెండింగ్‌లో ఉందని గుర్తుచేసిన ఆయన ఆ పిటిషన్‌తో దీన్ని కూడా జతచేయాలని కోరారు. తాజా పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాన్షు దులియా ధర్మాసనం పరిశీలించింది. గోడ నిర్మించాలని కోర్టు ఎలా ఆదేశిస్తుంది. ఇది పాలనాపరమైన వ్యవహారం. దీన్ని మేమెందుకు చూడాలి అని పేర్కొంది. అంతేకాకుండా జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించాలని దాఖలైన పిల్‌తో దీన్ని జతచేయాలని పిటిషనర్ కోరినప్పటికీ, అందుకు కూడా సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. రామసేతును జాతీయ వారసత్వ స్మారక చిహ్నంగా ప్రకటించేలా మార్గదర్శకాలు జారీ చేయాలని కోరుతూ కేంద్ర మాజీ మంత్రి సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో గతంలోనే ఓ పిల్ దాఖలు చేశారు. స్మారక చిహ్నమా? కాదా అనే విషయాన్ని తేల్చకుండా కేంద్రం ఏళ్లతరబడి నాన్చుతోందని తన పిటిషన్‌లో ఆక్షేపించారు. గతేడాది నవంబరులో దీన్ని పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లి, జస్టిస్ జేబీ పార్ధీవాలాల ధర్మాసనం దీనిపై కేంద్ర ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఇక అడమ్స్ బ్రిడ్జ్‌గా పిలిచే ఈ రామసేతుకు సంబంధించి అనేక అంశాలపై చాలా కాలంగా వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే.

# షార్ ఆధ్వర్యంలో నేటి నుంచి ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు

## - ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో ప్రారంభోత్సవం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 3 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) శాస్త్రవేత్తల ఆధ్వర్యాన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు 2023 బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. శ్రీహరికోటతో పాటు వివిధ దక్షిణాది రాష్ట్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం స్థానిక ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభించనున్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం మొబైల్ వాహనంలో అంతరిక్ష ప్రగతిని తెలియజేసే ప్రదర్శనలు మొదలు కానున్నాయి. గురువారం కూడా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. అనంతరం శ్రీహరికోటలో వివిధ పాఠశాలల విద్యార్థుల కోసం వివిధ ప్రాంతాలను వీక్షించే అవకాశం కల్పిస్తున్నారు. శుక్రవారం ఈ సందర్భంగా షార్‌లో ఎక్కువమంది వస్తారని అంచనా వేస్తున్నారు. అనంతరం తిరుపతి జిల్లా చింతవరంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు జరపనున్నారు. తిరుపతిలోని శ్రీగోవిందరాజులు హైస్కూలులో, సూళ్లూరుపేటలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో, డిఓఎస్ కాలనీలో, వరదయ్యపాలెం జిల్లా పరిషత్ హైస్కూలు వద్ద కూడా పలు స్పేస్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 9న మళ్లీ శ్రీహరికోటలోని వివిధ అంతరిక్ష పరిశోధన ప్రదేశాలను పాఠశాల విద్యార్థులు నేరుగా చూసే సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ నెల 10న షార్‌లోని ఆర్‌హెచ్ 200 మినీ రాకెట్ ప్రయోగం విద్యార్థుల సమక్షంలో జరపనున్నారు. 500 మంది హైస్కూలు విద్యార్థులకు తిరుపతి, నెల్లూరు జిల్లాల నుంచి ఈ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ నెల 10న ముగింపు ఉత్సవాలు, విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం కూడా షార్‌లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా సూళ్లూరుపేట, పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి ఈ బహుమతులు అందజేస్తారు. ఈ సారి అంతరిక్షంలో భారత కీర్తిపతాకను చంద్రయాన్-3 రెపరెపలాడించిన కారణంగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలకు విశేష ప్రాధాన్యత ఏర్పడింది.



# దేశంలో కరోనా తాజా కేసులు -42

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 42 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,916కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,458మంది కోలుకోగా 426మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,032కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,632కి చేరగా, 80,22,933మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,311కి చేరింది. అందులో 68,35,249మంది కోలుకున్నారు. 72,043 మరణించారు.

# 14న అమెరికాలో భారీ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



**వాషింగ్టన్, అక్టోబరు 3:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అమెరికా నిర్మించి ఆవిష్కరణకు సిద్ధం చేశారు. ఆయన సిద్ధాంతాలు ప్రతిబింబించేలా 19 అడుగుల విగ్రహాన్ని రూపొందించారు. మేరీల్యాండ్‌లోని అకోకీక్ నగరంలో 13 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో భాగంగా ఈ విగ్రహాన్ని నిర్మించారు. ఈ స్మారక చిహ్నం అంబేద్కర్ బోధనలు, సిద్ధాంతాలను వ్యాప్తి చేసే ఉద్దేశంతో దీన్ని ఏర్పాటుచేశారు. అంతేకాకుండా సమానత్వం, మానవ హక్కులకు చిహ్నంగా దీన్ని చూస్తున్నట్లు ఎఐసి వివరించింది. స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీగా నామకరణం చేసిన ఈ విగ్రహాన్ని అక్టోబరు 14న ఆవిష్కరించనున్నారు.
ఈ కార్యక్రమానికి అమెరికాతో పాటు ప్రపంచ ప్రతినిధులు హాజరుకానున్నట్లు ఎఐసి తెలిపింది. ప్రముఖ విగ్రహ రూపశిల్పి రామ్ సుతార్ రూపొందించారు. గతంలో ఆయన గుజరాత్‌లోని సర్దార్ పటేల్ విగ్రహాన్ని కూడా డిజైన్ చేశారు.



సిద్దిపేట - సికిందరాబాద్ మార్గంలో మంగళవారం రైలు సర్వీసును ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించిన దృశ్యం

# నేటి నుంచి దసరా పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 3 ప్రభాతవార్త** రానున్న దసరా, దీపావళి, ఛార్ పండుగల సీజన్‌ను పురస్కరించుకుని, ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 04 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రాగ్జువల్‌కు నెంబర్ 07007 తొలి సర్వీసు బయల్దేరుతుండగా, ఈ నెల 06 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి శుక్రవారం రాగ్జువల్ నుంచి సికింద్రాబాద్‌కు నెం.07008 ఎక్స్‌ప్రెస్ బయల్దేరుతుంది. అలాగే ఈనెల 04 నుంచి, నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం ఖాజీ పేట నుంచి దాదర్‌కు బయల్దేరే నెంబర్ 07195 ఎక్స్ ప్రెస్, ఈ నెల 05 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి గురువారం దాదర్ నుంచి ఖాజీపేటకు బయల్దేరే నెంబర్ 07196 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 05 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శనివారం ఖాజీపేట నుంచి దాదర్‌కు బయల్దేరే మరో రైలు సర్వీసు నెంబర్ 07197 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 08 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం దాదర్ నుంచి ఖాజీ పేట బయల్దేరే నెంబర్ 07198 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 07 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి రాగ్జువల్‌కు బయల్దేరే నెంబర్ 07051 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 10 నుంచి నవంబర్ 28 వరకు ప్రతి మంగళవారం రాగ్జువల్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07052 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 07 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శనివారం సికింద్రాబాద్ నుంచి దాణాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07419 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 09 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారం దాణాపూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07420 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 11 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రామనాధాపురంకు బయల్దేరే నెంబర్ 07695 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 13 నుంచి నవంబర్ 24 వరకు ప్రతి శుక్రవారం మామనాధాపురంకు బయల్దేరే నెం.07696 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సాయినగర్ షిర్డీకు బయల్దేరే నెంబర్ 07637 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 16 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారం సాయినగర్ షిర్డీ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07638 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 16 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారం కాచిగూడ నుంచి మధురైకు బయల్దేరే నెంబర్ 07191 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి బుధవారం మధురై నుంచి కాచిగూడకు బయల్దేరే నెం.07192 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 13 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శుక్రవారం నాందేడ్ నుంచి ఈరోడ్‌కు బయల్దేరే నెంబర్ 07189 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 15 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం ఈ రోడ్ నుంచి నాందేడ్‌కు బయల్దేరే నెంబర్ 07190 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 13 నుంచి నవంబర్ 24 వరకు ప్రతి శుక్రవారం కాచిగూడ నుంచి నాగర్ కోయిల్‌కు బయల్దేరే నెంబర్ 07435 ఎక్స్‌ప్రెస్, ఈ నెల 15 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి ఆదివారం నాగర్ కోయిల్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07436 పండుగ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు వెల్లడించాయి.



# ప్రభుత్వం సిఐడిని బెదిరించి చంద్రబాబు అరెస్టుతో పగ, ప్రతీకారం చూపిస్తోంది

## - టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



**అమరావతి, అక్టోబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్షనేత చంద్రబాబును అరెస్టు చేయించి ఆయనపై తనకున్న పగ, ప్రతీకారం, ఈర్ష్య, ద్వేషం, అసూయను జగన్‌రెడ్డి చూపించుకున్నారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. వైకాపా సోషల్ మీడియాలో యువతీ యువకుడి మధ్య జరిగే ఫోన్ సంభాషణలకు సంబంధించిన ఆడియో ఒకటి ప్రచారంలోకి వచ్చిందని అందంతా అభూత కల్పనే అని అన్నారు. మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో రామయ్యమీడియాతోఈ విషయాలను ప్రస్తావించారు.. గత 25 రోజులుగా తమ అధినేత చంద్రబాబును రాజమహేంద్రవరం జైల్లో ఉంచటం చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.. తెదేపా అధినేత తప్పుచేశారు అనటానికి ఈ ప్రభుత్వం వద్దగానీ, సిఐడి వద్దగానీ ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేవని, అయినా కూడా ఆయన తప్పుచేశారని ప్రజల్ని నమ్మించటానికి జగన్‌రెడ్డి అనుచులు, ముఖ్యంగా ఆయన పార్టీకి చెందిన సజ్జల భార్గవనరెడ్డి నేతృత్వంలో పనిచేసే వైకాపా సోషల్‌మీడియా ,ఐప్యాక్ సహకారంతోతప్పుడు సాక్ష్యాలు సృష్టికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. వైకాపా సోషల్‌మీడియాలో యువతీయువకుడి మధ్య జరిగే ఫోన్ సంభాషణలకు సంబంధించి అందులో సదరు యువతీ, యువకుల మాట్లాడుకుంటున్నట్టు చిత్రీకరించిన వైకాపా సోషల్‌మీడియా చంద్రబాబు తప్పుచేశాడు.. అనేలా వారి సంభాషణలను తయారు చేసిందన్నారు. యువతకు చంద్రబాబు అన్యాయం చేశారన్నట్టు, వైకాపా సోషల్‌మీడియానే అభూతకల్పనలతో ఒక ఆడియోను సృష్టించి సోషల్ మీడియాలో దాన్ని నిస్సిగ్గుగా వైరల్ చేస్తున్నారని అన్నారు. అవతలివారిని ఇబ్బంది పెట్టటమే తమ లక్ష్యమన్నట్టుగా సైబర్ నేరానికి పాల్పడి, మరీ జగన్‌రెడ్డి , ఆయన పార్టీకి చెందిన సోషల్‌మీడియా ఆయన పరివారం పథకం ప్రకారం ఒక విషప్రచారాన్ని జనంలోకి చొప్పించే యత్నం చేస్తున్నారన్నారు.. నిరుద్యోగుల్లాగా ఇద్దరిని నియమించి, వారు మాట్లాడుకున్నట్టుగా సంభాషణలను రికార్డుచేసి, చంద్రబాబు రూ.371 కోట్లు కొట్టేసినట్టు. యువతలో ఒక అభద్రతా భావం సృష్టించటం ఎంత దుర్మార్గం అని నిలదీశారు.. వైకాపా సోషల్‌మీడియా నిర్వాహకుడు భార్గవరెడ్డి పాల్పడిన ఈ చర్య రెండు పార్టీల మధ్య వైషమ్యాలు రాజేయటం కాదా? అని అనాననరు. రెండు వర్గాలు, రెండుల కులాల మధ్య విద్వేషాలు పెంచటం కాదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు తప్పుచేసే వ్యక్తి కాదని, ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు, దీక్షలు చేపడుతున్న సంగతి తెలిసిందే అన్నారు.

# కేరళను ముంచెత్తిన భారీ వర్షాలు

## విద్యాసంస్థలు మూసివేత, అలర్ట్ జారీ చేసిన ఐఎండి

**తిరువనంతపురం, అక్టోబరు 3:** రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. గత నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వరద పోటెత్తింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు భారీ వర్షం నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వ యంత్రాంగం వరద ప్రభావిత ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలను మూసివేసింది. కొట్టాయం, వైకోమ్, చంగనస్సేరి, అలప్పుజాలోని చేర్యాల, చెంగన్నూర్‌సహా పలు ప్రాంతాల్లో విద్యాసంస్థలకు జిల్లా యంత్రాంగం సెలవు ప్రకటించింది. ఆయా ప్రాంతాల్లో వరదల కారణంగా 17 సహాయక బృందాలను ఏర్పాటు చేశారు. వాటిల్లో సుమారు 246 మంది వరద బాధితులు ఆశ్రయం పొందుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా కేరళలోని తిరువనంతపురం, కొల్లాం, పతనంతిట్ట, అలప్పుజా, కొట్టాయంజిల్లాల్లో ఈ రోజు ఒకటి రెండు చోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనావేసింది. ఈ మేరకు నాలుగుజిల్లాలకు అలర్ట్ ప్రకటించింది. తిరువనంతపురం, కొల్లాం, పతనంతిట్ట, అలప్పుజ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా హై రేంజ్‌లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ కోరింది.



# ఉత్తరాదిని వణికించిన భారీ భూకంపం

## ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన జనం

**న్యూఢిల్లీ, అక్టోబరు3:** ఉత్తరాది రాష్ట్రాలను భారీ భూకంపం వణికించింది. మంగళవారం మధ్యాహ్నం దేశ రాజధాని ఢిల్లీ, ఎన్సీఆర్ సహా పంజాబ్, యూపి, హర్యానా, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల్లో భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. పొరుగున ఉన్న నేపాల్‌లో భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో దాదాపు నిమిషం పాటు భూమి కంపించింది. భూప్రకంపనల ధాటికి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల్లో నుంచి ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు.

# భూమివైపు గంటకు 30వేల కి.మీ. వేగంతో దూసుకొస్తున్న భారీ గ్రహశకలం!



**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** అంతరిక్షంలో లక్ష్యం లేకుండా విశాలమైన భారీ గ్రహశకలం తిరుగుతున్నది. దీనికి స్థిరమైన మార్గం, గమ్యం లేదని, గురుత్వాకర్షణ శక్తి కారణంగా కాస్మిక్ నో మాడ్ పలుమార్లు ఇతర అంతరిక్ష వస్తువులు, గ్రహాలకు సమీపంగా వస్తుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అయితే అంతరిక్ష పరి శోధనా సంస్థ ఆస్టరాయిడ్ లపై నిఘా ఉంచేందు కు ప్రోగ్రామ్‌ను అభివృద్ధి చేసింది. తద్వారా మనగ్రహం విపత్తు నుంచి సురక్షితంగా ఉంచేందుకు ప్రయత్నిస్తుంది. నాసా భూమికి అతి సమీపంలోకి వెళ్లే గ్రహశకలాలను జాబితా చేస్తూ ప్రత్యేక పేజీని సైతం రూపొందించింది. ఆ జాబితాలో ఆస్టరాయిడ్ 2023 ఎస్ఎన్6 భూమివైపుగా వస్తున్నట్లు నాసా శాస్త్రవేత్తలు గుర్తించారు. విమానం పరిమాణం ఉన్న ఖగోళ రాయి ఈ నెల 4న 4.8 మిలియన్ కిలోమీటర్ల దూరంలో భూమిని దాటుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ గ్రహశకలం గంటకు 30,564 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తోందని నాటా డేటా పేర్కొంది. అయితే ఈ గ్రహశకలం కారణంగా భూమికి ఎలాంటి ప్రమాదం లేదని సెంటర్ ఫర్ నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్ స్టడీస్ పేర్కొంది. ఆస్టరాయిడ్ భూమికి సమీపంలో ఉన్న అపోలో గ్రహశకలాలకు చెందింది. 1862లో అపోలో గ్రహశకలాల సమూహాన్ని జర్మన్ ఖగోళ శాస్త్రవేత్త కార్ల్ రీన్‌ముత్ 1930లో కనుగొన్నారు. సౌరవ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి గ్రహశకలాలు తిరుగుతుంటాయి.



# సనాతన ధర్మం ఒక్కటే మతం

## మిగతావన్నీ వర్గాలు, పూజా విధానాలే.. యోగి ఆదిత్యనాథ్

**లక్నో, అక్టోబరు 3:** తమిళనాడు మంత్రి, డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలతో సనాతన ధర్మం అంశంపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. ఇలాంటి సమయంలో సనాతన ధర్మంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం ఒక్కటే మతమని, మిగతావన్నీ వర్గాలు, పూజా విధానాలేనని అన్నారు. గోరఖ్‌నాథ్ ఆలయంలో ఏడు రోజుల పాటు జరిగిన శ్రీమద్ భాగవత్ కథా జ్ఞానయాగం ముగింపు కార్యక్రమంలో యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ సనాతన ధర్మం ఒక్కటే మతం, మిగిలివన్నీ వర్గాలు,పూజా విధానాలు, సనాతన ధర్మం మానవత్వం అనే మతం. దానిపై దాడి చేస్తే ప్రపంచవ్యాప్తంగా మానవాళికి సంక్షోభం అని వ్యాఖ్యానించారు.

# యువత మార్గదర్శకానికి దివ్యఖురాన్ పఠనంపై శిక్షణ



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 3 ప్రభాతవార్త** దారి తప్పిన యువతను సన్మార్గంలో నడిపే దివ్యగ్రంథం దివ్యఖుర్ ఆన్ పఠనానికి చైతన్యపరుస్తూ శిక్షణ ఇవ్వటానికి జమియతుల్ ఉలమ చొరవ చూపింది. ఈ నేపథ్యంలో తిరుపతిలో నెల నుంచి కలకత్తాకు చెందిన మత గురువు అతావుల్లా సారథ్యంలో శిక్షణ ఇవ్వబడుతుంది. తిరుపతిలో సుమారు మూడువేల మందికి వివిధ మసీదుల్లో శిక్షణ ఇస్తున్న మత గురువు అతావుల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని యువతీ యువకులతో పాటు మధ్యవయస్కులకు కూడా దివ్యఖుర్ ఆన్ పఠనంపై శిక్షణ ఇవ్వాలని జమియతుల్ ఉలమ నిర్ధారించింది.ఈ మేరకు జమియతుల్ ఉలమ నిర్వాహకులు ముఫ్తీ నయిం సాహెబ్, జామియా మస్జిద్ పేష్ఇమాం హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ చొరవతో శ్రీకాళహస్తిలో కూడా శిక్షణ ఇవ్వటానికి ప్రణాళిక రూపొందించారు. ఈ నెల 5 గురువారం నుంచి వివిధ మసీదుల్లో శిక్షణ కార్యక్రమాలను రూపకల్పన చేసినట్లు నిర్వాహకులు వివరించారు. రెండు వారాల నుంచి వివిధ మసీదుల్లో పిలుపు నిచ్చారు.గురువారం వేకువ జాము ఉదయం నమాజు తరువాత ఉదయం 6గంటలకు గాంధీవీధిలోని నూర్ మస్జిద్‌లో శ్రీకారం చుడతారు. పక్కనే ఉన్న మహిళల మదరసాలో మహిళలకు శిక్షణ ఇస్తారు. అలాగే మధ్యాహ్నం నమాజు తరువాత మస్జిదే ఖుబాలోనూ, తరువాత అక్కడే ఉన్న మహిళల మద్రసాలో శిక్షణ ఇవ్వటానికి నిర్ణయించారు. రాత్రి 9గంటల నుంచి 10.30వరకు జామియా మస్జిద్‌లో శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.

**రోజులో ఒక గంట: 21రోజుల్లో శిక్షణ:** కలకత్తా నుంచి వచ్చిన మత గురువు అతాఉల్లా సాహెబ్ సారథ్యంలో రోజూ ఒక గంట పాటు అరబ్బి అక్షరాలు ఎలా దిద్దాలి, ఎలా చదవాలి? ఎలా రాయాలి? అనే అంశాలపై శిక్షణ ఇస్తారు. 21 రోజుల్లో అక్షరాలు నేర్చుకొని చదవటం నేర్చుకుంటే తరువాత దివ్యఖుర్ ఆన్‌ను ఎలా పఠించాలనే అంశంపై సుశిక్షితుల్ని చేయటానికి ఈ ప్రణాళిక రూపొందించారు. శ్రీకాళహస్తిలో సుమారు 15వేల మంది ముస్లిం జనాభా ఉన్నారు.కానీ అరబ్బి చదువుకున్న వారి సంఖ్య తక్కువ.దాంతో దివ్యఖుర్‌ఆన్‌పై అవగాహన లేదు. దాంతో మనమతం ఏం చెబుతుంది. ఎలా నడుచుకోవాలంటుంది. మన జీవిత రహస్యం ఏమిటి? అల్లాహ్ మనల్ని ఎందుకు పుట్టించాడు.మనిషి జీవిత పరమార్థం ఏమిటి అని తెలుసుకోలేక తాత్కాలికమైన జీవితంలో విలాసాలకు అవకాశం కల్పిస్తూ నష్టపోతున్నారని కాబట్టి దివ్యఖుర్‌ఆన్‌పై అవగాహన ఉంటే ప్రతి ఒక్కరి జీవితం సన్మార్గంలో నడుస్తుందని దాని ద్వారా కుటుంబాల్లో శాంతి సౌఖ్యం ఉంటుందని వివరిస్తూ శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సదవకాశాన్ని శ్రీకాళహస్తి ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని జమియతుల ఉలమ ముఫ్తీ నయిం సాహెబ్ వివరించారు.

# చంద్రబాబుకు బెయిల్ రాకుండా జగన్ కుయుక్తులు

## ములాఖత్ అనంతరం మీడియాతో మాజీ మంత్రి చిన రాజప్ప



**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 3, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ రాకుండా సీఎం జగన్ కుయుక్తులు పన్నుతున్నారని మాజీ మంత్రి నిమ్మకాయల చిన రాజప్ప ఆరోపించారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని అన్నారు. రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో చంద్రబాబు నాయుడుతో నారా భువనేశ్వరి, బ్రాహ్మణితో కలిసి చిన రాజప్ప మంగళవారం ములాఖత్ అయ్యారు. అనంతరం కారాగారం బయట మీడియాతో మాట్లాడుతూ అక్రమ కేసులతో చంద్రబాబు జైల్లో ఉన్నా రాష్ట్రం నాశనం అవుతుందనే బాధలోనే ఉన్నారన్నారు. రాష్ట్రంలోని ప్రజలు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని చంద్రబాబు చెప్పారని తెలిపారు. న్యాయ పోరాటం చేద్దాం న్యాయంగానే గెలుద్దాం అని చంద్రబాబు అన్నారని, చంద్రబాబు ధైర్యంగా ఆరోగ్యంగానే ఉన్నారన్నారు. అరాచక పాలనపై మరింతగా పోరాడాలని చంద్రబాబు సూచించారని, రాష్ట్రమంతటా చంద్రబాబుకు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతిస్తున్నారని, 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితులు చంద్రబాబు ఏనాడూ చూడలేదని రాజప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి చేయాలనే చంద్రబాబు తపన పడుతున్నారని, ప్రజలంతా చంద్రబాబుకు అండగా ఉండి వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ప్రజలు ఓటమితో తరిమి కొట్టాలని రాజప్ప అన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణను అన్యాయంగా అరెస్టు చేసి గుంటూరుకు తరలించారని కనీసం మందులు కూడా ఇవ్వనీయకుండా పోలీసులు నిర్దయగా వ్యవహరిస్తున్నారన్నారు. వైసిపికి పోలీసులు తొత్తులా వ్యవహరిస్తున్నారని శాంతి భద్రతలు బాగుంటనే రాష్ట్రం బాగుంటుందని, భువనేశ్వరి చేపట్టిన సత్యమేవ జయతే దీక్షకు జనం వేలాదిగా వచ్చి మద్దతు తెలిపారన్నారు. జగన్ పతనం ప్రారంభమైందని నారా కుటుంబం నుండి ప్రజల్లో నిత్యం ఒకరు ఉండాలనే భువనేశ్వరి పోరాడుతున్నారని జనసేన-టిడిపి నాయకులతో కలిసి త్వరలో ఉమ్మడి కమిటీ ఉంటుందని చెప్పారు. అందర్నీ సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని చంద్రబాబు మాకు ఆదేశించారని చిన రాజప్ప వెల్లడించారు.

# నర్సాపూర్-బెంగళూరు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు నవంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 3 ప్రభాతవార్త** రాష్ట్రం మీదుగా నర్సా పూర్-బెంగుళూరు-నర్సా పూర్‌ల మధ్య తిరుగుతున్న నెంబర్ 07153/54 నర్సా పూర్ ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం నవంబర్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి శుక్రవారం నర్సా పూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 07153 వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 13 నుంచి నవంబర్ 29 వరకు పొడిగించారు. తిరుగు ప్రయాణంలో ప్రతి శనివారం బెంగుళూరు నుంచినర్సా పూర్ బయల్దేరే నెంబర్ 07154 వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 14 నుంచి నవంబర్ 30 వరకు పొడిగించామన్నారు.

# ఎస్వీబిసి ట్రస్టుకు రూ.11లక్షలు విరాళం



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఎస్వీబిసి ట్రస్టుకుదాత 11లక్షలు రూపాయలు చెక్కు విరాళంగా అందించారు. మంగళవారం మహారాష్ట్ర అమరావతికి చెందిన రిద్ది సిద్ది ట్రేడర్స్ అధినేత విపుల్ వెనిశ్యామ్ అగర్వాల్ 11లక్షలు విరాళాలను ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్‌కు అందజేశారు.

# ఆనాడు రాక్షస పాలన అంతమొందించింది మహిసాసుర మర్ధని ఈనాడు జగన్ పాలనను అంతమొందించేది టిడిపినే

## బండారు సత్యానందరావు



**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 3, ప్రభాతవార్త :** రాక్షస పాలనను అంతమొందించింది మహిసాసుర మర్ధిని రూపంలో అమ్మవారు అని రాష్ట్రంలో జగన్ పాలనను అంత మొందించేది తెలుగుదేశం పార్టీనేనని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ రావులపాలెం నందు 21వ రోజు క్లస్టర్ -9 ( మడికి, చెముడులంక, బడుగువాని లంక, చొప్పెల్ల, మూలస్థానం, నర్సిపూడి, మోదుకూరు, నవాబుపేట గుమ్మిలేరు) గ్రామాల ఆధ్వర్యంలో సాంస్కృతిక విభాగం వారు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆనాడు దేవతలు చేసిన చిన్న చిన్న తప్పిదాల వల్ల రాక్షసుల పాలనలో దేవతలే అనేక ఇబ్బందులు పడ్డారని, ఒక్క ఛాన్స్ అని గద్దెనెక్కిన జగన్మోహనరెడ్డి పాలన రాక్షస పాలనను మించిపోయిందని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ దుర్భరమైన , ఘోరమైన రాక్షస పాలన అంతమొందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక విభాగం, కొత్తపేట నియోజకవర్గ నాయకులతో పాటు రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.

# మీడియాలో ప్రసారాలతో కిడ్నాప్ చేసిన బాలుడిని అప్పగించిన మహిళ

## - తిరుపతిలో వీడిన తమిళనాడు పిల్లాడి అపహరణ కేసు



కిడ్నాప్‌కు గురైన బాలున్ని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్పి పరమేశ్వర రెడ్డి

**తిరుపతి క్రైం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** తిరుమలకు వచ్చి తిరుగుప్రయాణంలో తిరుపతి ఆర్టీసి బస్టాండులో తల్లిదండ్రులతో కలసి నిద్రిస్తున్న బాలుడ్ని అపహరించుకెళ్ళిన ఘటనపై మీడియాలో ప్రసారం కావడంతో నిందితురాలైన మహిళ బాబును పోలీసులకు అప్పగించి నిజాయితీ చాటుకుంది. దీంతో బాబు అపహరణకు గురైన కొన్ని గంటల్లోపే తిరుపతి పోలీసులు ఏర్పేడు పోలీసుల సహకారంతో కేసును చేధించి నిందితుడ్ని అరెస్టు చేశారు. మంగళవారం తెల్లవారు జామున 2.12 గంటల ప్రాంతంలో తిరుపతి ఆర్టీసి బస్టాండులో చెన్నై బస్ ప్లాట్ ఫామ్ రిజర్వేషన్ టికెట్ కౌంటర్ దగ్గర చెన్నై పురసువాకంకి చెందిన అరుల్ మురుగన్(02)తన తల్లిదండ్రులు మీనా, చంద్రశేఖర్, అన్న మోఘన వసంత్ (08)తో నిద్రిస్తుండగా ఆ బాలుడు కనిపించకుండా పోయినట్లు తల్లిదండ్రుల నుంచి పోలీసులకు ఫిర్యాదు అందింది. తిరుపతి డిఎస్పి ఎ. సురేంద్ర రెడ్డి, రాత్రి డ్యూటీలో ఉండిన తిరుపతి సిసిఎస్ డిఎస్పి రవి కుమార్, ఈస్టు సిఐ మహేశ్వర్ రెడ్డి తమ సిబ్బందితో గాలింపు చేపట్టారు. అప్పటికే మీడియాలో బాలుడి అపహరణ కేసు వివరాలు రావడంతో బాబును ఎత్తుకెళ్ళిన అవిలాల సుధాకర్ , అతనిని తీసుకుని ఏర్పేడు మండలం మాధవమాల గ్రామంలో ధనమ్మ అనే మహిళ వద్ద వదిలిపెట్టాడు. సిసిటివి పూటేజ్‌ల ద్వారా తప్పిపోయిన బాలుడిని ముద్దాయి అవిలాల సుధాకర్ అపహరించినాడని గుర్తించి, పోలీసు బృందం ఆమె వద్దకు వెళ్లి బాలున్ని క్షేమంగా తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్పి పరమేశ్వరరెడ్డి తెలిపారు.

# మేధావులపై కేంద్ర ప్రభుత్వ ఎన్ఐఎ అనుచిత చర్యలను నిరసించాలి

## మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్

**అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం పౌర సమాజంలో ఒక ముఖ్యమైన గుర్తింపు కలిగిన మేధావులు- మాజీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ప్రఖ్యాత లాయర్ రసూల్‌పై అనుచితంగా, అన్యాయంగా ఎన్ఐఎ కేసులలో చేర్చాడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను అని అనంతపురం మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ ఒక ప్రకటనలో తప్పుబట్టారు. నిన్న ఉదయానే , వారిద్దరి ఇళ్లకు వెళ్లిన బెంగుళూరు ఎన్ఐఏ పోలీసులు, ఇళ్లను సోదా చేశారు. వాళ్లకు మాములు పుస్తకాలు తప్ప ఇంకేమీ దొరకలేదు అని చెప్పారు. వారిద్దరూ సాధారణజీవితం గడుపుతున్న వారు. సామాన్యుల వైపు, రాజ్యాంగం ఇచ్చిన హక్కులవైపు నిలబడి, అన్యాయాన్ని అసమానతలను ప్రశ్నిస్తున్న వాళ్లు అని చెప్పారు. వాళ్ల జీవితం అంతా బహిరంగమే. విభిన్న అభిప్రాయాలు ఉన్న మేమంతా వారితో కలిసి పని చేస్తున్నామన్నారు. ఒక గౌరవనీయమైన స్థానంలో ఉన్న వారిని, సంబంధం లేని కేసులో చేర్చడం ద్వారా మేధావులను సామాజిక కార్యకర్తలను భయపెట్టవచ్చని అనుకోవడం మూర్ఖత్వం అని ఆయన ఖండించారు. చట్ట విరుద్ధం. నిజానికి ఇప్పటికే ఈ విషయం ఎన్ఐఏకు అర్థమయ్యే ఉంటుంది. చంద్రశేఖర్‌పై, రసూల్‌పై ఎన్ఐఎ పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహారించుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతున్నట్లు ఆయన విజ్ఞప్తి చేశారు.



# ఆయన ఆరోపణలు బాధించాయి

## -బండారు వ్యాఖ్యలపై మంత్రి రోజా ఆవేదన

**తిరుపతిరూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** మహిళ మంత్రి పట్ల టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణ ఆరోపణలు, వ్యాఖ్యలు తనను ఎంతగానో బాధించాయని రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజా ఆవేదన వ్యక్తం చేశారు. ఓ దశలో రోజా బండారు వ్యక్తిగత వ్యాఖ్యలపై కలతచెంది కన్నీటిపర్యంతమయ్యారు. మంగళవారం సాయంత్రం తిరుపతిలోని ఆమె నివాసముంటున్న విల్లాస్‌లో మీడియా సమావేశం ఏర్పాటుచేసి బండారు వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు. సత్యనారాయణ సంస్కార హీనంగా, అసభ్య పదజాలంతో చిత్రహింసలకు గురి చేయడం సబబు కాదన్నారు. సత్యనారాయణ తన కుటుంబ సభ్యులైన తన భార్య, కూతురు గురించి కూడా ఇలానే మాట్లాడతారా అని ప్రశ్నించారు. వైకాపాలో ఉండే మహిళలకు కుటుంబాలు లేవా అని నిలదీశారు. బండారు సత్య నారాయణ తనపై చేసిన ఆరోణలను టిడిపి నేతలు సమర్థించడం సరికాదని ఆమె ఖండించారు. మహిళాపై అసభ్యకర, అభ్యంతకర ఆరోణలు చేస్తే బండారు కుటుంబం, టిడిపి ఖండించకుండా ఆయనకు మద్దతు ఇస్తోందని మండిపడ్డారు. మహిళలు నచ్చినట్టుగా బ్రతకమని సుప్రీంకోర్టు కూడా చెప్పిన విషయాన్ని ఆమె గుర్తు చేసారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజల్లోకి వెళ్తాం

## - రేపటితో ముగియనున్న రిలే నిరాహార దీక్షలు

## - మాజీ శాసనసభ్యులు వైకుంఠంప్రభాకర్ చౌదరి

**అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ నిర్ణయించినట్లు అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠంప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ అధ్యక్షుడు అచ్చంన ఆయుడుతో మంగళగిరి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పాల్గొన్నారు. సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. రిలే నిరాహార దీక్షలు బుధవారంతో ముగించాలని నిర్ణయించారు. గ్రామ, బూతు, వార్డు స్థాయికి చంద్రబాబు అక్రమ అరెస్టు అంశం తీసుకెళ్లాలని, అక్కడే సమావేశాలు రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించాలని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశంలో మాజీ మండలి చైర్మన్ షరీప్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, దేవళ్ల మురళీ, పార్టీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

# ఎపి ఓటర్ల జాబితాలో అక్రమాలు

## సిఎఫ్‌డి కార్యదర్శి నిమ్మగడ్డ రమేష్



**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈవో)కి సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ(సీఎఫ్‌డి)ఫిర్యాదు చేసింది. సీఎఫ్‌డి కార్యదర్శి నిమ్మగడ్డ రమేష్‌కుమార్ సీఈవోకు వినతిపత్రం సమర్పించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అధ్యాపకులకు ఇవ్వాలని కోరారు. ఈ ప్రక్రియను గ్రామ,వార్డు,సచివాలయ సిబ్బంది చేపట్టారని సీఈవో దృష్టికి తీసుకెళ్ళారు. సిబ్బందికి అనుభవలేమి, బూత లెవెల్ అధికారుల అనుభవ రాహిత్యంతో జాబితాలో తప్పులు దొర్లుతునాన్నయని స్పష్టం చేసారు. వారి తప్పిదాలతో ఓటర్లు రైట్ టూ ఓట్" అంశాన్ని కోల్పోతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు, భారీగా ఓట్ల తొలిగింపు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని సీఎఫ్‌డీ వినతి పత్రంలో పేర్కొంది. గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది. వాలంటీర్లపై రాజకీయ నేపథ్య ఆరోపణలు ఉన్నాయని, ఈ క్రమంలో వారిని ఎన్నికల ప్రక్రియ నుంచి దూరంగా ఉంచాలని కోరింది. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఉపాధ్యాయులకు అపార అనుభవం ఉందన్న సీఎఫ్‌డీ., అనుభవం గల టీచర్లు ఎన్నికల ప్రక్రియను అప్పగించాలని సీఎఫ్‌డి ఎన్నికల అధికారికి విజ్ఞప్తి చేసింది.

## కెసిఆర్ ఎన్డీయేలో చేరాలనుకున్నది నిజమని తేలింది: మాణిక్‌రావు ఠాకరే

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి ఎన్నికల తరువాత సిఎం కెసిఆర్ ప్రధానమంత్రిని కలిసి ఎన్డీఏ లో చేరుతామని చెప్పడం ఇన్నాళ్ళు బిజెపి బిఆర్ఎస్ ఒక్కటే అని మేం చెబుతున్న మాటలు వాస్తమని ప్రజలు గుర్తించాలని ఎఐసిసి ఇన్‌చార్జి మాణిక్‌రావుఠాకరే అన్నారు. మంత్రి కెటిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి కెసిఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని ఇది రెండేళ్ళుగా టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి చెబుతున్న మాటలు నరేంద్రమోడీ నిజామాబాద్ వ్యాఖ్యలు ప్రబల నిదర్శనమన్నారు.

# ఆ మూడు ప్రధాన హామీలు ఏమయ్యాయి?

## ప్రధానికి మంత్రి కెటిఆర్ సూటి ప్రశ్న

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడికి మంత్రి కెటిఆర్ మూడు హామీల సంగతేమిటి అంటూ ప్రశ్నించారు. మా ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి ప్రాణం పోసేదెప్పుడు, మా బయ్యారం ఉక్కు కర్మాగారం నిర్మించేది ఎప్పుడు? మా పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా దక్కేదెప్పుడు అంటూ ప్రశ్నించారు. మూడు రోజుల వ్యవధిలో రెండోసారి మోడి వచ్చారని, మరి ఆ మూడు విభజన హక్కులకు దక్కేది ఎప్పుడు అంటూ ప్రశ్నించారు. పదేళ్ల నుంచి పాతరేసి ఎంతకాలం ఈ అబద్దాల జాతర? మీ మనసు కరిగేదెప్పుడు తెలంగాణ గోస తీరేదెప్పుడు? గుండెల్లో గుజరాత్‌ను పెట్టుకుని తెలంగాణ గుండెల్లో గునపాలా? కోచ్ ఫ్యాక్టరీ, ఉక్కు కర్మాగారం ఊపిరి తీశారన్నారు. లక్షల ఉద్యోగాలిచ్చే ఐటిఐఆర్‌ను ఆగం చేశారు. మా ప్రాజెక్టుకు జాతీయ హోదా హామిని తుంగలో తొక్కారన్నారు. దశాబ్దాలపాటు దగాపడిన పాలమూరుకు ద్రోహం చేసి వెళ్లిపోయారన్నారు. మీ పదేళ్ల పాలనలో 4 కోట్ల తెలంగాణ ప్రజలను కాదు, 140 కోట్ల భారతీయులను మోసం చేశారన్నారు. 2022 నాటికి రైతుల ఆదాయం డబుల్ అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరికి సొంత ఇళ్లు అన్నారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్నారు. పెట్రోల్ ధరలను నియంత్రిస్తామన్నారు. మీ దోస్తుకు ఇచ్చిన హామీలు తప్ప, దేశ ప్రజలకు ఇచ్చిన ఒక్క మాటను నెరవేర్చరా అంటూ ప్రశ్నించారు. మీ పసుపు బోర్డు ప్రకటన కూడా మహిళా రిజర్వేషన్ మాదిరిగానే ఉందన్నారు. ఎన్నికల వేళ హంగామా ఇప్పుడు మరి అది అమలు అయ్యేది ఎప్పుడో అన్నారు. ప్రధానిగా మీ పదేళ్ల పాలనలో ఆదానీకి తప్ప అమ్ ఆద్మీకి దక్కిందేంటి అంటూ ప్రశ్నించారు. మా మూడు ప్రధాన హామీలు నెరవేర్చకకపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి గూడు చెదరడం పక్కా అన్నారు. మళ్లీ వంద స్థానాల్లో మీ డిపాజిట్లు గల్లంతవ్వడం గ్యారెంటీ అంటూ ట్వీట్ చేశారు.

# ఓటుకు నోటు కేసులో రేవంత్‌కు చుక్కెదురు

## 'అవినీతి నిరోధక చట్టం పరిధిలో చూడాలి': సుప్రీం

## రేవంత్ పిటిషన్ గతంలో తిరస్కరించిన హైకోర్టు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త :** ఓటుకు నోటు కేసులో టిపిసిసి అధ్యక్షుడు రేవంతర్‌రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఓటుకు నోటుకేసు అవినీతి నిరోధక చట్టం పరిధిలోకి రాదంటూ రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను దేశ సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. పిటీషన్‌పై జస్టిస్ సంజీవ్‌ఖన్నా జస్టిస్ ఎస్వీఎన్ భట్టీలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ కేసును గతంలో హైకోర్టులో కొట్టి వేయడంతో రేవంత్‌రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కెసును సుప్రీంకోర్టు కూడా డిస్మిస్ చేయడంతో రేవంత్‌రెడ్డికి మరోసారి భంగపాటు తప్పలేదు. తెలుగు రాష్ట్రాలలో ఓటుకు నోటు కేసు సంచలనం సృష్టించింది. తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపికి అనుకూలంగా ఓటు వేయాలని ఎమ్మెల్సీ స్టీఫెన్‌సన్‌ను ప్రలోభాలకు గురిచేసిన వీడియో కూడా ప్రసారమాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. రేవంత్‌రెడ్డి భారీ మొత్తం నగదుతో స్టీఫెన్‌సన్ ఇంటికి వెళ్ళారు.2021లో మే నెలలో సుప్రీం కోర్టు ఈ కేసును విచారణ జరిపింది. రేవంత్ దాఖలు చేసిన పిటీషన్‌పై ఐదు వారాల్లో నిర్ణయం తీసుకోవానలి మే 28, 2021లో న్యాయమూర్తులు బిఆర్ గవాయి సూర్యకాంత్‌లు ఆదేశించారు. ఈ కేసులో నారా చంద్రబాబు నాయుడిని కూడా ముద్దాయిగా చేర్చాలని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి న్యాయపోరాటం చేస్తున్న క్రమంలో నేడు సుప్రీంలో విచారణకు వచ్చింది.ఓటుకు నోటు కేసు వ్యవహారంలో ఐదుగురు సాక్షులను ఒకేసారి క్రాస్ ఎగ్జామిన్ చేయడానికి అవకాశం కల్పించాలని రేవంత్‌రెడ్డి చేసిన పిటీషన్‌పై సుప్రీమ్ కోర్టు విచారణ ముగించింది. హైకోర్టు నిర్ణయం తీసుకోవాలని ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చినందున ఇకపై ఈ కేసు విచారణ సుప్రీంకోర్టులో అవసరంలేదని ధర్మాసనం అభిప్రాయవ్యక్తం చేసింది. పిటిషన్‌పై తదుపరి నిర్ణయం హైకోర్టు పరిధిలో ఉంది కాబట్టి విచారణ ముగిస్తున్నట్లు జస్టిస్ సంజీవ్‌ఖన్నా ,జస్టిస్ ఎన్‌విన్ భట్టీ ధర్మాసనం ప్రకటించింది. దీనితో ఓటుకు నోటుకేసు విచారణ హైకోర్టులో జరుగనుంది.

# మనోహార్‌రెడ్డి లక్ష్యం నెరవేరింది..

## నా తరపున అభినందనలు చెప్పండి: ప్రధాని మోడీ

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** ఇందూరు గర్జన సభలో పసుపు బోర్డు ఉద్యమ నాయకుడు మనోహర్‌రెడ్డి గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడి బండి సంజయ్‌కుమార్‌ను వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మనోహర్‌రెడ్డి గురించి వివరించారు. పసుపు బోర్డు కోసం చెప్పులు లేకండా తిరిగిన కార్యకర్త పేరు ఏమిటని వివరాలు ఆరా తీశారు. సార్ ఆ రైతు పేరు మనోహర్‌రెడ్డి పసుపుబోర్డు కోసం ఏన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నారని వివరించారు. పసుపుబోర్డు వచ్చే వరకు కాళ్లకు చెప్పులు వేసుకోబోనని శపథం చేసి 2011 నవంబరు 4వ తేది నుంచి చెప్పులు లేకుండా తిరుగుతున్నాడని బండి సంజయ్ వివరించారు. ఆయన లక్ష్యం నెరవేరింది. ఆయనకు నా అభినందనలు చెప్పాలని మోడి పేర్కొన్నారు.

**పిఎం మోడీ సభకు డుమ్మా కొట్టిన కీలక నేతలు**

ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలంగాణలో పర్యటిస్తున్నారు. ఈ సమయంలో మోడి పర్యట నలో పలువురు కీలక నేతలు ఎక్కడా కనిపించలేదు. రాష్ట్రంలో పార్టీకి సంబంధించిన కీలక నేతలు కనిపించడకపోవడంపై పలురకాల అనుమానాలు కలుగుతున్నాయి. పాలమూరు సభతో పాటు నిజామాబాద్‌లలో కూడా నేతలు దూరంగా న్నారు. మాజీ ఎంపి విజయశాంతితో పాటు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డిలు దూరంగా ఉన్నారు. కొంత కాలం గా పార్టీ తీరుపై అసంతృప్తితో ఉన్నారు. ప్రధాని తెలంగాణ వచ్చిన సందర్భంగ మాజీ ఎంపి వివేక్ ఢిల్లీలో ఉన్నారు.

# రాష్ట్రంలో బిసి కుల గణన చేపట్టాలి

## సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 3,ప్రభాతవార్త:** సుదీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న బిసి కులగణను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి లేఖరాస్తూ కోరినారు. కులగణన తోనే బిసి వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం ఆర్టికల్ 15,16 ప్రకారం విద్యా ఉద్యోగాలలో బిసిలకు కల్పించిన రిజర్వేషన్ మరింత కట్టుదిట్టంగా అమలు చేసే అవకాశం ఉంటుంది అని లేఖలో పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపిప్రభుత్వం బిసి గణన పట్టించకోవడంలేదని బిసి అని చెప్పుకొనే మోది బిసిల న్యాయమైన డిమాండ్ పట్టించుకోవడంలేదని ఆయన ఆక్షేపించారు. మీ ప్రభుత్వం కూడా బిసిల సంక్షేమం గాలికి వదిలేసిందని ఆయన దుయ్యబట్టారు. బిసిలకు ఎంతో చేశామని చెప్పుకోవడమే కానీ చేసింది శూన్యమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. బిసి సంక్షేమం కోసం కొత్త పాలసీ తెస్తామని చెప్పినమాటలు ఉత్తముచ్చటగానే మిగిలింది,.బిసి కులగణ సర్వేతోపాటు కుటుంబ సమగ్రసర్వేను బయట పెట్టాలని అపుడే సామాజికంగా రాజకీయంగా బిసిలకు న్యాయం దక్కుతుందని ఆయన తెలిపారు. మహిళా బిల్లు ఆమోదించిన సమయంలో రాహుల్‌గాంధీ బిసి జనాభాగణన చేసి వెనుకబడిన తరగతుల రాజకీయ సామాజిక అభ్యున్నతి చేపట్టాలని కోరారని గుర్తుచేశారు,.కేంద్రంలో బిజెపి సర్కార్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా బీహార్ బిసి కులగణన విజయవంతంగా చేసింది అని కీర్తించారు. బిసి కులగణనకు కాంగ్రెస్ మద్దతు వుంటుందని ఆయన తెలిపారు. బిసిసంఘాల ఆందోళనకు మద్దతు ఇస్తామని తెలిపారు.

# అరకొర మధ్యంతర భృతితో ఉద్యోగులను అవమానపరచడం తగదు

## సిఎం కెసిఆర్‌కు భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** పిఆర్‌సి గడువు ముగిసి మూడు నెలలు కావొస్తున్న తరుణంలో అరకొరగా ఐదు శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించి ఉద్యోగులను అవమానపరిచారని భువనగరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రికి లేఖ రాస్తూ నిందించారు. తెలంగాణ ఉద్యమకాలంలో తమ ఉద్యోగాలనడు పక్కనపెట్టి పోరాటం చేసిన ఉద్యోగులకు చివరకు మొండిచెయ్యి మిగిలిందని ఆవేదన చెందారు, సకల జనుల సమ్మెలో పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో మీ ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఐఆర్ ఒక్కటి కూడా ఇవ్వలేదని ఆయన దుయ్యబట్టారు. పిఆర్‌సి సమయంలో మూడు నెలల క్రితమే ముగిసిన కూడా ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కమిటీ వేయడం సిగ్గుచేటని స్టార్‌కాంపైనర్ వేంకటరెడ్డి దుయ్యబట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖర్‌రెడ్డి 2004 8శాతం ఐఆర్,2009లో 22శాతం ఇచ్చారు. కిరణ్‌రెడ్డి 27శాతం ఇచ్చారు. మీరు 2018 లో 0 ఐఆర్ ఇచ్చారు. ఉద్యోగుల పోరాటం వల్లే తెలంగాణ సాధ్యమైందని మీరు మరిచిపోయారు అని నిందించారు. ఉద్యోగులు సంఘటమై పోరాడి వారి న్యాయమైన డిమాండ్ సాధించుకోవాలని ఆయన కోరారు. ఉద్యోగులు కూడా గుండెల మీద చెయ్యివేసుకొని ఆలోచించాలి. ఉద్యోగ వ్యతిరేక ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలి.రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే ఐఆర్ పిఆర్‌సి డిఎ ప్రకటించి అందరికి లాభం చేస్తామని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన

## మోడీ ఇచ్చిన మాట నిలబెట్టుకోడు

## పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త :** రాహుల్ అధికారంలోకి రాగానే భారత దేశంలో కులగణ చేస్తామని పిసిసి మాజి అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కులగణన తో ఒక అడుగు ముందుకు వేయడం హర్షణీయమని ఆయనకు కంగ్రాట్స్ అని అన్నారు. నితీష్ కులగణతో దేశం ప్రభావితమైందని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద మోడీ పసుపుబోర్డు ప్రకటించడం కొత్త హామి కాదని ఆయన ఏ మాట ఇచ్చిన నిల బెట్టుకోడని పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు ఎద్దేవా చేశారు. రాజకీయపార్టీలను ఏకంచేసి నరేంద్రమోడీ ప్రభుత్వంను గద్దెదించాలని ఆయన అన్నారు. బిసి గర్జన షాద్‌నగర్‌లో నిర్వహిస్తామని ఐతే స్క్రీనింగ్ కమిటీ సమావేశాల తేదిల బట్టి నిర్ణయిస్తామని తెలిపారు. బిసి గర్జన ద్వారా బిసి పాలసీ నిర్ధారిస్తామని అన్నారు.



మహాధర్నాలో అభివాదం చేస్తున్న ప్రొఫెసర్ కోదండరాం, మల్లు రవి, ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్, జాజుల శ్రీనివాసగౌడ్ తదితరులు

# 1969 తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

## టిజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొ. కోదండరాం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమానికి ఆజ్యం పోసిన 1969 తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం న్యాయం చేయాలని తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ల సాధనకై 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు చక్రహరి రామరాజు ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ఆనాటి 1969 తెలంగాణ ఉద్యమం కీలకమైనదని, అటువంటి ఉద్యమకారులకు మన తెలంగాణ రాష్ట్రంలో సరియైన గుర్తింపు లేకపోవటం బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు చేసే పోరాటానికి కాంగ్రెస్ పార్టీ నుండి పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన ఉద్యమనాయకులు స్వరాష్ట్రంలో సైతం పోరాడాల్సి రావటం ప్రభుత్వానికే సిగ్గుచేటని అన్నారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులలో 80శాతం కాంట్రాక్టులు ఆంధ్రావాళ్లకే ఇస్తున్నారని, పోరాటం ఒకరిది, ఫలితం మరొకరిదా అని ప్రశ్నించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులపై తెలంగాణ ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్యధోరణి వీడాలని డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్షులు చక్రహరి రామరాజు మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించటంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమయిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. 1969 ఉద్యమకారులను సమరయోధులుగా గుర్తించి, ప్రభుత్వ ఐడి కార్డులు ఇవ్వాలని, ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని, ఉచిత బస్‌పాస్ సౌకర్యం, గృహవసతి కల్పించాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య తదితరులు

## వర్గీకరణ కోసం రాజ్యాంగబద్ధ సంస్థలపై

# ఒత్తిడి తేవడం సరికాదు

## కేంద్రమంత్రులపై మాలమహానాడు అధ్యక్షుడు ధ్వజం

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమిస్తామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య అన్నారు. ఈమేరకు మంగళవారం జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్రమంత్రులు రాజ్యాంగబద్ద సంస్థలపై ఒత్తిడి తేవడం సరికాదన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా తెలిపిందని కానీ కేంద్రమంత్రి ,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి కేంద్ర సామాజిక సాధికారత సహాయ మంత్రులు నారాయణ స్వామిలు ఓవర్గం ఓటుబ్యాంకు కోసం రాజ్యాంగబద్ద సంస్థలైన సుప్రీంకోర్టు, ఎస్సీ కమిషన్‌పై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. వీరిని వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.వర్గీకరణకు కనుక బిజెపి పూనుకుంటే కర్ణాటక తరహాలో దేశవ్యాప్తంగా మూల్యం చెల్లించక తప్పదనని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మన్నె శ్రీధర్‌రావు, ఉపాధ్యక్షులు రాజేష్, గ్రేటర్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, గోకుల కళ్యాణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపిని పాతరపెట్టాలి

- పనిచేసే కెసిఆర్‌ను కడుపులో పెట్టుకోవాలి
- రూ.530 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు



మాత, శిశు ఆసుపత్రిని ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

**గజ్వేల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిజెపి పార్టీలను పాతాళంలోకి పాతిపెట్టాలని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఘాటుగా విమర్శించారు. మంగళవారం గజ్వేల్‌లో సుడిగాలి పర్యటన నిర్వహించి రూ.530 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాతా శిశు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంను ప్రారంభించి అనంతరం ఏర్పాటుచేసిన సభలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో రూ.530 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రూ.300 కోట్లతో నిర్మించుకున్న ఔటర్ రింగ్‌రోడ్డు, రూ.150 కోట్లతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అండర్ డ్రైనేజీ వ్యవస్థ, రూ.36 కోట్లతో వంద పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభించుకున్నట్లు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రులు నడుస్తున్నాయని, ప్రభుత్వాసుపత్రుల్లో మహిళలకు 80 ప్రసవాలు జరగడం అభినందనీయమని అన్నారు. కెసిఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా ఉండడం మనందరి అదృష్టమన్నారు. పనిచేసే కెసిఆర్‌ను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటే కెసిఆర్ మన గౌరవం మరింత పెంచుతారని, మనల్ని కాపాడుకుంటారని అన్నారు.

### 10వేల మందికి గృహాలక్ష్మి ఇళ్ల మంజూరు

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గజ్వేల్ నియోజకవర్గానికి మరో 10వేల మందికి గృహ లక్ష్మి ఇళ్లను మంజూరు చేశారని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. రెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తారని, సిఎం కెసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోలో చెప్పిన హామీలు అన్నీ నెరవేర్చారన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే మనం మోసమోతామన్నారు. గజ్వేల్‌కు రైలు వచ్చిందంటే సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమైందని, గజ్వేల్ ప్రజల చిరకాల కోరిక నెరవేరిందన్నారు.

### సిఎం కెసిఆర్‌కు అండగా ఉంటాం

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు అండగా ఉంటామని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి మంగళవారం గజ్వేల్‌లో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో పేర్కొన్నారు. ఈ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి హరీశ్‌రావుకు ఆర్యవైశ్య నేతలు ఏకగ్రీవ తీర్మానం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ గజ్వేల్ నుండి పోటీచేస్తే నామినేషన్ డబ్బులు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు మాట ఇస్తే తప్పరని, వచ్చే ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ గజ్వేల్‌లో విశాలవంతమైన ఆర్యవైశ్య భవన నిర్మాణం దాదాపు పూర్తయ్యిందని, రాబోయే ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌కు అండగా ఉండాలని ఆర్యవైశ్యులకు సూచించారు.

# చేరికలపై కాంగ్రెస్ అధిష్ఠాన నిర్ణయం అందరికి శిరోధార్యం

## సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త :** కాంగ్రెస్ అధిష్ఠాన నిర్ణయం కార్యకర్తలందరికి శిరోధార్యమని బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాచేసి కాంగ్రెస్ చేరాలనుకుంటున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ వైస్‌చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్‌కు అధిష్ఠానం సమ్మతి తెలిందని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు వంశీ చంద్‌రెడ్డి అన్నారు.గాంధీ భవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని దీనిని అంతం చేయాలని ఆయన కోరారు. కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేయాలని కోరారు. కల్వకుర్తిలో ఎవరు కాంగ్రెస్ అభ్యర్థి అయినా వారి గెలుపునకు కృషిచేయాలని ప్రజలను కోరారు. అదిష్ఠానం నిర్ణయం మేరకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నడుచుకుంటారని అన్నారు. రంగారెడ్డి జిల్లా నాయకులందరం చర్చలుచేసి ఎవరు పార్టీలోకి వచ్చినా తీసుకుంటు న్నామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకా లను అమలు చేసేందుకు కృత నిశ్చయంగా వుందని ఆయన అన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీలో చేరాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి జడ్పీవైస్ చైర్మన్ బాలాజీసింగ్ నిర్ణయించుకున్నారని అన్నారు.

# ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయాలి

- మెగా డిఎస్సీ నాలుగు నెలలు వాయిదా వేయాలి
- రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



నిరుద్యోగుల ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో వేలాది మంది నిరుద్యోగ యువత ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ పోస్టుల భర్తీని బడ్జెట్ కోణంలో చూడకూడదని, నేటి చిన్నారులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలంటే ఉపాధ్యాయులు ఉంటేనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు 25 వేలకుపైగా ఖాళీలు ఉంటే కేవలం ఐదు వేల పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించటం ఎన్నికల లబ్ధికోసమేనని ఆరోపించారు. ఐదున్నర లక్షల మంది అభ్యర్థులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తూ ఉంటే, కేవలం 5,089 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేస్తామని ప్రకటించి, నిరుద్యోగులను ఆందోళనకు గురిచేశారని ధ్వజమెత్తారు. టెట్ పరీక్ష ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామని విద్యాశాఖామంత్రి ప్రకటించినప్పటికీ, ఇప్పుడు టెట్ పరీక్ష రాయకముందే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, అభ్యర్థులను అయోమయానికి గురిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే మెగా డీఎస్సీకి నాలుగు నెలలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో యువత ప్రాణాలకు తెగించి పోరాడిందే ఉద్యోగాల కోసమని గుర్తు చేశారు. తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ధర్నాకు మద్దతు తెలుపుతూ నిరుద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని, వెంటనే కొత్త నోటిఫికేషన్ విడుదల చేసే వరకు నిరుద్యోగులు చేసే పోరాటానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# టిఎస్ఆర్టీసి చైర్మన్ పదవి సంతృప్తినిచ్చింది

## బాజిరెడ్డి గోవర్ధన్ పదవీవిరమణ, సిబ్బంది ఆత్మీయ సన్మానం

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త :** టీఎస్ఆర్టీసి చైర్మన్‌గా పదవీ బాధ్యతలు నిర్వర్తించడం తనకెంతో సంతృప్తిని ఇచ్చిందని ఆ సంస్థ మాజీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఆర్టీసీ చైర్మన్‌గా పని చేసిన కాలం మరచిపోలేనిదని పేర్కొన్నారు. ఆర్టీసీ చైర్మన్‌గా రెండేళ్ల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఆర్టీసీతో తనకు అనుబంధం ఉందన్నారు. తాను, ఎండీగా సజ్జన్నార్ 18 రోజుల వ్యవధిలోనే బాధ్యతలు స్వీకరించామనీ, ఆ సమయంలో ఎన్నో సవాళ్లు తమకు స్వాగతం పలికాయని గుర్తు చేశారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూనే సంస్థ బాగుండాలనీ, 45 వేల ఉద్యోగులకు భరోసా కల్పించాలని అనునిత్యం తపించామని చెప్పారు. తన పదవీ కాలంలోనే ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. అధికారులు, ఉద్యోగుల సమష్టి కృషితోనే సత్ఫలితాలు వస్తున్నాయనీ, ఈ సందర్భంగా తోడ్పాటు అందించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ఎండీ సజ్జన్నార్ మాట్లాడుతూ చైర్మన్‌గా బాజిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నడూ లేని విధంగా సంస్థ సాహసోపేత నిర్ణయాలు తీసుకుందని గుర్తు చేశారు. తాను రాజకీయ నాయకుడిలా కాకుండా సంస్థతో మమేకమై పనిచేసి సంస్థను ముందుకు నడిపించారని పేర్కొన్నారు. గత రెండేళ్లలో దాదాపు రూ.1600 కోట్ల నష్టాన్ని తగ్గించామని చెప్పడానికి తనకెంతో సంతోషంగా ఉందన్నారు. సంస్థ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారనీ, ఫలితంగానే సంస్థలోని ప్రతీ ఉద్యోగికి 1వ తేదీనే జీతాలను సంస్థ ఇస్తోందని ఈ సందర్భంగా సజ్జన్నార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీవోవో డా.వి.రవీందర్, జేడీ సంగ్రామ్‌సింగ్‌జి, ఈడీలు మునిశేఖర్, పురుషోత్తం, వెంకటేశ్వర్లు, వినోద్‌కుమార్ నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అగ్నివీర్‌ల పాసింగ్‌ఔట్ పెరేడ్



కమాండెంట్ నుంచి బ్యానర్‌ను అందుకుంటున్న అగ్నివీర్

**హైదరాబాద్ (అల్వాల్), అక్టోబరు 3, ప్రభాతవార్త:** రెండవ బ్యాచ్ అగ్నివీర్‌ల పాసింగ్ అవుట్ పరడ్ మంగళవారం జరిగింది. నగరంలోని మోహిదీపట్నం ఆర్టిలరీ సెంటర్‌లో 2700 మంది 31 వారాలు పాటు శిక్షణ పొందారు. పాసింగ్ అవుట్ పరడ్‌కు ముఖ్య అతిధిగా తెంగాణా, ఆంధ్ర సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాం డింగ్ అధికారి మేజర్ జనరల్ రాకేష్ మనోచా విచ్చేసి పెరేడ్‌ను పర్యవేక్షించారు. శిక్షణ పూర్తి చేసుకున్న అగ్నివీర్‌లు దేశంలోని వివిధ ప్రాంతాల్లో గల ఆర్టిలరీ యూని ట్‌లులో పూర్తి స్థాయి సైనికుడిగా విధులులో చేరుతారు. అగ్నివీర్‌లు దేశ రక్షణ కోసం క్రమశిక్షణతో కూడిన విధులను నిర్వర్తిం చాలని మేజర్ జనరల్ రాకేష్ మనోచా కోరారు. ఈ కార్యక్రమంలో అగ్నివీర్‌లు కుటుంబ సభ్యులు సీనియర్ సైనికాధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్‌లకు సముచిత ప్రాధాన్యం కల్పించాలి

## ఆర్టీసి జెఎసి కన్వీనర్ హనుమంతు ముదిరాజ్

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ముదిరాజ్‌లకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని టీజేఎంయూ ప్రధాన కార్యదర్శి, ఆర్టీసీ జేఎసి కన్వీనర్ హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు. తెలంగాణలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్‌లకు వచ్చే ఎన్నికల్లో సముచిత ప్రాధాన్యం కల్పించాలని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం టీ పీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కొల్లూరు జగన్మోహన్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, గంటా సత్యం ముదిరాజ్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, యూత్ వింగ్ అధ్యక్షుడు సురేశ్ ముదిరాజ్‌తో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో ముదిరాజ్ అత్యధిక సంఖ్యలో ఉన్నారనీ, అయినప్పటికీ రాజకీయంగా అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా, రాజకీయంగా వెనకబడి ఉన్న ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏకు మార్చాలనీ లేనిపక్షంలో ముదిరాజ్‌లకు 10 శాతం రిజర్వేషన్లను ప్రత్యేకంగా కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని చాలా నియోజకవర్గాలలో ముదిరాజ్‌లు అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించే శక్తిగా ఉన్నారనీ, ఈ నియోజకవర్గాలలో ముదిరాజ్‌లకు ఎక్కువ సీట్లు కేటాయించాలని ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ రేవంత్ రెడ్డిని కోరారు.




జలసౌధ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

# 5 శాతం ఐఆర్ ఒప్పుకోం.. 40 శాతం ఇవ్వాల్సిందే

## తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు ఐదుశాతం మధ్యంతర భృతి (ఇంటిరియం రిలీఫ్ ) ప్రకటించి జీవో 133 విడుదల చేసిందని దీన్ని ఎట్టిపరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం స్పష్టం చేసింది. ఈమేరకు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా పలుప్రభుత్వ కార్యాలయాల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఎర్రమంజిల్ జలసౌద వద్ద జరిగిన కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బిసి మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రమ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద మూడు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయని ఈమూడు డిఏలు కలిపి 11 శాతం రావాల్సి ఉందన్నారు. 11శాతాన్ని పెండింగ్‌లో ఉంచుకుని 5శాతం ఐఆర్ ఇవ్వడం అంటే ఉద్యోగులను అవమానించడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఐఆర్‌జీవోను రద్దు చేసి 40శాతం ఐఆర్‌తో కొత్తజీవో ఇవ్వాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లింపు తక్షణమే విడుదల చేయాలన్నారు. లేకుంటే రాష్ట్రంలోని బిసి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,పెన్షనర్ల సంఘాలను ఐక్యం చేసి పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిసిమహిళా సంఘం అనురాధ, ఉపధ్యక్షులు శామీమ్, బిసి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు చక్రధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికిరణ్‌గౌడ్, మేడ్చల్ కన్వీనర్ ప్రేం సాగర్, ఉమా మహేశ్వర్ ,సెక్రటరీ నాయకోటి రవి, మెదక్ కన్వీనర్ లింగం మహేష్ తదితరులు పాల్గొన్నారు.




నారాయణగూడ చౌరస్తాలో బ్లాక్‌డేను పాటిస్తున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

# రైతుల మరణానికి నిరసనగా బ్లాక్‌డే పాటించిన రైతు, కార్మిక సంఘాలు

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 3, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరిలో నలుగురు రైతులు, విలేకరి మరణానికి కారణమైన అజయ్‌కుమార్ మిశ్రాను మంత్రి వర్గం నుంచి తొలగించాలని, రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస మద్దతు ధరల చట్ట చేయాలని డిమాండ్ చేస్తూ రైతు, కార్మిక సంఘాలు మంగళవారం నారాయణగూడ చౌరస్తాలో నల్ల జెండాలతో 'బ్లాక్ డే ' కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ సందర్భంగా టి.సాగర్, పశ్యపద్మ, (సంయుక్త కిసాన్ మోర్చా), బాలమల్లేష్ (బికెఎంయు), ఎస్.బాల్‌రాజ్ (ఏఐటియుసి), పాలడగు భాస్కర్, జె.వెంకటేష్ (సిఐటియు) సూర్యం (ఐఎఫ్‌టియు) తదితరులు మాట్లాడుతూ లఖింపూర్‌లో అజయ్‌కుమార్ మిశ్రా కారణంగా అన్యాయం నలెగురు రైతు నాయకులు, ఒక విలేకరి చనిపోయారని, ఇందుకు కారణమైన కేంద్ర హోంశాఖ సహాయమంత్రిని ఆయన కుమారుడిపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, శోభన్, ధర్మానాయక్, ఎస్.రమ, కిషోర్, ప్రేమ్‌పావని, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలకు పోలీసు అధికారులు సంసిద్ధంగా ఉండాలి



పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరిస్తున్న డిఐజి రమేశ్‌నాయుడు

- రాజన్న సిరిసిల్ల జోన్ డిఐజి రమేశ్‌నాయుడు

**మెదక్ అర్బన్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల బందోబస్తుకు పోలీసు అధికారులందరూ సంసిద్ధంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జోన్ డీఐజీ రమేష్ నాయుడు అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా నూతన పోలీస్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్‌లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న వివిధ విభాగాలను సందర్శించి జిల్లాలో నమోదవుతున్న కేసుల గురించి డీఐజీ రమేష్ నాయుడు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మస్థాయిలో ప్రణాళికలు తయారు చేయాల్సి ఉంటుందని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలని, ఓటరు జాబితా, ఎన్నికల సంఘం స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు జారీ చేసిన మార్గదర్శకాల సముదాయం మోడల్ ప్రవర్తనా నియామవళి, ఎన్నికల తేదీలు ప్రకటించిన రోజు నుండి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు పాటించాల్సిన అంశాలు, ఎన్నికల నిర్వహణలో పోలీసుల పాత్ర, భద్రతా దళాల డిప్లాయ్‌మెంట్, నామినేషన్ దాఖలు నుండి ప్రచార పర్వం, పోలింగ్ రోజు నిర్వహణ తదితర అంశాలపై చేపట్టే ప్రణాళికలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రచార వ్యవధి నియంత్రణ, మోడల్ ప్రవర్తనా నియమావళి చట్టం, నియమావళి ఉల్లంఘనకు భారతీయ శిక్షా స్మృతి, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 వంటి వివిధ చట్టాల అమలు, సమస్యలు సృష్టించే వ్యక్తుల బైండోవర్ మొదలైన అంశాలను సిబ్బందికి కూలంకుశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ఫణీంద్ర, తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌బీ సీఐ సందీప్‌రెడ్డి, జిల్లా సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## నాని 'హాయ్ నాన్న' సెకండ్ సింగిల్

పాన్ఇండియా మూవీ హాయ్ నాన్న .. మ్యూజికల్ గాల చార్ట్ బస్టర్ నెంబర్ సమయమాతో ప్రారంభం అయ్యింది.. ఈపాట లీడ్‌పెయిర్ నాచురల్ స్టార్ నాని, మృణాల్ ఠాకూర్ మధ్య బ్యూటిఫుల్ కెమిస్ట్రీని చూపించింది.. ఈచిత్రంలో సెకండ్ సింగిల్ గాజుబొమ్మ... అక్టోబర్ 6న విడుదల కానుంది.. నాని, కియారా ఖన్నా ముచ్చటగా మాట్లాడుకుంటున్న వీడియో ద్వారా



ఇదేవిషయాన్ని అనౌన్స్‌చేశారు.. అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంతో శౌర్యున్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగత నిర్మిస్తున్నారు. డిసెంబర్ 21న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## థియేటర్లలోకి రాబోతున్న 'యూనివర్సిటీ'



స్నేహచిత్ర పిక్చర్స్ బ్యానర్‌పై ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం యూనివర్సిటీ.. అక్టోబర్ 13న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రసాద్ ల్యాబ్‌లో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఆర్ నారాయణమూర్తి మాట్లాడుతూ, ఈసినిమాలో 6 పాటలు ఉంటాయని, దివంగత గద్దరన, జలదంకి సుధాకర్, వేల్పుల నారాయణ, మోట పలుకుల రమేష్, ములుగు వినయ్ గొప్పగా రాశారన్నారు. పేపరు లీకేజీఉల, గ్రూప్-1,2 వంటి ఉద్యోగ ప్రశ్న పత్రాల్లోనూ పేపరు లీకేజీలు, ఇలా అయితే విద్యార్థుల భవిష్యత్ ఏంకావాలి... నిరుద్యోగుల జీవితాలు ఏమైపోవాలని అన్నారు. విద్యావ్యవస్థ ఛిన్నాభిన్నం అయితే మొత్తం వ్యవస్థ కుప్పకూలిపోతుందన్నారు..యువత జీవితాన్ని బంగారుబాటగా మార్చాలని, వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పేచిత్రమే యూనివర్సిటీ అన్నారు. కార్యక్రమంలో కెమెరా మెన్ బాబూరావుదాస్, ఎడిటర్ మాలిక్, సింగర్, లిరిసిస్ట్ విజయ్ పాల్గొన్నారు.

## 'చిన్నా'మూవీ నా డ్రీమ్: సిద్ధార్థ్


నటుడు సిద్ధార్థ్ సరికొత్త పాత్రలో నటించిన చిత్రం చిన్నా. ఎమోషనల్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది..ఎటాకి సంస్థ నిర్మించింది.. ఏషియన్ సినిమాస్ ద్వారా తెలుగులో విడుదలకానుంది.. చిన్నానకి, అతని అన్నయ్య కూతురుకి మధ్య ఉన్న అందమైన అనుబంధాన్ని చూపించే చిత్రమిది.. ఈ చిత్రానికి అరుణ్‌కుమార్ దర్శకత్వం వహించారు.. మంగళవారం ఈచిత్రం ప్రీరిలీజ్



ఈవెంట్‌ను హైదరాబాద్‌లోనిర్వహించారు. హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ,చిన్నా సినిమా నా లైఫ్ డ్రీమ్ అన్నారు. దీన్ని చేయటానికి నాకు 22 సంవత్సరాలు పట్టిందన్నారు.. ఇదే విషయాన్ని మా గురువుగారు మణిరత్నంగారికి కూడచెప్పానన్నారు.. నా కెరీర్‌లోనే బెస్ట్ మూవీ అనానరు. కార్యక్రమంలో ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి. హెడ్ జాన్వీ, రైటర్‌కృష్ణకాంత్, దర్శకుడు అరుణ్ కుమార్ తదితరులు మాట్లాడారు.

## రవితేజ కెరీర్‌లో మైలురాయి.

మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్‌అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ క్రేజీ కాంబినేషన్‌లోరాబోతున్నచిత్రం 'టైగర్ నాగేశ్వరరావు'. పాన్‌ఇండియా మూవీగా విడుదల కానుంది.. ఈచిత్రం సుపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అక్టోబర్ 20న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో యాక్షన్ కొరియోగ్రఫీ అందించిన



రామ్‌లక్ష్మణ్ మీడియాతోమాట్లాడారు. వారి మాటల్లోనే.. మేం కూడ స్టువర్ట్ పురం ప్రాంతంలోనే పుట్టిపెరిగాం.. టైగర్ నాగేశ్వర రావు గురించి చిన్నపుడు ఊళ్లో కథలు కథలుగా చెప్పుకునే వారు. .రవితేజ గారు కూడ ఈ క్యారెక్టర్‌కు యాప్ట్ అయ్యారు. అన్ని కథకు బాగా కుదిరాయి.. ఇందులో యాక్షన్‌ను రియలిస్టిక్‌గా కంపోజ్‌చేశాం.. ఎన్నో చిత్రాలకు పనిచేశాం. కానీ ఈ చిత్రం మాకు కొత్త అనుభూతినిచ్చింది.. చీరాల ప్రాంతంలోని జీడి తోటల్లోనే కొన్ని యాక్షన్ సీన్స్ కంపోజ్ చేశాం. రవితేజగారితో ఎన్నో సినిమాలు పనిచేశాం... టైగర్ నాగేశ్వరరావు మాత్రం మాకు కొత్త అనుభూతి.. రవితేజగారి బాడీ లాంగ్వేజ్ ఈ పాత్రకు పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యింది. ఆయన ఫిట్నెస్ అద్భుతంగా ఉంటుంది.. సినిమా కోసం ఆయనచాలా హార్డ్‌వర్క్‌చేశారు.. ఆయనకు ఈచిత్రం ఒక మైలురాయి అవుతుందనే నమ్మకం ఉంది..



## హిందీలోకి ఎంట్రీ ఆనందంగా ఉంది: రవితేజ

మరో 17 రోజుల్లో టైగర్స్ హంట్ ప్రారంభం అవుతుంది.. మాస్ మహారాజా రవితేజ టైటిల్ రోల్‌లో, వంశీ దర్శకత్వంలో రూపొందిన పాన్‌ఇండియా మూవీ టైగర్ నాగేశ్వరరావు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ నిర్మించింది.. అక్టోబర్ 20న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.. అభిషేక్ అగర్వాల్ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.. తాజాగా ట్రైలర్ విడుదలను ముంబైలో గ్రాండ్ ఈవెంట్ నిర్వహించారు.. రవితేజ మాట్లాడుతూ, టైగర్‌నాగేశ్వరరావుతో హిందీలోకి రావటం ఆనందంగా ఉందన్నారు.. హిందీకి తానే డబ్బింగ్ చెప్పానని తెలిపారు. ఈచిత్రం తప్పకుండా అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. అనుపమ్ ఖేర్ మాట్లాడుతూ, మంచి టీంతో కలిసి ఈసినిమా చేశామని అన్నారు. అభిషేక్ గ్రేట్ ప్రొడ్యూసర్ అని అన్నారు. ఈచిత్రంతో దర్శకుడు వంశీ



జీవితమే మారిపోతుందన్నారు.. ఇపుడు సౌత్, నార్త్ అనే తేడా లేదన్నారు. ఇప్పుడంతా ఇండియన్‌సినిమా అన్నారు. ఈచిత్రం కచ్చితంగా అందరినీ అలరిస్తుందన్నారు. నిర్మాత అభిషేక్ అగర్వాల్ మాట్లా డుతూ, రవితేజగారితో సినిమా చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు.. మాపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన రవితేజ గారికి ధన్యవాదాలు అన్నారు. దర్శ కుడు వంశీ చాలా హార్డ్‌వర్క్ చేశారన్నారు. అనుపమ్‌ఖేర్ గారు మా ఫ్యామిలీ మెంబర్ లానే ఉంటారన్నారు.. చాలా ప్యాషన్‌తో ఈసినిమాను తీశామని, తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందని చెప్పారు. కార్యక్రమంలో దర్శకుడు వంశీ, గాయత్రి, రేణు దేశాయ్,జిషు సేన్ గుప్తా తదితరులు మాట్లాడారు.




న్యూ ఫొటోషూట్ నూపుర్ సనన్

నవీన్ చంద్ర,స్వాతిరెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'మంత్ ఆఫ్ మధు'. శ్రీకాంత్‌నాగోతి దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం అక్టోబర్ 6న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో హీరో నవీన్ చంద్ర మీడియాతో మాట్లాడారు.

### సహజత్వం ఉట్టిపడేలా



**ఈచిత్రం ఎలా మొదలైంది?**

దర్శకుడు శ్రీకాంత్‌తో 'భానుమతి అండ్ రామకృష్ణ' చేశాను.. ఈచిత్రానికి మంచి పేరు వచ్చింది.. ఈసినిమా తర్వాత ఆయనకు కూడ కొన్ని ప్రాజెక్టులు వచ్చాయి.. మేం ఇద్దరం కలిసి మరో సినిమా చేయాలని అలోచన ఉన్నప్పటికీ నేను అప్పటికే చాలా సినిమాలు, వెబ్‌సిరీస్‌లతో బిజీగా ఉన్నాను.. తర్వాత ఏం చేస్తున్నావని ఓసారి అడిగితే.. ఓ రెండుకథలు అనుకుంటున్నానని చెప్పారు.. ఇందులో మంత్ ఆఫ్‌మధు నాకు నచ్చింది.. అలాంటి పాత్ర నేను చేస్తేబాగుంటుందని అన్పించింది.. వెంటనే ఓకే చెప్పాను.. అలా ఈసినిమా మొదలైంది.

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

సహజత్వానికి దగ్గరగా ఉండే పాత్రలో కన్పిసానతను. నా పాత్ర పేరు మధుసూదనరావు.. చదువుకుంటున్న రోజుల్లోఫ్రెండ్స్, అతన్ని హీరోగా చూస్తుంటారు.. అయితే కాలం గడిచిన కొద్దీ ఎవరి జీవితాల్లోకి వారు వెళ్లిపోతారు.. మధు మాత్రం అదే స్టేట్‌ఆఫ్‌మైండ్‌లో ఉంటాడు.. మందు, సిగరెట్‌కు అలవాటుపడిపోతాడు.. ఒకరి కింద ఉద్యోగం చేయాలని ఉండదు. తనకీ డబ్బుపై కూడ ఆశలేదు..తనకు ఏలక్ష్యం ఉండదు.. ఏబాధ్యత తీసుకోడు.. కథ నచ్చి ఎంచుకున్న సినిమా ఇది.. చాలా స్పెషల్ మూవీ..

**అమెరికా నుంచి వచ్చిన అమ్మాయి మధు పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో మధుమతి పాత్ర యుఎస్‌ఎన్నారై.. తను అక్కడే పుట్టిపెరిగిన అమ్మాయి.. అక్కడ చాలా ఇండిపెండెంట్‌గా పెరుగుతారు.. అక్కడ కల్చర్‌కి అలవాటు పడిన వారికి ఇండియా కల్చర్‌కి తగ్గట్టు బిహేవ్ చేయమని చెప్పటం కష్టం.. ఆ అమ్మాయి యుఎస్‌లో ఎలా ఉంటుందో ఇక్కడ కూడ అలాగే ఉంటుంది.

**స్వాతి పాత్ర ఎలా ఉంటుంది?**

తను తెలుగు అమ్మాయిలా కన్పిస్తుంది.. తెలుగు అమ్మాయిని రిప్రజెంట్ చేస్తుంది. ఆ పాత్రలో పెయిన్ ఉంటుంది. ఈకథ చాలా యూనిక్‌గా ఉంటుంది.. ఈసినిమాలో పాత్రల ప్రయాణం, వారి చాయిస్‌లని చూపించబోతున్నాం.

**నటుడిగా మీ గోల్ ఏంటి?**

మంచి పాత్రలుచేయాలి.. మంచి కథలు చెప్పాలి.. ప్రస్తుతం నటుడిగా బిజీగా ఉన్నాను.. హీరోగా ఆరు సినిమాలు విడుదలకు ఉన్నాయి.. క్యారెక్టర్‌గా ఐదు, విలన్‌గా మూడు, సినిమాలు పూర్తయ్యాయి...రకరకాల సినిమాలు, పాత్రలు వస్తున్నాయి.

## సర్‌ప్రైజ్‌లు ఉంటాయి

నైట్రో స్టార్ సుధీర్‌బాబు, హర్షవర్ధన్ దర్శకత్వంలో చేస్తున్న యూనిక్ యాక్షన్‌థ్రిల్లర్ మామా మశ్చీంద్ర.. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పిపై నిర్మాతలు సునీల్‌నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు నిర్మించారు.. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిన ఈచిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారంగ్ సృష్టి సమర్పిస్తున్నారు. అక్టోబర్ 6న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహిం చారు.. హీరోలు శర్వానంద్, విశ్వక్‌సేన్, శ్రీవిష్ణు, డైరెక్టర్ శేఖర్ కమ్ముల ముఖ్యఅతిథులుగాపాల్గొన్నారు. చిత్ర హీరోసుధీర్‌బాబు మాట్లాడుతూ, తనకు నటుడిగా జీవితాన్ని ఇచ్చిన సూపర్‌స్టార్ కృష్ణగారికి కృతజ్ఞతలు అని తెలిపారు. ఆయన ఆశీస్సులు ఎపుడూ ఉంటాయని నమ్ముతున్నానని అన్నారు. ఈచిత్రం కథ నచ్చి సినిమా నిర్మించిన నిర్మాతలకు కృతజ్ఞతలు అని తెలిపారు.మంచి సినిమా చేశామన్నారు. నారాయణ్‌దాస్ నారంగ్‌ను గుర్తుచేసు కుంటున్నామని అన్నారు. ఈసినిమాను ఆయనకు అంకితం చేయచ్చని అనుకుంటు


**'మామా మశ్చీంద్ర' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సుధీర్‌బాబు**



న్నామని తెలిపారు..ఈషా చక్కగా నటించిందన్నారు.దర్శకుడు హర్ష ఇందులో కీలక పాత్రచేశారన్నారు. కథలో ప్రతి 10 నిముషానికో మలుపు ఉంటుందన్నారు. ఈసినిమా తనుకు చలా బాగా నచ్చిందన్నారు. కచ్చితంగా అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు.. కథ యూనిక్‌గా ఉంటూ, మన ఒత్తిళ్లను మర్చిపోయేలా ఉంటుందన్నారు. అందరనీ అలరిస్తుందన్నారు. చిత్ర దర్శకుడు హర్షవర్ధన్ మాట్లాడుతూ, ఈచిత్రంలో అన్ని ఎలిమెంట్స్ ఉంటాయని తెలిపారు.మంచి మ్యూజిక్, మంచి ప్రేమకథ ఉంటుందన్నారు. ఒక అమ్మకి, సంబంధించిన కథ అని, తండ్రి కూతుళ్ల కథ అన్నారు. చాలా చక్కని ఎమోషన్స్ ఉంటాయన్నారు.మనం లాగే ఈచిత్రాన్ని ఆదరిస్తారనేనమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో నిర్మాత పుస్కూర్ రామ్మోహన్‌రావు, అశోక్ గల్లా, రామ్ అబ్బరాజు, హీరోయిన్ ఈషా రెబాబ్బ, మిర్నాళిని రవి తదతరులు మాట్లాడారు.

## నవ్వుల హంగామా ఖాయం

యువ నటీనటులు నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, శ్రీగౌరి ప్రియారెడ్డి,అవంతిక సనీల్‌కుమార్, గోపికా ఉద్యాన్‌ల కామెడీ ఎంటర్‌టైనర్ మ్యాడ్... అక్టోబర్6న ఈచిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది..కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై హారిక సూర్యదేవర, సాయిసౌజన్య





సంయుక్తంగా నిర్మించారు.. మంగళవారం ఈచిత్రానికి సంబంధించి ట్రైలర్‌ను ప్రముఖ హీరో జూనియర్ ఎన్టీఆర్ విడుదల చేశారు.. వినోదంతో నిండిన ఈ ట్రైలర్ తనకు ఎంతగానో నచ్చిం దని తెలిపారు. మూవీ టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. ప్రధాన నటు లు సంగీత్ శోభన్, రామ్ నితిన్, గోపికా ఉద్యన్ మీడియాతో ముచ్చటించారు.

# ముఖాన్ని మెరిపించే ఫేషియల్ !




ముఖాన్ని అందంగా మెరిపించడానికి వివిధ రకాల ఫేషియల్స్‌కు ప్రయత్నించడం తెలిసిందే ఈ క్రమంలో బాగా ప్రాచుర్యం పొందిన ఫేషియల్స్‌లో ఆక్సిజన్ ఫేషియల్ కూడా ఒకటి. తక్కువ సమయంలో మోమునకు మెరిపించుకోవడానికి ఉపయోగపడే ఈ విధానం ద్వారా చర్మానికి చేకూరే ప్రయోజనాలు కూడా చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు.

**అసలేంటీ ఫేషియల్ ...** అతి తక్కువ సమయంలోనే చర్మానికి మెరుపును అందించడానికి తోడ్పడే వివిధ రకాల ఫేషియల్స్‌లో ఆక్సిజన్ ఫేషియల్ కూడా ఒకటి. ఇందులో భాగంగా గాఢత ఎక్కువగా ఉండే ఆక్సిజన్ పరమాణువులను ముఖం, మెడ వంటి బయటకు కనిపించే భాగాలపై స్ప్రే చేస్తారు. విటమిన్లు, ఖనిజాలు, అత్యవసర పోషకాలు. వివిధ మొక్కల సారం.. వంటి వాటితో కూడిన ఈ స్ప్రే చర్మాన్ని మృదువుగా మార్చడంతో పాటు ముఖం ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తుంది. అంతేకాదు చర్మంలోని ప్రది కణానికి ఆక్సిజన్‌ను అందించి లోపలి నుంచి మెరుపును అందిస్తుంది అంటున్నారు నిపుణులు.

**ప్రయోజనాలెన్నో.....** ఎలాగైతే స్వచ్ఛమైన ఆక్సిజన్ మనకు ఆరోగ్యాన్ని అందిస్తుందో.. అలాగే ఆక్సిజన్ ఫేషియర్ కూడా చర్మ ఆరోగ్యాన్ని పెంచి మోముకు అందాన్ని చేకూర్చుతుంది. లైట్, సీరం, మసాజ్.. ఇలా మూడంచెల విధానం ద్వారా చేసే ఈ సౌందర్య చికిత్స వల్ల ఇంకా చాలా ఉపయోగాలే ఉన్నాయట.



- చర్మ సౌందర్యాన్ని పెంపొందించడంలో కొలాజెన్ పాత్ర ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇది చర్మానికి సాగే గుణాన్ని అందించి వయసు పైబడిన ఛాయలఉ దరిచేరకుండా కాపాడుతుంది. అయితే ఇలా అందాన్ని పెంపొందించుకోవాలంటే చర్మంలో కొలాజెన్ ఉత్పత్తి సక్రమంగా జరగాలి. అందుకు ఆక్సిజన్ ఫేషియల్ ఎంతగానో దోహదం చేస్తుంది.
- ఆక్సిజన్ ఫేషియల్ చర్మంపై పేరుకున్న, జిడ్డు, మలినాలు, మృతకణాలు వంటివి తొలగించడంలో సహాయపడుతుంది. అంతేకాదు.. ఇది మూసుకుపోయిన చర్మరంధ్రాలను తెరిచి చర్మ ఛాయను రెట్టింపఉ చేస్తుంది. అలాగే ఈ పద్ధతి చెంపలకు సహజసిద్ధమైన ఫేష్‌లా కూడా పనిచేస్తుంది.
- కాలుష్యం, వాతావరణ మూర్పులు, వంటి వాటి వల్ల చర్మం తేమను కోల్పోవడం సహజమే. ఫలితంగా వివిధ రకాల సౌందర్య సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉంటుంది మరి. అలా జరగకకుండా చర్మం తిరిగి తేమను సంతరించుకోవాలంటే అది ఆక్సిజన్ ఫేషియల్‌తోనే సాధ్యపడుతుంది. ఇది చర్మం లోపలలి పొరలకు తేమనఉ అందించడంతోపాటు చర్మపు పిహెచ్ స్థాయుల్ని అదుపులో ఉంచుతుంది. తద్వారా ఎలాంటి సౌందర్యపరమైన సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తపడవచ్చు.
- చాలామంది అమ్మాయిలు ఎదుర్కొనే సౌందర్యపరమైన సమస్యలోన్ల మొటిమలు ప్రధానమైనవి మరి. ఈ సమస్య నుంచి బయటపడేందుకు కూడా ఆక్సిజన్ ఫేషియల్ ఒక చక్కటి మూర్గం.
- . ఎలాంటి చర్మ సమస్యలైన త్వరగా నయం చేసే గుణం ఈ ఫేషియల్‌కు ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.



**ఫేషియల్ తర్వాత ఈ జాగ్రత్తలు....** సాధారణంగా ఫేస్‌ప్యాక్, ఫేషియల్ చేసుకున్నప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అప్పుడే సరైన సౌందర్య ప్రయోజనాలను పొందగలుగుతారు. అలాగే ఆక్సిజన్ ఫేషియల్ చేయించుకున్న తర్వాత కూడా కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

- . ఆక్సిజన్ ఫేషియల్ చేయించుకున్న తర్వాత చర్మానికి ఎండ తగలకూడదు. కాబట్టి, బయటకు వెళ్లినప్పుడఉ చర్మాన్ని వస్త్రంతో కవర్ చేసుకోవాలి. కుదరకపోతే సన్‌స్క్రీన్‌ను అప్లై చేసుకోవచ్చు. అలాగే చర్మంపై డస్ట్ పడకుండా జాగ్రత్త పడాలి.
- . ఈ ఫేషియల్ తర్వాత కనీసం 6 నుంచి 7 గంటల వరకు రోజువారీ స్కిన్ కేర్‌కు దూరంగా ఉండాలి. ఒక రోజు వరకు చర్మానికి బ్లీచ్ ఉపయోగించకూడదు.
- కొన్ని సందర్భాల్లో జుట్టు ముఖానికి తగులుతుంది. దీనివల్ల కూడా ఫేషియల్ ప్రయోజనాలు దక్కవు. కాబట్టి, జుట్టు ముఖానికి తగలకుండా ముడి వేసుకోవాలి. అలాగే కొన్ని గంటల వరకు ఎలాంటి మేకప్ వేసుకోకూడదు.
- పడుకునేటప్పుడు శాటిన్ పిల్లో కవర్లను ఉపయోగించడం మంచిది. ఇవి మృదువుగా ఉండడం వలన్ల చర్మంతోపాటు జుట్టుకు పలు ప్రయోజనాలు చేకూతాయి. ఇక కొన్ని రోజుల వరకు కెవమికల్ పీల్ ఉపయోగించక పోవడం ఉత్తమం. ❑

# వినూత్న బోధనతో జాతీయ అవార్డు

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందించడం పరిపాటే ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా ఈ పురస్కారానికి 75 మందిని ఎంపిక చేశారు. ఈ అవార్డు గ్రహీతల్లో 21 మంది మహిళా టీచర్లున్నారు. వారిలో ఎపి, తెలంగాణల నుంచి ఒక్కొక్కరికి చొప్పున మహిళా ఉపాధ్యాయులు ఈ అవార్డు అందుకున్నారు.

**పాఠాలే పాటలుగా..** సాధారణంగా పిల్లలకు టీచర్ అంటే ఒక రకమైన భయం ఉంటుంది. ఈభయంతోనే టీచర్ వస్తుందనగానే తరగతిలో ఎక్కడి వాళ్లక్కడ కూర్చుండిపోతారు. కానీ మురహరరావు ఉమాగాంధీ అనే టీచర్ మాత్రం స్కూల్లోకి అడుగుపెడుతుందనగానే..పిల్లలంతా ఆమె చుట్టూ చేరిపోతారు. ఎందుకో తెలుసా.. ఆమె ఆసక్తిగా చెప్పే పాఠాలు నేర్చుకోవడానికి! ఆమె అన్నా, ఆమె వినూత్న విద్యాబోధన అన్నా విద్యార్థులకు అంత ఇష్టం మరి! ప్రస్తుతం విశాఖపట్నం లోని జివిఎంసి శివాజీనగర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తోన్న ఆమె. పాఠాల్ని పిల్లలకు ఇష్టమైన పాటలుగా మార్చి విద్యా బోధన చేస్తున్నారు. పిల్లలు చేసే అల్లరి పనులు, చిలిపి చేష్టల్ని గమనిస్తూ.. వాటిని పాటలుగా మార్చి పిల్లలు ముందు పాడి వినిపిస్తున్నారు. ఈ క్రమంలోనే చిన్నారుల్లో పాఠాలు నేర్చుకోవాలన్న ఆసక్తి పెరగడం గుర్తించారామె. గత 12 ఏళ్లుగా ఇదే తరహాలో విద్యా బోధన చేస్తోతన్న ఉమాగాంధీ 2014లో జిల్లా స్థాయిలో 2019లో రాష్ట్ర స్థాయిలో 'ఉత్తమ ఉపాధ్యాయురాలి'గా అవార్డులు అందుకున్నారు. ఇప్పుడు 'జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలి' పురస్కారం కూడా ఆమెను వరించింది. మా నాన్న స్ఫూర్తితో టీచర్ వృత్తిలోకి వచ్చాను. ఆయన కూడా పిల్లలకు ఆసక్తికరంగా విద్యాబోధన చేసేవారు. నేనూ అలాగే పిల్లలకు పాఠాలు చెప్పాలనుకున్నా. సీరియస్‌గా పాఠాలు చెప్తే వాళ్లు వినరు. అందుకే వాటిని పాటల రూపంలోకి మార్చి పాడి వినిపిస్తున్నా. ఇలా పుసనతకంలోని పాఠాలే కాదు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలు. జాతీయ వేడుకలు, వంటి ప్రత్యేక సందర్భాల్నీ పాటలుగా మలిచి విద్యార్థులకు వాటి గురించి సులభంగా అర్థమయ్యేలా చేసునతన్నా. మరోవైపు విద్యార్థులు చురుగ్గా, ఆరోగ్యంగా ఉండేందుకు వారితో యోగా, ధ్యానం చేయిస్తున్నా.. అంటోన్న ఉమాగాంధీ..పిల్లల కోసం పలు పుస్తకాలఉ కూడా రాశారు.

2010లో ఎంఫిల్ చేసి గోల్డ్ మెడల్ అందుకున్న ఆమె. 2016లో డాక్టరేట్ పొందారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా పాటలు, రాసి, పాడిన ఆమెను.. జీవిఎంసి గతేడాది స్వచ్ఛ పురస్కా రంతో సత్కరించి గౌరవించింది.

**బాలికల సంఖ్యను పెంచి...** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన ఉండదనేది చాలామంది భావన. ఈ ఆలోచనను తుడిచి పెట్టేస్తున్నారు నూగూరి అర్చన. మంచిరానయల జిల్లా రెబ్బెనపల్లి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తోన్న ఆమె. స్కూల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో సఫలీకృతురాలయ్యారు. ఉన్నట్లుండి బడి మానేస్తోన్న చిన్నారుల సమస్యల్ని తెలుసుకొని.. వాటిని పరిష్కరించడంలో



పాటు, ఆయూ పిల్లల తల్లిదండ్రుల్ని ఒప్పించి.. విద్యార్థుల్ని తిరిగి పాఠశాలలకు రప్పిస్తున్నా రామె. ఇలా 34 మంది



పిల్లలున్న ఆ పాఠశాల విద్యా ర్థుల సంఖ్యను 275 మందికి పెంచారు అర్చన. వీరిలో 103 మంది బాలికలు న్నారు. 2000 నుంచి ఇదే స్కూల్లో టీచర్‌గా పనిచేస్తోన్న ఆమె. తన జీతం నుంచి 25 శాతం గిరిజన పిల్లల అభివృద్ధికి కేటాయిస్తున్నారు. ఈ క్రమంలో కరాటే, డ్యాన్స్, పెయింటింగ్.. వంటి అంశాల్లో పట్టున్న నిపుణులతో తమ స్కూల్ విద్యార్థులకు ఆయా మెలకువలు నేర్పించడంతో పాటు.. రోడ్డు, రవాణా సదుపాయాల్లేక బడి మూనేస్తోన్న గిరిజన చిన్నారఉల కోసం ప్రత్యేకంగా ఆటోలు ఏర్పాటుచేసి.. వారి చదువుకు ఊతమిస్తు న్నారు. తమ స్కూల్లో చదివిన పిల్లలు. ప్రభుత్వ బోర్డింగ్ స్కూళ్లు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో సీటు సంపాదించేందుకు వీలుగా.. ముందు నుంచే వారికి సంబంధిత శిక్షణను ఇప్పిస్తున్నారు అర్చన. ప్రస్తుతం పిహెచ్‌డి చేస్తోన్నారు ఆమె. ❑

## చెలి చిట్కా



ఎంత ముచ్చటపడి చేయించుకున్నా.. కప్ బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవు తాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్రంతో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిపి పోతాయి. ❑

# మంచే అయినా మించొద్దు !

ఆరోగ్యంపై ఆసక్తి.. ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రభావం వెరసి రకరకాల విత్తనాలు డైట్‌లో చేసుకోవడం ఇప్పుడు మామూలైంది. తినడం మంచిదే! అయితే మోతాదు మించితే అనారోగ్యాలకి దారితీస్తాయంటారు నిపుణులు.

**అవిసెలు :** వీటిల్లోని ఫైటో ఈస్ట్రోజెన్ హార్మోనుల్లో అసమ తుల్యతను సరిచేస్తుంది నెలసరి తేడాలు, అధిక బరువు, గర్భధారణ సమస్యల్ని క్రమబద్ధీకరిస్తుంది. అయితే వీటిని స్పూనుకి మించి తతీసుకోకూడదు. లేదంటే వీటిలో కొద్ది పరిమాణంలో ఉండే సయానోజెనిక్ గ్లైకోసైడ్స్ మెటబాలిజంను దెబ్బతీస్తాయి.

**పొద్దుతిరుగుడు ...** వీటటిలోని ఒమెగా 6 ఫ్యాటటీ యాసిడున్న శరీరానికి ఎంత మేలు చేస్తాయో మోతాదు పెరిగితే రక్తపోటుకి కారణమవుతాయి. వీటినీ మితంగానే తినాలి.

**నువ్వులు :** నెలసరి మొదలయ్యాక అమ్మాయిలకు ఎక్కువ ఇచ్చే వాటిలోన్ల ఇదీ ఒకటి. దీనిలోని ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్‌లకు కాలిషియం అందిస్తాయి.



మెగ్నీషియం, ఇతర మిటమిన్ల రక్తవృద్ధికి సాయపడతాయి. నెలసరి సమయంలో ఇచ్చే అజీర్తికి మంచి మందు తక్షణ శక్తినీ ఇస్తాయి. వీటిని రోజూ ఒకటిన్నర స్పూను వరకూ తతీసుకోవ ❑

# చదువుతుంటే నిద్రొస్తుందా..

పిల్లలు ఎంతసేపైనా అల్లరి చేస్తారు. పుస్తకం తీయమంటే మాత్రం నిద్ర వస్తోందని చెబుతారు. పుస్తకంపైనే తూలిపడుతుంటారు. మీ ఇంట్లోనూ ఇదే పరిస్థితా? అయితే ఈ చిట్కాలు చూడండి.

- చదివేటప్పుడు నిటారుగా కూర్చోవాలి. దేనికీ చేరబడకూడదు. మంచం. సోఫాల మీద కూర్చొని చదివితే ఆ సౌకర్యానికి తెలియకుండానే నిద్రొచ్చేస్తుంది. అందుకే వవారు

ఒప్పించి రోజంతా వాటికి అతుక్కుపోతారు. అందుకే వీటికంటూ ప్రత్యేకంగా సమయానినన పెట్టుకో



చదువుకునే స్థలం వీటికి దూరంగా ఉండాలి. ప్రత్యేకంగా ఓ బల్లను కానీ, చదువుకునే గదిని కానీ కేటాయిస్తే మంచిది.

- టివి శబ్దాలు, ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల దగ్గరగా పుస్తకం పట్టుకుని కూర్చోనివ్వొద్దు. ఒక్క పది నిమిషాలు మమ్మీ అని మిమ్మల్ని

మనండి.


- రాత్రి పూట బోరింగ్ అనిపించే అంశాలు, సబ్జెక్టులు ఆసక్తిగా ఉండవు. అదే నచ్చిన వాటిని ఎంపిక చేసుకుని పుస్తకం పట్టుకుంటే ఎక్కువసేపు చదవొచ్చు.
- వేరే పుస్తకం పక్కన పెట్టుకుని రన్నింగ్ నోట్స్ రాసుకుంటే చదివింది గుర్తుంటుంది. రాయడం ఎక్సర్‌సైజ్ వల్ల నిద్రా దరిచేరదు. అందుకే ఈ అలవాటు తప్పనిసరి చేయాలి.
- చదివేటప్పుడు కునుకు రాకుండా ఉండటానికి ప్రొటీన్ బార్లు, చాక్లెట్లు, నట్స్ అందుబాటులో ఉంచండి. వీటివల్ల శరీరం తొందరగా నిసరదావస్థలోకి జారకోదు. వీటిని తినడం వల్ల శక్తి లభిస్తుంది. నిద్రపోయే ముందు తప్పకుండా బ్రష్ చేసుకోమనండి. ❑

# ఈ కాలంలో తినాల్సిన పండ్లు

**వర్షాకాలంలో** వచ్చే వ్యాధుల్ని ఎదుర్కొనేందుకు వ్యాధి నిరోధక శక్తిని పెంచే కొన్ని ప్రత్యేక పండ్లు తినాలి. చాలా మంది వర్షాకాలం వచ్చిందంటే చాఆ గరం గరం సమోస, మిర్చి బజ్జీలు లాగించాలి అనిపిస్తుంది. అయితే వర్షాకాల సీజన్‌లో రోగనిరోధక శక్తి పెంచుకునేం దుకు కొన్ని ప్రత్యేక పండ్లు తినాలి వర్షాకాలంలోవచ్చేవ్యాధులనుదూరంగాఉంచేందుకు మనకు అందుబాటులో ఉండే ఈ పండ్లు దోహదపడుతాయి

**నేరేడు :** వర్షాకాలంలో ఎక్కువగా దొరికేవి నేరేడు పండ్లు. నేరేడును పండ్లలో రాజు అని కూడా అంటారు. ఇందులో కేలోరీలు తక్కువగా ఉంటాయి. ఇనుము, ఫోలేట్, పొటాషియం విటమిన్లు అధికంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు నేరేడును తీసుకోవాలి. అజీర్తి సమస్యను ఇవి తగ్గిస్తాయి.

**దానిమ్మ :** రోగనిరోధక శక్తి పెంచడంలో దానిమ్మ కీలక పాత్ర పోషిస్తుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ రోజూ ఓ పండు తింటే ఆరోగ్యంగా ఉంటారు.



**యాపిల్:** వర్షాకాలంలో జీవక్రియల రేటు కాస్త నిదానంగా ఉంటుంది. దీంతో శరీరం కూడా చురుగ్గా ఉండదు. కావున యాపిల్ ముక్కలు తింటే ఆరోగ్యంగా, చురుగ్గా కూడా ఉంటాం.

**అరటి :** అరటిలో విటమిన్లూ, మిన రల్స్ అధికంగా ఉంటాయి. జీర్ణ వ్యవస్థ ను శుభ్రం చేసే శక్తి అరటికి ఉంది. అజీ ర్తి సమస్య ఉండదు. పిల్లలకు రోజూ ఓ పండు తిని పించాలి. దీంతో శరీ రానికి శక్తి అందడమే కాదు. పొట్ట నిండిన భావన కూడా కలుగుతుంది.

**బొప్పాయి:** విటమిన్ 'సి' అధికంగా లభించే బొప్పాయి కూడా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వానాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను దూరం చేస్తుంది. ఇందులో పీచు ఎక్కువ. అయితే బొప్పాయిని మితంగా తీసుకుం టేనే మంచిది. ❑

# అష్ట మహిషులు

శ్రీకృష్ణునికి అష్ట మహిషులు భార్యలు. అష్ట అంటే ఎనిమిది మంది. వీరి ఎనిమిది మంది గురించి పురాణాలలో ప్రస్తావన ఉంది. కృష్ణునికి అష్టమహిషులే కాక వారితో కలిపి పదహార వేల నూట ఎనిమిది (16108) మంది భార్యలు కలరు. వీరందరితోనూ శ్రీకృష్ణుడు సమానమైన భాగమును పంచుకున్నాడు. తన దైనందిన జీవితంలో ఎవరికీ, ఎప్పుడూ ఏ కష్టం రాకుండా లాలించి, పాలించిన శ్రీకృష్ణుడు ఒక్కడే. ప్రధానమైన విషయాలు అష్టమహిషులతో చర్చించినా అందరిని సమానంగా చూశాడు. అష్టమహిషులు ఎవ రనగా 1.రుక్మిణి, 2. సత్యభామ, 3. జాంబవతి, 4 నాగ్నజితి, 5. కాళింది, 6. లక్ష్మణ, 7. మిత్రవింద, 8. భద్ర.



వీరందరికి సంతానం కలిగినా, మిగిలిన పదహారు వేల నూరు మందికి కూడా ఒక్కొక్కరికి పదిమంది పుత్రులు కలరు. శ్రీకృష్ణుడు ఆత్మ సంతృప్తుడు. ఆయన ఎవరికి లోబడి ఉండలేదు. ఆదర్శ ప్రాయుడైన భర్తగా ప్రవర్తిస్తూ అందరిని అలరించుచుండెను. శ్రీకృష్ణుని ప్రతి ఒక్కరూ తమకే విధేయుడని తలంచుచుండిరి. కానీ శ్రీకృష్ణునికి ఎవరి పట్ల ఆకర్షణ లేదు. అందరితోనూ సమ యోచితముగా లౌక్యంగా మసలుకొనే వారు. ఏకకాలంలో అందరి హృద యాలలోను తిష్టవేసి ఆదరాభి మానా లు పొందారు. శ్రీకృష్ణుని భార్య లకు దాసీలున్ననూ, శ్రీకృష్ణుడు వారి గృహ ములకు వెళ్ళినప్పుడు వారి భార్యలే కృష్ణునికి ఘనస్వాగతమిచ్చి ఆదరించి, ప్రేమించేవారు. అందరి స్వాగతసత్కార ములను ప్రీతితో అందుకుని పదహారు వేల నూట ఎనిమిది మందిని సంతుష్టులను చేసింది. శ్రీకృష్ణ పరమాత్ముడే ఆయన అష్టమ హిషులకే భర్త అనడం సరికాదు. ❑

ఆధ్యాత్మికం

# షాపింగ్‌కు వెళుతున్నారా..

**అవసరం ఉన్నప్పటి కన్నా, బోర్ కొట్టినప్పుడు సరదాగా షాపింగ్ అంటూ కాలు బయటపెడుతుంటాం. ఈ అలవాటుతో అనవసర ఖర్చుల బారిన పడతాం.** ఇలా జరగకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఇంటికి కావలసిన లేదా వ్యక్తిగత, పిల్లల అవసరాలకు షాపింగ్ చేయాలనుకుంటే ముందుగా ఓ పట్టిక తయారుచేయాలి. అందులో అతనయవసరమైన వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. వచ్చే నెలలో కూడా తీసుకోవచ్చు. అనే వాటిని పట్టిక నుంచి కొట్టేయాలి. దాంతో కొనాల్సిన వస్తువుల సంఖ్యతోపాటు అదనపు ఖర్చుకు కళ్లెం వేయొచ్చు. అలాగే పట్టికలోని వస్తువులన్నీ ఒకేచోట దొరికితే మరీ మంచిది. పదిచోట్ల తిరుగఉతున్నప్పుడఉ కొత్త మోడల్స్ దుస్తులు లేదా యాక్సరీస్ వంటివి. అప్పటికి అనవసరమైనవి మనలలినన ఆకర్షిస్తాయి. దాంతో వాటినీ కొనాలనిపిస్తుంది. ఇదది ఖర్చును పెంచుతుంది. ముఖ్యమైన వాటిని మిస్ అవుతాం.



**బడ్జెట్‌తో...** బజారుకెళ్లేటప్పుడు బడ్జెట్ తప్పనిసరి. దానిని దాటకుండా జాగత్తపడుతూ షాపింగ్ చేయగలగాలి. ప్రతి నెలా ఆదాయం నుంచి ఇంటికి, పిల్లలకు కావాల్సిన వస్తువుల కోసం తీసిన నగదు నుంచి కొంత వీలైతే పొదుపు చేయాలి. ఇందుకు 50-30-20 నియమాన్ని పాటించాలి. 50% సామాన్లకు, 30 శాతాన్ని పిల్లలకు కావాల్సినవవి ఇప్పించడంతో షాపింగ్ ముగించాలి. బయటి ఆహారం కాకుండా వీలైనంత ఇంటి భోజనానినన పిల్లలకు అలవాటు చేస్తే ఆరోగ్యం సొంతమవుతుంది. ఖర్చు కూడా తగ్గుతుంది. మొత్తంపై 20 శాతాన్ని మిగల్చగలిగితే అనుకోకుండా ఎదురయ్యే అత్తయవసరాలకు వాటిని వినియోగించొచ్చు. లేదా పొదుపు ఖాతాలో చేర్చొచ్చు. నెలనెలా కట్టేయొచ్చనే ఆలోచనతో క్రెడిట్ కార్డు వంటివి వినియోగించకపోవడం మేలు. అప్పటికి అవసరం తీరినా, ఆ తర్వాత కార్డులో చెల్లించాల్సిన నగదుపై వడ్డీ, ఇతర చార్జీలు భారంగా మరే ప్రమాదం ఉంది. ❑

# ఆసియా క్రీడల 5000 మీటర్ల పరుగులో భారత్‌కు స్వర్ణం అందించిన పారుల్ చౌదరి




**హాంగ్జౌ, అక్టోబర్ 3:** ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ల హవా కొనసాగుతోంది. భారత లాంగ్ డిస్టెన్స్ రన్నర్ పారుల్‌చౌదరి 5000 మీటర్ల పరుగులో భారత్‌కు స్వర్ణం అందించింది. 28 ఏళ్ల పారుల్ చౌదరి. జపాన్‌కు చెందిన రిరికా హిరోనకా రజతం, కజకిస్థాన్‌కు చెందిన కరోలిన్ కిప్కిరూయ్ కాంస్యం దక్కించుకున్నారు. ఈ రేసులో పసిడి కాంతులు విరజిమ్మిన పారుల్ చౌదరి 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్ అంశంలో ఇప్పటికే రజతం సాధించింది. ఇవాళ్టి 5 వేల మీటర్ల రేసులో అద్భుత ప్రదర్శన కనబరిచిన పారుల్ రేసులో చాలా వరకు వెనుక ఉండిపోయింది. అయితే ఒక్కసారిగా పుంజుకున్న ఆమె ఫినిషింగ్ లైన్‌వరకు అదే ఊపు కొనసాగించింది. జపాన్ అథ్లెట్ హిరోనకాదే స్వర్ణం అని అందరూ భావించినా, అనూహ్యారీతిలో ఆమెను అధిగమించిన పారుల్ రేసులో విజేతగా నిలిచింది. ఈ స్వర్ణంతో భారత్ ఖాతాలోకి బంగారు పతకాల సంఖ్య 14కి పెరిగింది. ఓవరాల్‌గా 68 పతకాలతో భారత్ ఈ ఆసియా క్రీడల్లో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఆతిథ్య చైనా, జపాన్, దక్షిణ కొరియా వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.




ఆసియా గేమ్స్‌లో మంగళవారం మహిళల సింగిల్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో తైపేకి చెందిన వెన్‌చీ సూతో ఆడుతున్న సింధూ

# అదరగొడుతున్న భారత్ మహిళల హాకీ జట్టు




## ఆసియాక్రీడల్లో వరుసగా నాలుగో విజయం

**న్యూఢిల్లీ:** ఆసియా క్రీడలోన్ల బారత మహిళల హాకీ జట్టు తమ జోరును కొనసాగిస్తుంది. హాంకాంగ్‌తో జరిగిన చివర్ పూల్ మ్యాచ్‌లో భారత జట్టు 13-0 విజయం సాధించింది. ఇప్పటికే సెమీస్ బెర్త్‌ను ఖరారు చేసుకున్న టీంఇండియా ఈవిషయంతో తమ ఆత్మవిశ్వాసం మరింత పెంచుకుంది.

భారత జట్టులో వందనా కటారియా, దీపికా, దీప్‌గ్రేస్ ఎక్కా తలా మూడు గోల్స్‌తో అదరగొట్టారు. వీరు ముగ్గురుతోపాటు సంగీతా కుమారి రెండు గోల్స్, నవనీత్ కౌర్ ఒక్కగోల్ సాదించారు. కాగా ఫూల్ ఏలో భారత మహిళజట్టు 4విజయాలు సాధించి 10పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. కాగా ప్రతి పూల్ నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లున్ల సెమీఫైనల్‌కు అర్హత సాదించాయి. ఇక గురువారం జరగనున్న సెమీ ఫైనల్‌లో ఫూల్‌బి రన్నరప్‌తో భారత్ తలపడనుంది.

# సచిన్‌కు అరుదైన గౌరవం

## వన్డే ప్రపంచకప్‌కు గ్లోబల్ అంబాసిడర్‌గా నియామకం



**న్యూఢిల్లీ:** క్రికెట్ దిగ్గజం, భారతరత్న సచిన్ టెండూల్కర్‌కు ఆరుదైన గౌరవం దక్కింది. రెండురోజుల్లో ప్రారంభం కాన్ను పురుషుల వన్డే ప్రకంచకప్ 2023కు గ్లోబల్ అంబాసిడర్‌గా సచిన్ నియమితుడయ్యాడు. ఈవిషయాన్ని ఐసిసి మంగళవారం ప్రకటించింది. గ్లోబల్ అంబాసిడర్ హోదాలో సచిన్ అక్టోబర్ 5న అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో జరిగే వరల్డ్ కప్ ప్రారంభ మ్యాచ్‌కు ముందు ప్రపంచ కప్ ట్రోఫీతోపాటు మైదానంలోకి వస్తాడు. ఈసందర్భంగా సచిన్ వరల్డ్‌కప్ ప్రారంభాన్ని అధికారికంగా ప్రకటిస్తారు. ఐసిసి ప్రకటించిన వరల్డ్‌కప్ ఐసిసి అంబాసిడర్ల జాబితాలో విండీస్ దిగ్గజం విలియం రిచర్డ్, సౌతాఫ్రికా లెజెండ్ ఏబీ డివిలియర్స్, ఇంగ్లండ్ వరల్డ్‌కప్ విన్నింగ్ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ ,ఆస్ట్రేలియా మాజీ సారథి ఆరోన్ ఫించ్, శ్రీలంక స్పిన్ గ్రేట్ ముత్తయ్య మురళీథరన్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ రాస్ టేలర్, టీమిండియా మాజీ స్టార్ బ్యాటర్ సురేష్ రైనా, భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ సారథి మిథాలి రాజ్, పాకిస్తాన్ ఆల్‌రౌండర్ మొహ్మద్ హాఫీజ్ ఉన్నారు.

# చరిత్ర సృష్టించిన అన్నూరాణి




## మహిళల జావెలిన్ త్రోలో స్వర్ణం

**న్యూఢిల్లీ:** ఏషియన్ గేమ్స్‌లో భారత్ జోరు కొనసాగుతుంది. మహిళల జావెలిన్ త్రోలో అన్నూరాణి స్వర్ణపతకం సాధించింది. ఫైనల్లో అన్నూ 62.92 మీటర్ల దూరం వరకు జావెలిన్ (బల్లెం) విసిరి, ఈసీజన్ అత్యుత్తమ ద్రర్శన నమోదు చేసింది. ఆసియా క్రీడల మహిళల జావెలిన్ త్రో విభాగంలో భారత్‌కు ఇదే తొలిస్వర్ణం కావడం విశేషం. అన్నూరాణి తన నాలుగో ప్రయతననంలో ఈసూపర్‌త్రో విసింది. చైనాకు చెందిన హుయిహుయిల్యూ 61.29 మీటర్లతో కాంస్యం దక్కించుకుంది. కాగా అన్నూరాణి గెలుచుకున్న స్వర్ణంతో ఆసియా క్రీడలోన్ల భారత్ పసిడి పతకాల సంఖ్య 15కి పెరిగింది.

# భారత్ ఆర్థిక వృద్ధి 6.3శాతమే: వరల్డ్ బ్యాంకు

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** భారత్ ఆర్థికవ్యవస్థ వృద్ధి అంచనాలను ప్రపంచ బ్యాంకు వెలువరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2023-24 6.3శాతం వృద్ధిని నమోదు కావొచ్చని పేర్కొంది. పెట్టుబడులకు అనుకూల వాతావరణం, దేశీయ డిమాండ్ ఇందుకు కారణమని పేర్కొంది. అదే సమయంలో ద్రవ్యోల్బణ అంచనాలను మాత్రం సవరించి 5.9శాతంగా నమోదు కావొచ్చని పేర్కొంది. ఈ మేరకు ప్రపంచబ్యాంకు ఓ నివేదిక విడుదల చేసింది. ప్రపంచ భౌగోళిక సవాళ్ల ఎదురవుతున్నా భారత్ వృద్ధిని నమోదు చేయగలదని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. స్వల్పకాలంలో కొన్ని సవాళ్ల ఎదురైనా, కొనుగోళ్లు, ప్రైవేట్ పెట్టుబడులతో భారత్‌కు అనుకూల వాతావరణం నెలకొందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. తదుపరి రెండేళ్ల పాటు పూర్తి ఆర్థిక సంవత్సరానికి వృద్ధి 6.4శాతం, 6.5శాతం చొప్పున నమోదు కావొచ్చని పేర్కొంది. ఒకవైపు అంతర్జాతీయంగా సవాళ్ల ఉన్నప్పటికీ, జీ20 దేశాల్లో వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలుస్తోందని, అభివృద్ధి చెందుతున్న దేశాల సగటు కంటే రెట్టింపు వృద్ధితో దూసుకెళ్తుతోందని తన నివేదికలో పేర్కొంది. అంతకుముందు ఏప్రిల్ నెల సమీక్షలో భారత వృద్ధి అంచనాలను ప్రపంచబ్యాంకు తగ్గించింది. 6.6శాతంగా ఉన్న అంచనాలను 6.3శాతానికి కుదించింది. ఓ వైపు వృద్ధి అంచనాలను స్థిరంగా ఉంచిన ప్రపంచ బ్యాంకు, ద్రవ్యోల్బణ అంచనాలను మాత్రం పెంచింది. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పట్టడం, ప్రభుత్వ చర్యల కారణంగా వస్తువుల సరఫరా మెరుగు పడుతుందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. ఏప్రిల్‌లో 5.2శాతంగా ఉన్న ద్రవ్యోల్బణ అంచనాలను తాజాగా 5.9శాతానికి పెంచింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా జులైలో ఆహార పదార్థాల ధరలు పెరిగాయని, ఆగస్టులో తగ్గినప్పటికీ, మిగిలిన నెలల్లో ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల కొనసాగే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది.




అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరల పెరుగుదల ఆందోళనకరం కానుందని పేర్కొంది. వచ్చే యేడాదికి 4.7శాతం, ఆ మరుసటి ఆర్థిక సంవత్సరంలో 4.1శాతంగా ద్రవ్యోల్బణం నమోదు కావొచ్చని ప్రపంచబ్యాంకు పేర్కొంది.

# పెరుగుతున్న డిజిటల్ చెల్లింపులు!





**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశ వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు అత్యంత వేగంగా పెరుగుతున్నాయి. తాజాగా సెప్టెంబరులో ఏకంగా 1,056 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) గణాంకాల ప్రకారం, ఆగస్టులో నమోదైన 1,058 కోట్ల కంటే లావాదేవీల సంఖ్య తగ్గాయి. దాంతో వరుసగా రెండవ నెల వెయ్యి కోట్ల కంటే ఎక్కువ యుపిఐ లావాదేవీలు జరిగాయి. విలువ ప్రకారం, సెప్టెంబరులో జరిగిన యుపిఐ లావాదేవీల విలువ రూ.15.80 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. అంతకుముందు ఆగస్టులో రూ.15.76 లక్షల కోట్ల కంటే స్వల్పంగా పెరిగాయి. డిజిటల్ చెల్లింపులు గణనీయంగా పెరిగేందుకు ప్రధానంగా పర్సన్-టూ-మర్చంట్ (పి2ఎం) లావాదేవీల వృద్ధే కారణమని ఎన్‌పిసిఐ అభిప్రాయపడింది. ఆగస్టు నాటికి ఎన్‌పిసిఐ డేటా ప్రకారం, ఫోన్ పే దాదాపు 500 కోట్ల యుపిఐ లావాదేవీలను నమోదుచేసింది. ఇది మొత్తం యుపిఐ లావాదేవీల్లో 47శాతం వాటాను కలిగి ఉంది. ఆ తర్వాత గూగుల్‌పే 380 కోట్లు, పేటిఎం 150 కోట్ల లావాదేవీలను కలిగి ఉన్నాయి. పిడబ్ల్యూసి ఇండియా నివేదిక ప్రకారం, దేశంలో యుపిఐ లావాదేవీలు 2026-27 నాటికి రోజుకు 100 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇది దేశంలోని రిటైల్ డిజిటల్ చెల్లింపుల్లో దాదాపు 90 శాతానికి సమానం.

# ఎఫ్‌డిలపై హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వడ్డీ రేట్ల తగ్గింపు

**ముంబై, అక్టోబరు 3:** ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి రెండు ప్రత్యేక ఎఫ్‌డిలపై ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలపై వడ్డీరేట్లను 5 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. 35 నెలలు ఎఫ్‌డిపై సాధారణ డిపాజిటర్లకు అందించే వడ్డీని 7.20శాతం నుంచి 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ప్రస్తుతం ఈ కాల వ్యవధితో చేసే డిపాజిట్లపై 7.15శాతం మాత్రమే వడ్డీని ఇకపై చెల్లించనుంది. అలాగే 55 నెలలు కాలవ్యవధితో ఉండే ఎఫ్‌డిపై అందించే వడ్డీని 7.20శాతానికి తగ్గించింది. ఇక మిగిలిన ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలపై వడ్డీరేట్లు యధాతథంగా కొనసాగనుంది. ప్రస్తుతం యేడాది నుంచి 15 నెలల కాలం మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై సాధారణ డిపాజిటర్లకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 6.60శాతం వడ్డీని అందిస్తోంది. అదే సీనియర్ సిటిజన్లకు 50 బేసిస్ పాయింట్లు అధికంగా 7.10శాతం వడ్డీని ఇస్తోంది. రెండేళ్ల ఒక రోజు నుంచి 2 సంవత్సరాల 11 నెలల కాలవ్యవధి డిపాజిట్లపై సాధారణ డిపాజిటర్లకు 7.00శాతం, సీనియర్ సిటీజన్లకు 7.50శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. మూడు సంవత్సరాల ఒక రోజు నుంచి 4 సంవత్సరాల 7 నెలల కాల వ్యవధికి గానూ 7.00 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.50శాతం వడ్డీని ఇస్తోంది. ఐదు సంవత్సరాల ఒకరోజు నుంచి 10 సంవత్సరాల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై సాధారణ డిపాజిటర్లకు 7.00శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75శాతం వడ్డీని ఇస్తోంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 316.31 పాయింట్లు క్షీణించి 65,512.10 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 105.55 పాయింట్లు క్షీణించి 19,528.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.83.20 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బిఐ, అల్ట్రాటెక్ సిమెంట్స్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హిందుస్థాన్ యూనిలీవర్ ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎంఅండ్‌ఎం, ఐటిసి, టాటా స్టీల్, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రభుత్వ రంగ సంస్థ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వివిధ ప్రాజెక్టులకు రూ.15వేల కోట్లు మంజూరు చేసినట్లు మంగళవారం ప్రకటించింది. కొత్తగా ఎయిర్ పోర్టు ప్రాజెక్టులకూ నిధులు అందిస్తున్నట్లు తెలిపింది. కంపెనీ షేరు రూ.251.75 వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. ఆభరణ విక్రయశాలలు నిర్వహిస్తున్న వైభవ్ జెమ్స్ అండ్ జ్యుయెల్లర్స్ షేర్లు మంగళవారం తొలిసారి మార్కెట్లో లిస్టయ్యాయి.



# ఐదు నెలల కనిష్టానికి తయారీ రంగం



**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** భారత్ తయారీ రంగ కార్యకలాపాలు సెప్టెంబరులో ఐదు నెలల కనిష్టానికి పడిపోయాయి. అయినప్పటికీ కొనసాగుతున్న మెరుగైన డిమాండ్ కారణంగా భారత్ తయారీ రంగ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) 57.5 పాయింట్ల వృద్ధిని సాధించింది. అంతకు ముందు ఆగస్టు నెలలో నమోదైన 58.6 పాయింట్ల కంటే తగ్గిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ నెలవారీ సర్వే మంగళవారం వెల్లడించింది. కొత్త ఆర్డర్లు నెమ్మదించడమే ఇందుకు కారణం.అయితే డిమాండ్, ఉత్పత్తి రెండూ గణనీయంగా పుంజుకున్నాయి. అలాగే ఆసియా, యూరప్, ఉత్తర అమెరికా, పశ్చిమాసియాల్లో కొత్త వ్యాపారాల్లో లాభాలు సానుకూలంగా ఉన్నట్లు కంపెనీ పేర్కొన్నాయని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్‌స ఎకనమిక్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. అధిక డిమాండ్ కారణంగా ఉత్పత్తి పెరిగేందుకు దోహదపడినప్పటికీ, ధరలు పెరిగేందుకు ఇది కారణంగా నిలిచిందని పొలియానా అభిప్రాయపడ్డారు. రానున్న 12 నెలలు డిమాండ్ మెరుగ్గా ఉంటుందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ పేర్కొంది. సాధారణంగా పిఎంఐ సూచి 50 పాయింట్ల కంటే ఎక్కువ ఉంటే వృద్ధిగానూ, తక్కువగా ఉంటే క్షీణతగా పరిగణిస్తారు.

# వాణిజ్యం

# ఆర్బిట్రేషన్ కేసులో 'అనిల్'కు ఊరట

**కోల్‌కతా, అక్టోబరు 3:** అంబానీ సోదరుడు అనిల్ చాలా కాలంగా ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న విషయం విదితమే. ఆయనకు చెందిన అనేక వ్యాపారాలు ఇప్పటికే మూతపడడం లేదా వేరొకరికి విక్రయించడం జరిగింది. రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూపులో భాగమైన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రర్చర్‌కు భారీ ఊరట లభించింది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన దామోదర్ వ్యాలీ కార్ప్(డివిసి)కి వ్యతిరేకంగా జరిగిన ఆర్బిట్రేషన్ కేసులో కోల్‌కతా హైకోర్టు అనిల్ అంబానీ సంస్థకు అనుకూలంగా తీర్పును ప్రకటించింది.



దీంతో రూ.1,354 కోట్ల ఆర్బిట్రేషన్ కేసులో అనిల్ అంబానీ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు చట్టపరమైన విజయం లభించింది. పశ్చిమ బెంగాల్‌లోని రఘునాథపూర్‌లో థర్మల్ పవర్ ప్రాజెక్టును స్థాపించడానికి రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.3,750 కోట్ల విలువైన కాంట్రాక్టును దక్కించుకున్నప్పటి ఈ వివాదం ఒక దశాబ్ద కాలం కొనసాగింది. దురదృష్టవశాత్తు, ప్రాజెక్ట్ అనేక వివాదాలు, జాప్యాలను ఎదుర్కొంది. దీంతో డివిసి రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుంచి నష్టపరిహారాన్ని కోరింది. అయితే రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అందుకు వ్యతిరేకించింది. దీంతో విషయం మధ్యవర్తిత్వానికి దారి తీసింది. చివరకు ఆర్బిట్రేషన్ ట్రిబ్యునల్ తీర్పు అనిల్ అంబానీ సంస్థకు అండగగా నిలిచింది. అనేక దఫాల న్యాయపోరాటాల తర్వాత కోల్‌కతా హైకోర్టు సూచించిన విధంగా డివిసి నుంచి మిగిలిన రూ.405 కోట్లను రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్వీకరించే దశలో ఉంది. రిలయన్స్ అధికారిక ప్రకటన ప్రకారం మొత్తం రూ.1,35 కోట్లలో బ్యాంకు గ్యారెంటీలు, ఇప్పటి వరకు వడ్డీని పొందనుంది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రస్తుతం తీర్పును పరిశీలిస్తోంది. తీర్పుపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తానికి చాలా కాలం తర్వాత అనిల్ అంబానీ కంపెనీ పెద్ద విజయాన్ని నమోదు చేసింది.

# జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా బంపర్ లిస్టింగ్

**ముంబై, అక్టోబరు 3:** జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపిఒ మంగళవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. ఈ స్టాక్ ఎన్‌ఎస్‌ఇ, బిఎస్‌ఇలో షేర్లు అరంగేట్రం చేసింది. కంపెనీ ఐపిఒలో షేర్లను రూ.119 ధరకు విక్రయించినప్పటికీ 20.2 శాతం ప్రీమియం ధర రూ.143 వద్ద మార్కెట్లోకి ప్రీమియం ధరకు అడుగుపెట్టింది. ఈ ఐపిఒ సెప్టెంబరు 25న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడి సెప్టెంబరు 27న ముగిసింది. కంపెనీ షేర్ల ప్రైస్ బ్యాండ్ ధరను రూ.113-119గా నిర్ణయించిన విషయం విదితమే. జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఐపిఒ పబ్లిక్‌ఇష్యూలో 75శాతం కంటే తక్కువ కాకుండా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు (క్యుఐబి), 15శాతం కంటే ఎక్కువ అని సంస్థాగత పెట్టుబడిదారులకు (ఎన్‌ఐఐ), రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఆఫర్‌లో 10శాతం కంటే ఎక్కువ మొత్తాన్ని విక్రయించింది. ఈ ఐపిఒ ద్వారా మర్కెట్ల నుంచి కంపెనీ రూ.2,800 కోట్లను సమీకరించింది. ఇది మొత్తం తాజా ఈక్విటీ ఇష్యూను కలిగి ఉంది. ఐపిఒ ద్వారా సేకరించిన మొత్తాన్ని కంపెనీ తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థలైన జెఎస్‌డబ్ల్యూ ధర్మతర్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, జెఎస్‌డబ్ల్యూ జైగర్ పోర్ట్ లిమిటెడ్‌లలో పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. దీనికి తోడు వాటి రుణాల చెల్లింపుల కోసం ఐపిఒ సొమ్మును కొంతమేర వినియోగించనున్నట్లు ప్రాస్పెక్టస్‌లో వెల్లడించింది. ఎల్‌పిజి టెర్మినల్ విస్తరణ, ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ స్థాపనతో సహా జైగర్ పోర్ట్‌లో ప్రతిపాదిత విస్తరణ/ అప్‌గ్రేడేషన్ పనుల కోసం తన పూర్తి యాజమాన్యం లోని అనుబంధ సంస్థ జెఎస్‌డబ్ల్యూ జైగర్ పోర్ట్ లిమిటెడ్‌లో పెట్టుబడి పెట్టాలని కంపెనీ యోచిస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.